## పాస్టర్ సర్టిఫికేషన్ కోర్సు -9

# “Evangelism”

Sharing Good News

# “సువార్తీకరణ”

సువార్తను పంచుకొనుట

Equipping Leaders

INTERNATIONAL INC.

Equipping Leaders To Impact Their World

# సువార్తీకరణ

**"సువార్తను పంచుకొనుట"**

విషయ సూచిక


**1వ పాఠము :** సువార్తీకరణ పరిచయం

**2వ పాఠము :** సువార్తీకరణ అవలోకనం

**3వ పాఠము :** సువార్త ప్రదర్శనలు

**4వ పాఠము :** రకాలు (విధాలు), అడ్డంకులు, సూచనలు

**5వ పాఠము :** ప్రార్థన మరియు సువార్తీకరణ

**6వ పాఠము :** సాంస్కృతిక వ్యత్యాసాలు (తేదాలు)

**7వ పాఠము :** వ్యక్తిగత మరియు స్నేహపూరిత సువార్తీకరణ

**8వ పాఠము :** అభ్యంతరాలను అధిగమించుట

**1వ అనుబంధం :** సాంస్కృతుల వ్యత్యాస పట్టికలు

**2వ అనుబంధం :** కథపూరిత సువార్త ప్రదర్శన (ప్రకటన)

బోధకుని నమూన

# 1. సువార్తీకరణ పరిచయం

**1. సువార్తీకరణ అనగా నేమి ?**

సువార్తీకరణ అనగా సువార్తను ప్రకటించుట అని అర్థము

**2. సువార్తీకరణ యొక్క ఆవశ్యకత ఏమిటి ?**

ప్రపంచ జనాభా దాదాపు 850కోట్లు, అందులో భారతదేశ జనాభా సుమారు 140కోట్లు. వీరిలో

హిందూవుల జనాభా - 80%

ముస్లింల జనాభా - 14%

క్రైస్తవుల జనాభా - 3%

ఇతరుల జనాభా - 3% ( బౌధులు, సిక్కులు, జైనులు....)

ఈ లెక్కల ప్రకారము మనము చూసినప్పుడు "నూటికి తొంభై ఏడు రక్షణ పొందని వారే అనగా క్రీస్తును ఎరుగని వారే" !

క్రీ.శ 52సం॥ములో యేసు ప్రభువు శిష్యులలో ఒకరైన "తోమా" ద్వారా ఈ భారతదేశములోనికి సువార్త ప్రవేశించింది. అయితే సువార్త భారతదేశములోనికి ప్రవేశించి నేటికి దాదాపు 1971సం॥ములు గడుచుచున్నప్పటికి ఈ దేశములో క్రైస్తవులు కేవలము 3% మాత్రమే!. ఎందుకనగా రక్షింపబడిన క్రైస్తవులు, మిగిలిన 97%మంది ప్రజలను కేవలము అన్యులుగాను, క్రైస్తవేతరులుగాను, పాపులునుగాను, క్రీస్తు యొక్క వ్యతిరేకులుగా భావించుచున్నారేగాని, వారిని నశించిపోయే ఆత్మలుగా చూడలేకపోతున్నారు. కాబట్టి ఇంకనూ వారికి సువార్త అందవలసిన లేక ప్రకటించవలసిన ఆవశ్యకత ఉన్నది.

**3. యేసుక్రీస్తును గూర్చిన సువార్త ఇతర మతముల వారికి ఏవిధముగా భిన్నముగా ఉన్నది ?**

**1. ప్రపంచ మతముల ప్రాథమిక విశ్వాసము :**

ప్రపంచములో అనేక మతములు ఉన్నాయి. ప్రతీ మతము దానికంటూ ఆధారమైన ఒక వ్యవస్థ కలిగి ఉన్నది. ప్రపంచములోని అన్ని మతములన్నియూ 'రక్షణను' గురించి ఒకే అభిప్రాయములను కలిగి ఉన్నవి. అదేమనగా మానవుడు తాను చేసే పున్యకార్యములు, మంచి పనులు, పూజలు పురస్కారాలు, యజ్ఞయాగముల వలన తాము 'మోక్షము' (స్వర్గము) అనగా 'పరలోకము' పొందుతాము అని వారు విశ్వసిస్తుంటారు.

**2. క్రైస్తవుల విశ్వాసము :**

క్రైస్తవుల విశ్వాసము ఇతరుల (మతముల) విశ్వాసమునకు భిన్నముగా బోధిస్తుంది. అదేమనగా ఎఫెస్సీ. 2: 1-10 " మీ అపరాదముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైనవారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు. మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిటి. అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు.

క్రీస్తు యేసు నందు ఆయన మనకు చేసిన ఉపకారముల ద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడా లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చొండబెట్టెను. మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము". ఈ వాక్యభాగము ప్రకారము మనము గమనించినట్లయితే అపోస్తులుడైన పౌలు భక్తుడు ఈ పత్రికను ఎఫెస్సీ సంఘమునకు అనగా విశ్వాసులకు వ్రాస్తున్నాడు. యేసుప్రభువు దగ్గరకు వచ్చి రక్షణ పొందిన ప్రతీ విశ్వాసి సువార్తను గూర్చిన అవగాహన కలిగి ఉండాలని పౌలు భక్తుడు ఇక్కడ ప్రస్తావిస్తూ వ్రాస్తున్నాడు.

పౌలు భక్తుడు వ్రాసిన ఈ వాక్యభాగములోనుండి మనము కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను తెలుసుకుందాము.

**1. మానవుని స్థితి :**

ఎ. మొదటి మానవులైన ఆదాము, హవ్వలను దేవుడు ఈ ప్రపంచమునకు అధికారులుగా నియమించినప్పటికి వారు దేవుని యొక్క మాటయందు విశ్వాసముంచపోవుట ద్వారా సాతానుకు బానిసలుగా మారిపోయినారు. మరియు వారు దేవుని ఆజ్ఞకు లోబడక ఆ ఆజ్ఞను అతిక్రమించుట వలన పాపములో పడిపోయి దేవునికి శత్రులుగా మారిపోయినారు.

బి. దేవుడు తినవద్దు అని చెప్పిన చెట్ల ఫలములను తిని వారు ఆత్మీయ మరణమును పొందుకున్నారు.

సి. ఈ ఆదాము హవ్వలు సాతాను యొక్క ప్రేరణకు లోబడుటను బట్టి శరీరసంబంధమైన జీవితమును జీవిస్తూ దైవోగ్రతక పాత్రులుగా మారిపోయినారు.

డి. వారు తమ పాపముల చేత అపరాదముల చేత ఆత్మీయముగా చచ్చినవారుగా ఉన్నారు.

**2. దేవుని ప్రేమ :**

ఎ. సాదారణముగా మన శత్రువు మనకు దొరికితే మనము ఏమి చేస్తాము? తప్పకుండా వాడిని చంపాలను చూస్తాము, అదేవిధముగా దేవునికి శత్రువుగా ఉన్న మానవుడు కూడా ఆయనకు చచ్చిన స్థితిలో దొరికినాడు.

బి. మానవుడు తన పాపము చేత దేవునికి శత్రువుగా మారి చచ్చిన స్థితితో ఉండినప్పుడు సహితము, ఆ ప్రేమ గల దేవుడు తన మహా కృపచేత మానవునిని బ్రదికించినాడు.

సి. మహా ప్రేమ అనగా నేమి?

చేతికి దొరికిన శత్రువును చంపగలిగి ఉండి కూడా అతనిపై దయకలిగి విడిచిపెట్టుట 'ప్రేమ' అయితే, చనిపోయి దొరికిన శత్రువును జీవింపజేయుటకు ఆ దేవుడు శత్రువైన మానవుని స్థానమును తాను తీసుకొని ఆ శత్రువైన మరియు పాపియైన మానవునికి రావలసిన మరణమును తాను భరించి ఆ పాపిని జీవింపజేయుటయే 'మహాప్రేమ'యైయున్నది.

డి. కేవలము  ఆ మానవునిని జీవింపచేయుటయే కాదు గాని పరలోకరాజ్యములో తనతో పాటు కూర్చుండబెట్టుకుంటున్నాడు.

**3. కృప మరియు క్రియలు** (ఎఫెస్సీ.2 : 5,8,9)

ఎ. కృపచేతనే మానవుడు రక్షింపబడినాడు.

పాపముల చేత చనిపోయిన మానవుడు తనను తాను ఏవిధముగానూ రక్షించుకొనలేడు, కావున చచ్చిన స్థితిలో ఉన్న మానవుడు తిరిగి జీవించుటకు అర్హతలేనప్పటికి వానిని తిరిగి జీవింపజేయుటయే "కృప".

బి. రక్షణ అనునది క్రియల వలన కలిగినది కాదు. ఇది దేవుని కృప ద్వారా ఉచితముగా ప్రేమతో మనకు ఇవ్వబడిన వరము కనుక  ఎవడును అతిశయపడుటకు వీలులేదు.

సి. ఈ కృపను మనము విశ్వాసము ద్వారా మాత్రమే పొందగలము. (ఉదాహరణ : ఉద్యోగము యొక్క ఆఫర్ లెటరు వచ్చినంత మాత్రమున ఉద్యోగము పొందినట్లు కాదు. మనము వెళ్ళి తప్పకుండా చేరినట్లు సంతకము చేసిన తర్వాతే మనము ఆ ఉద్యోగము పొందినట్లు.)

డి. మానవుని యొక్క ఏ క్రియలైనను ఎంత మాత్రము రక్షణను కలుగజేయవు.

ఇ. రక్షణను మనము మన క్రియల ద్వారా పొందుకోలేదు కనుక మనము రక్షణను ఏమాత్రము కోల్పోము.

**క్రియల వలన కాదుగాని, కేవలము కృపచేత విశ్వాసము ద్వారా మాత్రమే రక్షణ కలుగుతుంది వేరొక మార్గములేదు.**

**అయితే సత్క్రియలు ఎందుకు?** (ఎఫెస్సీ. 2:10)


ఎ. మానవుని రక్షణలో మంచి పనుల పాత్ర ఏమీ లేనప్పుడు మరి సత్క్రియలు ఎందుకు చేయాలి? అనే ప్రశ్న మనకు తప్పకుండా రావచ్చు.

బి. ఈ దినాలలో అనేకమంది దేవుని దగ్గరకు రావాలంటే 'పరిశుద్ధముగా రావాలని' బోధిస్తుంటారు.

సి. డాక్టర్ దగ్గరకు వెళ్ళేవారు జబ్బుతోనే వెళతారే గాని జబ్బు తగ్గిపోయిన తరువాత  ఎవరూ వెళ్ళరు. అలాగే దేవుని దగ్గరకు వచ్చువారు పాపము అనే జబ్బుతోనే వస్తారు.

డి. దేవుడు వారి పాపరోగమును తీసివేసి వారిని రక్షిస్తాడు. అప్పుడు ఆవ్యక్తిలో పాపము తొలగిపోతుంది కాబట్టి అతను (మంచి పనులు) సత్క్రియలు చేయుటకు ప్రారంభిస్తాడు. (ఉదా: లూకా19 అధ్యాయములో జక్కయ్య అనే వ్యక్తి పాపముతోనే ప్రభువు దగ్గరకు వచ్చినాడు. ఆ తరువాత జక్కయ్య సత్క్రియలు ప్రారంభించినాడు).

ఇ. మనలో సత్క్రియలు ప్రారంభమగుట అనేది యేసుక్రీస్తు మనలను రక్షించినాడు అని అనుటకు గురుతు.




ప్రపంచములోని ప్రతీ మతము మంచి క్రియలు మాత్రమే స్వర్గము లేక మోక్షము తీసుకు వెళతాయని నమ్మి బోధిస్తుంటారు. అయితే క్రైస్తవ్యము మాత్రము రక్షణ కేవలము యేసుక్రీస్తునందలి విశ్వాసము వలన కృప చేత మాత్రమే మానవుడు రక్షణ పొందుకుంటాడు అని బోధిస్తుంటారు. రక్షణ ఉచితముగా పొందుకుంటాము. ప్రపంచములోని మతములకు మరియు క్రైస్తవ్యమునకు ఉన్న ప్రధానమైన వ్యత్యాసము అదియే! మరియు సువార్త కూడా ఇదియే!

**4. మనము ఎందుకు సువార్తీకరణ చేయాలి ?**

ఎ. దేవుడు ఆదాము హవ్వలను సృజించినప్పుడు వారు ఫలించి, విస్తరించి, అభివృద్ధి పొంది, భూమిని నిండించి దానిని లోపరచుకొనుడని వారిని ఆశీర్వదించినాడు. (ఆది. 1:28). అయితే ఆదాము దేవుని ఆజ్ఞకు అవిధేయత చూపించుట వలన వచ్చిన పాపము చేత మానవుడు ఆత్మీయముగా చచ్చిన స్థితిలో ఉండి భూమిమీద విస్తరిస్తున్నాడు. దేవుడు కోరుకున్న జీవమును కలిగిన ఆత్మీయ స్థితిలో విస్తరించాలంటే సువార్తీకరణ జరగాలి. ఎందుకనగా ఈ సువార్తీకరణ ద్వారానే మానవుడు తిరిగి జన్మించి జీవించగలడు.

బి. రక్షింపబడిన ప్రతీ వ్యక్తిలో సత్ర్కియలు ప్రారంభమౌతాయి అని మనము తెలుసుకున్నాము. (ఎఫెస్సీ. 2:10) ఈ భూమి మీద మానవుడు చేసే మంచి క్రియలలో (సత్ర్కియ) అత్యంత మంచి క్రియ ఏదనగా 'సువార్త ప్రకటించుటయే'. ఎందుకనగా ఈ భూమి మీద ఏమంచి పని చేసినా దానియొక్క ఫలితము ఆ వ్యక్తి బ్రతియున్నంత వరకే అనుభవిస్తాడు. కానీ ఈ సువార్త అనే మంచిక్రియ వలన మానవుడు నరకమునుండి తప్పించబడి యుగయుగములు దేవునితో జీవిస్తాడు. కాబట్టి ఈ భూమి మీద సువార్తీకరణ కన్నా మంచి క్రియ మరొకటి లేదు.

సి. సువార్తీకరణ అనేది సర్వమానవాళికి మాత్రమే ఇవ్వబడిన గొప్ప భాగ్యము. దేవుడు ఈ సువార్తను దేవదూతలకు అప్పగించి ఉంటే మనకంటే ఎంతో త్వరగా వారు ఈ సువార్తను సర్వమానవాళికి ప్రకటించేవారు. కానీ దేవుడు ఆ పనిని మనకు మాత్రమే అప్పగించినాడు. కనుక మనము ఈ మంచి పనిని మాత్రమే తప్పక చేయాలి.

# ౨. సువార్తీకరణ అవలోకనం

## I. కోర్సు పరిచయం

### A. కోర్సు వివరణ

1. ఈ కోర్సు ఆదివారపు ఉపన్యాసము, బహిరంగ ప్రసంగము, సువార్తీక బైబిల్ అధ్యయనం, మరియు స్నేహపూరిత సువార్తీకరణ అనే వివిధ సమయాలలో సువార్తను ఎలా చేయాలో వివరముగా తెలియజేస్తుంది.
2. శిష్యులను తయారుచేయడములో సువార్తీకరణ అనేది మొదటి మెట్టు. ఈ కోర్సులో సంఘాలు శిష్యులను పెంచుట కొరకు ఉపయోగపడును ఒక క్రమబద్ధమైన సువార్తీకరణ పద్ధతిపై దృష్టినిలుపుచున్నాము. సంఘ స్థాపన అనేది మరొక కోర్సు దీనితోపాటు వుండేది, అది సంఘాల విస్తరణపై దృష్టినిలుపుతుంది.
3. ఈ కోర్సు సువార్తను ప్రకటించుట ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రతిస్పందనలు, మరియు సువార్తకు ఎదురయ్యే సాధారణమైన అడ్డంకులను తెలియజేస్తుంది.

### B. లక్ష్యాలు – దేవుని కృపచేత ఈ కోర్సు ముగించే సరికి మీరు క్రింది వాటిని తెలుసుకోగలరు :

1. సంభాషణ ప్రక్రియలో ఉపయోగపడే విధంగా ఒక సువార్త కంఠస్త విషయాలను కలిగియుంటారు, **విద్యార్థులు ఈ కోర్సుకు వచ్చేముందు కనీసం, అనుబంధం 2 లోని ప్రశ్నలు మరియు మొదటి పాఠములోని విషయాలలో కనీసం ఒక్కటైన కంఠస్తము చేసి ఉండాలని శిఫారస్సు చేయబడుతుంది.**
2. సంభాషణ విధానంలో సువార్తను ఎలా పంచుకోవాలో నేర్చుకొంటారు.
3. సువార్త ప్రకటించుటలో వచ్చు కొన్ని సాధారణ అడ్డంకులకు ఎలా సమాధానం ఇవ్వాలో నేర్చుకొంటారు.

*4. సువార్తీకరణలో సంఘ సభ్యులకు తర్ఫీదునిచ్చుటకు ఒక ప్రణాళికను స్థాపించుకొంటారు.

### C. సిద్ధపరచినవారు

1. ఈ నోట్స్ వివిధ సువార్తీకరణ కోర్సులు మరియు సమాచారాల నుండి స్వీకరించబడింది. అలా చేసినవారు ELI సిబ్బందియైన రచయితలు, సంకలన కర్తలు (డా॥జిమ్ వైట్లి)
2. అన్నింటికి మించి దీనిని సిద్ధపరచి, భోధించువారు, మన సార్వభౌమాధికారియైన కృపగల తండ్రి, మన రక్షకుడైన యేసుక్రీస్తు మరియు తన వాక్యము ద్వారా మనలను నడిపించువాడైన పరిశుద్ధాత్ముడు. త్రియేక దేవుడు మనలను ప్రేమించి, మన హృదయాలకు సువార్తను వివరించి ఆపాదించును కనుక మనము ఆయనను స్తుతించాలి.

## II. సువార్తీకరణ : ఒక అవలోకనం (పరిశీలన)

"అయితే యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:18-20)

ఎ. సువార్తీకరణ అంటే ఏమిటి?

**1. సువార్తీకరణ అనగా "మంచివార్తను చెప్పడం"** "Evangelizo" "ఇవాంగ్లీయో" అనే గ్రీకు పదము నుండి వచ్చింది, దాని అర్థము "మంచి వార్తను ప్రకటించుట" "సువార్త" అనే అర్థము కూడా ఆ మూలపదము నుండి వచ్చింది. సువార్తీకరణ అనగా యేసుక్రీస్తులోని రక్షణను గురించిన మంచివార్తను తెలియజేయడం, అది ప్రసంగంలో కావచ్చు లేక టీ త్రాగే సమయంలో కావచ్చు.

బి. మహా ఆదేశములో (మత్తయి 28:18-20) యేసు శిష్యులను సువార్తీకరణ చేయమని ఆజ్ఞాపించాడు. లేఖనములలోని అన్ని

ఆజ్ఞలలాగే ఇది ఒక వాస్తవికమైన ప్రకటనకి ఆధారమైయున్నది. ఈ సందర్భాలలో సూచన ఏమనగా యేసు పరలోకమందును, భూమి మీదను సర్వధికారం ఇచ్చెను. శిష్యులను చేయమని చెప్పే ఆజ్ఞ ఈ సత్యము మీద నిర్మాణమైయుంది. మొదటిగా మన సొంత సమాజంలో పనిచేస్తూ, జాతుల మధ్య క్రీస్తుయొక్క అధికారము తెలుసుకోమని వ్యాప్తి చేస్తున్నాము.

సి. శిష్యులను చేయడంలో మొదటి విషయం సువార్తీకరణ. ఉదాహరణకు ఎవరైన యేసుకు విధేయత చూపుట నేర్చుకోవాలంటే, వారు మొదటిగా ఆయనను ప్రభువని, రక్షకుడని ఖచ్చితముగా నమ్మాలి, ఎలా శిష్యులు పుడుతున్నారు మరియు ఎలా పరివర్తన చేయబడుతున్నారంటే మంచి వార్తను చెప్పుటను బట్టి అంటే అది సువార్తీకరణ. మంచివార్త, అంటే పరలోకములో మనకు అవసరమైన నీతి దయచేయుటకు పాపులను ప్రేమించే దేవుడు, తన కుమారుడైన యేసును మన పాపముల కొరకు సిలువ మీద మూల్యం చెల్లించుటకు పంపెను.

**2. యేసుక్రీస్తును గురించి ప్రజలకు చెప్పుట**

ఎ. ప్రతి జాతి, ప్రతి సంస్కృతి, ప్రపంచమంతటిలోని ప్రజలు సృష్టికర్తయైన దేవుడు ఒక్కడున్నారని ఎరిగి, ఆయనకే మన భక్తి, విధేయత చూపాలని తెలుసు. అలాగే దేవుడు పరిశుద్ధుడు మనము కాము అనికూడా ఎరిగియున్నారు. దేవుడు మాత్రమే పాపములేనివాడు, దేవుడు మాత్రమే మహిమగలవాడు, మరియు దేవుడే సార్వభౌమాధికారి, కనుక దేవుడు తన సన్నిధిలో నీతి, విశ్వాస్యత, సమర్పణతో ఉండునట్లు కోరుతున్నాడు. ప్రతి సంస్కృతి దీనిని ఏవో కొన్ని రూపాలలో నమ్ముతుంది.

బి. దేవునికి ఎలా అంగీకారముగా ఉండాలనేది సమస్య. మనుష్యుల యొక్క మతాలు –ఇస్లాం, జైన, హిందు, భౌద్ధం మరియు ఇతరములు, దేవునికి అంగీకారముగా మనలను చేసుకొనుటకు మతపరమైన ఆచారాలు, నీతి కార్యములు చేయుట వలనని ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తుంది. ప్రతి వ్యక్తి ఆమె/అతడు వారి సొంత మార్గంలో సంపూర్ణ భక్తి, ఖచ్చితమైన విధేయత ద్వారా దేవుని ప్రసన్నతలో చేరవచ్చును. లౌకికవాదము కూడా ఇలాంటి నమూనానే కలిగివుంది. ఇది భారభరితమైనదని ప్రజలు భావిస్తుంటారు. ఈ సంస్కృతులలో అనేకులు వారి కుటుంబాల నుండి సంతరించుకున్న పాపపూరితమైన జీవన విధానపు హీనదశ మరియు నిరీక్షణలేని పేదరికంలో పుట్టుతున్నారు. అపరాధము, అవమానము, భయము బందించింది, కనుక మతపరమైన కార్యకలాపాల చేత వాటిని జయించలేము.

సి. క్రైస్తవ్యం యొక్క ప్రత్యేకత ఏమిటంటే కృపే, దేవుని యొక్క కృప. దేవుడు కోరే భక్తి, గౌరవం, నీతిని దేవుడే ప్రభువైన యేసుక్రీస్తు యొక్క వ్యక్తిలో దయచేసెను. మరో విధంగా చెప్పిన దేవునికి మనలను అంగీకృతముగా చేయుటకు అవసరమైనదంత యేసు చేసెను. మన పని నమ్మి, పొందుకుని, వెంబడించుటే. ఇది అద్భుతమైన మంచివార్త! నిరీక్షణ లేనివారికందరికి యిది నిరీక్షణ ఇస్తుంది.

డి. సువార్త, మంచివార్త యేసు అనే నామము గల వ్యక్తి గురించేయుంది. సువార్తీకరణ అంతయు యేసును గురించినదని మనము గుర్తించుకోవాలి. ప్రత్యేకముగా ఈ సందర్భాలలో ఒక వ్యక్తి చాలా ముఖ్యం. అతడు ఏమైయున్నాడో అనే దానిని బట్టి గౌరవం ఉంటుంది. కాబట్టి యేసుక్రీస్తు తన దయ, ప్రేమ, జ్ఞానముకు ఫిర్యాదు, ఒక సంస్థ (సంఘం) లేక (ఒక మాత్రము)కు ఫిర్యాదుకన్న చాలా ముఖ్యమైనది.

ఇ. మతపరమైన నాయకత్వములోని ప్రజలు మరియు స్థలాలు యొక్క దుష్టత్వము గురించి ప్రజలకు ఏవిధమైన అభిప్రాయాలున్నప్పటికి, యేసు దగ్గరకు వచ్చేసరికి ఆయన నీతిమంతుడని ప్రజలు ఎరిగియున్నారు. ఇలాగా ఎవ్వరులేరు. ఆయన మనలను ఎంతగానో ప్రేమిస్తున్నాడు కాబట్టి మన స్థానంలోని అపరాధము, అవమానము తీసుకొనుటకు ఇష్టపడుతున్నాడు కనుక మనము కలిగియుండాలనే నీతి, అంగీకారం, క్షమాపణను పొందుకోగలము.

ఎఫ్. కాబట్టి యేసు నీ జీవితంలో ఏ–అనేది నీ సొంత సాక్ష్యంచేత ఆయన సిలువ మీద చేసిన పనిని, వ్యక్తిగతముగా చెప్పడమే సువార్తీకరణ, అపొస్తలుల కార్యముల గ్రంథములు పౌలు తన సాక్ష్యమును మూడుసార్లు చెప్పినట్లు చూడగలము! ఆయన పలుమార్లు చెప్పియుండవచ్చు కూడా!

## B. సువార్తీకరణ ఎవరు చేయాలి?

**1. కాపరులు మరియు పెద్దలు**

ఎ. కొంతమంది కాపరులు, వారి నుండి ఏమి కోరుకుంటుంది తెలియక వున్నారు. ఒక కాపరి సంఘస్తుల యొక్క ఆత్మీయ అవసరతలను చూడవలసిన వారైయున్నారు. ఆదివారపు ఆరాధన, సంఘ దర్శనాలు, కుటుంబము పని వలన అతని జీవితం నిండిపోయి ఉంటుంది కాబట్టి అతడు రెండు వృత్తులు కలిగినవాడు.

బి. ఏమైనప్పటికి అపొస్తలులు దిన దినము గృహము నుండి గృహమునకు, మరియు బహిరంగముగాను సువార్త భోదించే అలవాటుగలవారు. (అపొ 5:42, 20:18-21) కాపరికి పరిచర్య కార్యక్రమము చాలా ముఖ్యమైనది. మరియు అతని పనులన్నింటిలో అవశ్యకమైనది. పాస్టర్‌గారి యొక్క గురి తన మంద యొక్క ఆత్మీయ అవసరతలు తీర్చడమైనట్లయితే త్వరితముగా అతడు ఒక స్థావరము కలిగియుండి నిర్వహణ బాధ్యతలు ఏమిటో తెలియక వున్న వారి సంఘ సభ్యుల యొక్క బాధ్యతలు చేపట్టాలి.

సి. ఒక కాపరి సంఘములో గాని లేక సంఘ వెలుపల గాని సువార్తను ప్రకటించుటకు అవకాశాల కొరకు చూడవలెను. తన సమాజములో రక్షణ అనుభవం లేని వారిని వెదకి, వారికి వ్యక్తిగత సువార్త, ప్రసంగము మరియు ఆలోచన చెప్పుట ద్వారా చేరుకోవాలి. మరిముఖ్యముగా పాస్టర్లు వారి విశ్వాసులకు వ్యక్తిగత సువార్తీకరణ యొక్క ప్రాముఖ్యతను తప్పక తెలియజేయాలి. నిజముగా శిష్యత్వము మరియు సువార్తీకరణ అనే రెండు పనులు జరుగుటకు ఇది ఒక్క సంపూర్ణతను చూపు సులువైన మార్గము.

**2. దేవుని యొక్క ప్రజలు - సంఘ సభ్యులు** (విశ్వాసులు)

ఎ. సంఘ నాయకుల యొక్క పాత్ర మీదను పరిచర్యకు ఎదిగింపచేయుట ఈ విధంగానే మనము క్రీస్తు యొక్క సంపూర్ణ అనుభవము, ఐక్యత, పరిపక్వముగా మారగలము (ఎఫెస్సి 4:11-16) అనుకోకుండా అనేక సంఘాలలోని ప్రజలు సంఘము యొక్క సంబంధాలు గురించి పట్టించుకోకుండా ఆరాధనకు వచ్చి వెళ్ళుతుంటారు. అనేక సంఘనాయకులు దీని విషయమును అనుమతిస్తుంటారు.

బి. ఏమైనప్పటికి, దేవుని ప్రజలు, క్రీస్తు కొరకు సాక్ష్యులైయుండవలెను, ఇది మొదట రక్షించు విశ్వాసములోనికి వారికివారిగా వచ్చినప్పుడు ఇతరులతో వారి విశ్వాసము పంచుకొనుట ప్రారంభిస్తారు. సంఘము కొరకు వెల చెల్లించిన వానిమీద ఆధారపడకుండా దేవుడు ఆశించిన విధంగా ఏ సంఘము ఎదగలేదు. సంఘకాపరి, సంఘనాయకుల యొక్క పని దేవుని పనులను ప్రోత్సహించడం. **సంఘ సభ్యులు తప్పక** సువార్తీకరణలో **తర్ఫీదు పొందాలి.** ఈ కోర్సు దానిని సులువుగా చేసే ఒక మార్గం.

సి. ఈ కోర్సును ఉపయోగించుకొని సంఘ సభ్యులను తర్ఫీదు చేయవచ్చును పాస్టర్సు మరియు నాయకులకు ప్రజలను తర్ఫీదు చేయుటకు ఒక క్రమమైన ప్రణాళిక అవసరం. -మొదటిగా ఈ కోర్సు భోదించుట, రెండవది వారితో కలిసి సువార్తీకరణ చేయుట వలన వారికి సాధనతో తర్ఫీదు చేయగలరు.

## C. మనము ఎప్పుడు సువార్త చెయ్యాలి?

**1. క్లిష్ట పరిస్థితులలో కాలాలు మారినప్పడు.**

ఎ. ప్రజలు వారి జీవితములో క్లిష్ట పరిస్థితులు లేక మార్పులు వచ్చినప్పుడు సువార్తకు అవకాశమిస్తాడు. ఎక్కువగా ఐదు సమయాలలో కుటుంబ మరణం, వివాహం, పిల్లలు కలిగినప్పుడు, ఉద్యోగం మారినప్పుడు మరియు మరొక నూతన ప్రాంతమునకు వెళ్ళెటప్పుడు.

**బి. <u>కుటుంబ మరణం</u>**- ప్రజలు ఈ మరణం గురించి ఆలోచిస్తుంటారు. నిత్యజీవితము యొక్క నిరీక్షణ అవశ్యగతను ఆత్మీయ సంభాషణలో తెలియజేయవచ్చును. కుటుంబసభ్యుడు మరణించినప్పుడు కుటుంబములోని వారు వారినివారు ఆత్మీయప్రశ్నలు అడుగుతుంటారు. వారు పరలోకం గురించి, అక్కడకు ఎలా వెళ్ళాలని ఆలోచిస్తుంటారు. వారిని దు:ఖసమయంలో భాదపెట్టకుండా జాగ్రత్త తీసుకోవాలి. అయితే అవిశ్వాసులైన సహోదరుని జాగ్రత్త తీసుకొనుచు వారితో భాదపడుచూ వున్నప్పుడు సువార్త యొక్క నిరీక్షణ తెలియజేయు అవకాశం ఉత్పన్నమౌతుంది.

**<u>సి. పిల్లలు</u>** - యౌవ్వన పిల్లల యొక్క తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు గురించి, ఆర్థిక ఇబ్బందులు గురించి ఆలోచిస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతుంటారు. అయితే పిల్లల రక్షణ దేవుడు, పరలోకము గురించి లోతైన ప్రశ్నలు అడుగుతుంటారు. సువార్త ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తుంది.

**<u>డి. వివాహం</u>** - ప్రజలు వివాహం చేసుకున్నప్పుడు, వారి జీవితం అనేక మార్పులు చోటు చేసుకుని, చెప్పలేని ఒత్తుడులకు గురౌతుంటారు. యవ్వన ప్రజలు కలిసి జీవితము ఎలా నిర్మించుకోవాలని ఆలోచిస్తుంటారు. నూతనముగా వివాహమైన వారికి నూతన జీవిత పునాదుల కొరకైన ప్రశ్నలకు సువార్త సమాధానమిస్తూ, సువార్త యొక్క నిరీక్షణను తెలయజేస్తుంది.

**<u>ఇ. ఉద్యోగం మారినప్పుడు</u>** - ఒక కుటుంబములో ఉద్యోగం పోయిన, ఉద్యోగం మారిన అంతకంటే ఎక్కువ భాదకరమైన పరిస్థితి మరొకటి ఉండదు. ఆ సమయంలో యేసు మనలను ప్రేమిస్తున్నాడు, మనపట్ల శ్రద్ధ కలిగియున్నాడనే మంచివార్త తెలియజేయగా వారికి ఖచ్చితముగా సువార్త నిరీక్షణనిస్తుంది, ఎందుకంటే మనము మంచి చేశామని కాదుగాని (కర్మ) ఆయన ప్రేమైయున్నాడు కాబట్టి.

**ఎఫ్. బదిలీ (తరలిపోవుట)** –సన్నిహితులను, భద్రతను మరియు స్నేహితులను కోల్పోతూ, ఒక నూతన గృహముకు బదిలీ అవుతున్నామన్న సంతోషం ఖచ్చితముగా ఉంటుంది, గాని ఒంటరితనం మరియు నేర్చుకోవలసినవి అనేకములు వుంటాయి. నూతనముగా వచ్చిన ప్రక్కవారితో స్నేహపూరితముగా వుండి ప్రేమించడం వలన, సువార్తీకరణకు ఒక సులువైన మార్గం ఏర్పడుతుంది.

**2. అనుకూలమైన పరిస్థితులు.**

ఎ. ప్రజల రక్షణ గురించి మాట్లాడుటకు తగిన సమయం, అనుకూలమైన సమయం ఉందునట్లు జాగ్రత్తపడండి. సమయమందును, అసమయమందును మన విశ్వాసమును పంచుకొనుటకు స్థిరపడి వున్నప్పటికి అన్ని సమయాలు వ్యక్తిగత సువార్తీకరణకు సరైనవికావు. ఉదాహరణకు ఒక వ్యక్తి చాలా ముఖ్యమైన పనితో యితరులను కలవాలని వెళ్ళుతున్నట్లయితే సువార్త చెప్పుట కన్న వారిపనికి భంగం కలుగకుండా చూచుకోవడం మంచిది. ఇలా చేయడం వలన మరోకసారి మీరు వారిని కలిపినప్పుడు సువార్త పంచుకొనేదానికి అవకాశం ఇచ్చినవారవుతారు.

బి. పార్కులో పిల్లలను ఆడిస్తూ, పర్యవేక్షిస్తున్నప్పుడు, శ్రద్ధ లేనప్పుడు, వారి క్షేమావసరతలే ఆ వ్యక్తికి ముఖ్యమైనప్పుడు సువార్త చెప్పకుండుట మంచిది. మీరు చెప్పే విషయం వినుటకు వారు శ్రద్ధ వహించే సమయాలను ఎంచుకోవలెను.

## D. ఎవరికి సువార్త చెప్పాలి?

**1. సువార్త విననివారికి**

ఎ. ఇంతక ముందు ఎన్నడు సువార్త వినని వారిని యిది సూచిస్తుంది. ఈ జాబితాలో అనేకమంది ఉన్నారు, అనుదినము మనతో కలిసేవారు మనకు దగ్గరలో ఉన్నవారు –దుకాణాదారుడు, అమ్మకపు ప్రజలు, పోస్టుమెన్, బస్సుడ్రైవర్, కారుడ్రైవర్, మనతో పనిచేసేవారు, మనము దర్శించే డాక్టరు మొదలగువారు. క్రైస్తవులు ఎక్కడ తక్కువగా ఉంటారో అక్కడ ప్రజలు చాలా తక్కువగా సువార్త వింటారు. క్రైస్తవ్యం అనే మతము ఒకటి ఉన్నది, వారు యేసుక్రీస్తును వెంబడిస్తారని మాత్రమే వారికి తెలుసు, కాబట్టి యేసుక్రీస్తు యొక్క మంచి వార్తను వారికి వివరించవలసిన అవసరముంది.

**2. సువార్తకు స్పందించనివారికి**

ఎ. క్రైస్తవ్యం అంటే తెలుసు మరియు సువార్తను విని కూడా స్పందించనివారు మరల వినవలసినవారైయున్నారు. అనేకమంది విశ్వశించుటకు ముందు ఒకటికంటే ఎక్కువసార్లు సువార్త వినవలసిన అవసరముంది. పాస్టర్లు అందరు ప్రసంగ స్థలమునుండి సువార్తను నమ్మకముగా ప్రకటించవలెనని గుర్తుచేయడమైంది. ప్రతి ఉపన్యాసంలో, పిల్లలకు వేషధారులకు, వేదికేవారి కొరకు సువార్త యొక్క సులువైన వివరణ చెప్పవలసిన అవసరముంది.

**3. అబద్ధపు సువార్తను ప్రకటించువారికి**

ఎ. దేవుని యొక్క కృప గురించి అనేక తప్పుడు ఆలోచనలు, బోధలున్నవి క్రీస్తు యొక్క కార్యం మరియు వ్యక్తికి సంబంధించి ఆది సంఘములో అనేక అబద్ధపు బోధలున్నవి. కాబట్టి క్రొత్త నిబంధన వ్రాయబడింది.

బి. స్వనీతి యొక్క అబద్ధపు సువార్తలు వ్యతిరేకములో దేవుని యొక్క కృపా సువార్త మరియు క్షమాపణ నిలబడతాయి.

**i. శ్రేయస్సు సువార్త.** క్రీస్తులో విశ్వాసం వుంచడం వలన మనము భౌతికమైన సంపదలు పొందుకోవచ్చునని ఈ అబద్ధపు సువార్త యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ఆలోచన ప్రకారం మన విశ్వాసం క్రీస్తులో వుంచితే ప్రతి మార్గంలో ఆశీర్వదించబడతాము కాబట్టి మనము శ్రమ, శోదనలు ఎదుర్కోము, మరియు మనకు లేమి కలుగదు. ఇందులో భాగంగా మనము దేవునికి ఇస్తే అంటే సంఘమునకు ఇస్తే దేవుడు దానిని వృద్ధిచేసి తిరిగి మరల మనకిస్తాడని అర్థం. క్రీస్తు కార్యపు బలమునకు బదులు మీ విశ్వాసపు బలము వలన దేవుని ఆశీర్వాదము నీ క్రియల నీతి యొక్క సువారైయుంది.

**ii. క్రియల ద్వారా రక్షణ సువార్త.** అనాలోచనగా రక్షణ పొందుటకు మనము క్రియలు చేయాలని బోధించే, ఈ తప్పుడు సువార్త బంధీలో అనేకమంది క్రైస్తవులు ఉన్నారు. మంచి క్రియలు అనగా ఆహారము పంచడం, విరాళాలు ఇవ్వడం, ప్రార్థనలు, సంఘమునకు క్రమముగా వెళ్ళడం, ఇలాంటివి అనేకం.

**iii. సంకుచితమైన సువార్త.** దీని ప్రకారం యేసుక్రీస్తు, దేవున్ని చేరుటకు ఒక్క మార్గం అంతేగాని ఏకైక మార్గంకాదని చెప్పడం. మంచి వారందరు పరలోకం వెళ్ళతారు. సరైన విధానంలో మనం జీవించి, అవసరతలో ఉన్నవారికి సహాయం చేసినట్లయితే పరలోకమునకు ఉద్దేశించిన వారిలో మనము పాలిభాగస్థులమౌతాము. దేవుడు ప్రజలను నరకంకు పంపేంత చెడ్డవాడు కాదు. ఆయన ఏ ఒక్కరిని నిత్యత్వమును కోల్పోవునట్లు అనుమతించనంత ప్రేమగల దేవుడు. పాపము పొరపాటు మాత్రమే, అది అంత తీవ్రమైనది కాదు ఎందుకంటే నా మంచి నా చెడును ఎప్పుడు అధిగమిస్తూనే ఉంటుంది.

**E. సువార్తను ఎలా చెప్పాలి?**

**1. తగ్గింపుతో :** క్రీస్తు యిచ్చిన రక్షణను మనము రుచి చూశాము కాబట్టి సువార్తను పంచుకునే అవకాశం మనకు ఇవ్వబడింది. మనము రక్షింపబడిన పాపులము. ఇతరుల పాపపుస్థితి గురించి వారికి చెప్పేంత సంపూర్ణులము కాము. దేవుని యొక్క మంచితనమును రుచి చూచిన పాపులము కనుక యితరులతో పంచుకోగలుగుతున్నాము. ఆహారం కొరకు వెదికే బిక్షగాళ్ళకు, మార్గము చూపే బిక్షగాళ్ళము.

**2. నిశ్చయతతో.** మన నిశ్చయత మనలో లేదుగాని దేవునిలోవుంది. వ్యక్తుల హృదయాలలో కృపాకార్యము చేయుటకు దేవుని మీద ఆనుకున్నాము కాబట్టి నిశ్చయముతో వెళ్తున్నాము. ఇక్కడ మన నైపుణ్యం, సామర్థ్యం, వ్యక్తిత్వం ఏది కూడా ముఖ్యముకాదు. పాపులను మార్చుటకు పరిశుద్ధాత్మ తన వాక్యంను ఉపయోగించి చేయు కార్యము పై ఆధారపడివున్నాము.

**3. పరిశుద్ధాత్మ మీద ఆధారపడుట**

**ఎ. వాక్యం మాట్లాడుటకు మన హృదయాలను సిద్ధపరచుట.**

సువార్తీకరణ ప్రేమ పరిచర్యగా వుంది. కొన్ని క్లిష్టపరిస్థితులునప్పటికి సువార్తను పంచుకొనుటకు క్రీస్తుప్రేమను మనకు తదేకముగా దయచేయుట పరిశుద్ధాత్మ యొక్క కార్యమైయుంది. క్రీస్తు చేయు సమాధాన పరిచర్యకు మనము మధ్యవర్తులము. ప్రజలు మార్పు చెందునంత వరకు సువార్త అసమర్థమైనదిగా లోకము ఆలోచించినట్లు మేము ఎన్నటికి యోచించము గాని వారి ఏకైక నిరీక్షణ క్రీస్తని మీకు తెలుసు, ఆయనే భక్తిహీనులను రక్షించును. మనము వాక్యము చెప్పుతుండగా తెలివి, ప్రేమను పరిశుద్ధాత్మ మనకు అనుగ్రహించును.

**బి. హృదయములను మార్చి మారుమనస్సును తెచ్చుట.**

ఒక వ్యక్తి యొక్క హృదయమును మార్చే పని పరిశుద్ధాత్మ యొక్క కార్యమైయున్నది. ఆయనే వ్యక్తుల జీవితాలలో రక్షణను జరిగించువాడు. ఇది మనకు గొప్ప తగ్గింపును నిరీక్షణను ఇస్తుంది. ఒక సువార్తీకునిగా నాపని నమ్మకముగా మంచివార్తను పంచుకోవడం, నేను ఆటంకములన్నింటిని అధిగమించలేను లేక ప్రశ్నలన్నింటికి జవాబులు ఇవ్వలేను అయితే మనం మాట్లాడుతుండగా పరిశుద్ధాత్ముడు వాక్యమును ఉపయోగించి విశ్వాస బహుమానమును దయచేయును, మనము ప్రేమతో వాక్యం చెప్పునట్లు మరియు వాక్యమును స్వీకరించునట్లు వ్యక్తి యొక్క హృదయమును సిద్దపరచమని పరిశుద్ధాత్మ దేవునికి ప్రార్థించవలెను.

**ప్రార్థన అభ్యాసము :** – మీరు సువార్త పంచుకోవాలనుకునే మీకు దగ్గరలో నివశించే ఐదు కుటుంబాల పేర్లు వ్రాసుకోండి. వారి పేర్లు ఎత్తిపట్టి, వారితో సువార్త పంచుకొను అవకాశం దేవుడు దయచేయులాగున కొరియా పద్ధతిలో ప్రార్థించండి. (గమనిక – అనుదినము ఈ కుటుంబాల కొరకు ప్రార్థించుట ప్రారంభించండి. అలాగే మరొక ఐదు కుటుంబాల పేర్లను మీ సంఘ సభ్యులను వ్రాయమని చెప్పి వారి కొరకు ప్రార్థించమని చెప్పండి)

## III. 2వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలు

1. సువార్తీకరణ అనగానేమి?
2. మహా ఆదేశములో ఆదేశించేవి మరియు సూచించేవి ఏమిటి?
3. దేవునికి అంగీకారంలో ఉండుటకు మతాలు ఇచ్చే అర్థాలేమిటి?
4. మనుష్యుల యొక్క మతాల కన్న క్రైస్తవ్యం ఎలా వ్యత్యాసమైనది?
5. సువార్తీకరణ ఎవరు చేయాలి?
6. ప్రజలు సువార్తకు అవకాశం ఇచ్చే ఐదు సమయాలు ఏమిటి?
7. సువార్తను పంచుకొనుటకు తగిన పరిస్థితి ఎప్పుడు?
8. సువార్త ఎవరు చేయాలి?
9. సువార్త ఎలా జరిగించాలి?
10. సువార్తీకరణలో మన భాద్యత మరియు పరిశుద్ధాత్మ యొక్క భాద్యత ఏమిటి?

# 3. సువార్త ప్రదర్శనలు

## I. ప్రధానాంశాలు

### A. బైబిల్‌పరమైన విశ్వాస ప్రమాణాలు

1. క్రొత్తనిబంధన గ్రంథములో నూతన విశ్వాసులు సంఘ సభ్యత్వము లేక బాప్తీస్మము కొరకు వారి విశ్వాస ప్రతిపాదనలు కంఠస్థము చేయుటకు అనేక ఉదాహరణలున్నవి. అలాగే ప్రసంగించుటలో ప్రధానాంశాలు కూడా ఉన్నవి. అయితే కాలక్రమములో అపొస్తలుల విశ్వాసప్రమాణము విశ్వాసం యొక్క ప్రతిపాధనగా మారి సంఘమంతటి చేత దత్తత తీసుకోబడింది. సువార్తను పంచుకొనుటలో విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను తెలియజేయుట ముఖ్యమైనది. క్రొత్త నిబంధన ప్రకటనలు మరియు విశ్వాస ప్రమాణాలను పరిశీలించుట చేత సువార్తీకరణకు అపొస్తలులు ఇచ్చిన ప్రధాన్యతను మనము చూడవచ్చును.

**2. ఫిలిప్పీ 2:5-11 :** ఈ విశ్వాస ప్రమాణం క్రీస్తు యొక్క దైవత్వమును, మరియు మానవత్వమును, తన మరణమును, మరియు ఘనతను, మరియు తన సార్వత్రిక ప్రభుత్వమును తెలుపుతుందని గమనించవచ్చును.

"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామముకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను".

**3. రోమా 1:1-7 :** ఈ విశ్వాస ప్రమాణము సువార్తకు పాత నిబంధన మూలమని అనగా యేసు దేవుని (దైవత్వము) కుమారుడు మరియు దావీదు (మానవత్వము) కుమారుడైయుండి అన్ని జాతులకు విశ్వాసం మరియు విధేయత, వలన పునరుత్థానమై యున్నాడని తెలుపుటను గమనించవచ్చును.

"యేసుక్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడినవాడును. దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడినవాడునైన పౌలు రోమాలో ఉన్న దేవుని ప్రియులకందరికి అనగా పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికందరికి (శుభమని చెప్పి) వ్రాయునది. మన తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసు క్రీస్తునుండియు, కృపాసమాధానములు మీకు కలుగుగాక. దేవుడు తన కుమారుడును మన ప్రభువునైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తల ద్వారా ముందు వాగ్దానము చేసెను, యేసుక్రీస్తు, శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను. ఈయన నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొందితిమి. మీరును వారిలో ఉన్నవారై యేసుక్రీస్తువారుగా, ఉండుటకు పిలువబడియున్నారు."

**4. 1కొరింథీ 15:1-8 :** ఈ విశ్వాస ప్రమాణము సువార్తకు పాతనిబంధన మూలమని అనగా క్రీస్తు యొక్క మరణ, పునరుత్థానము మరియు పునరుత్థానపు సాక్ష్యమును తెలియజేస్తుందని గమనించవచ్చును.

"మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు, మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్త వలననే మీరు రక్షణపొందువారై యుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని, అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను, ఆయన కేఫాకును, తరువాత పండ్రెండుగురికిని కనబడెను. అటుపిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను, వీరిలో అనేకులు ఇప్పటి వరకు నిలిచియున్నారు, కొందరు నిద్రించిరి, తరువాత ఆయన యాకోబుకును, అటు తరువాత అపొస్తలుల కందరికిని కనబడెను. అందరికి కడపట ఆకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను."

**5. 1తిమోతి 3:16 :** ఈ విశ్వాస ప్రమాణము యేసు యొక్క దైవమాన వ్యత్యాసమును, క్రీస్తు యొక్క ఘనత మరియు జాతుల యొక్క కలయికగా ఒక సాక్ష్యపు పునరుత్థానమును తెలియజేస్తున్నట్లు గమనించవచ్చును.

"నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది.

ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను
ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను
దేవదూతలకు కనబడెను
రక్షకుడని జనములలో ప్రకటింపబడెను
లోకమందు నమ్మబడెను
ఆరోహనుడై తేజోమయుడయ్యెను"

**6. ఈ విశ్వాస ప్రమాణాలన్నియు కలిగియున్న సాధారణ అంశాలు.**

ఎ. క్రీస్తు యొక్క దైవ మానవత్వాలు : క్రీస్తు యొక్క మరణ పునరుత్థానాలు, విశ్వాసము వలన విధేయత, పాపముల నుండి క్షమాపణ మరియు జాతుల యొక్క కలయిక (అన్యజనులు)

ఒక సరైన సువార్తీకరణ ప్రదర్శన నాలుగు ప్రశ్నలకు సమాధానమివ్వాలి.

(i) యేసుక్రీస్తు ఎవరు? క్రీస్తు దావీదుకుమారుడైన క్రీస్తు మరియు ఆయన దేవుని కుమారుడైయుండి, శరీరధారియైన రక్షకుడిగా వచ్చాడు.

(ii) ఆయన ఏమి చేశాడు? యేసు భయము, అవమానము, అపరాధమును అధిగమించుటకు మన స్థానంలో పరిపూర్ణమైన జీవితం జీవించి, మన పాపముల కొరకు సిలువమీద మరణించి, మరణమును జయించి తిరిగి లేచెను.

(iii) అది ఎందుకంత ప్రాముఖ్యం లేక ఎందుకది పెద్ద విషయమైంది? ఇది మంచి వార్త. యేసు మాత్రమే ప్రభువును రక్షకుడైయున్నాడు. ఆయన మాత్రమే మన అవమానము, భయం, అపరాధము నుండి రక్షించగల ఏకైక రక్షకుడైయున్నాడు. ఆయన నామమున మాత్రమే రక్షింపబడునట్లు దేవుని వలన దయచేయబడెను. స్వీయ రక్షణకు బదులుగా, ఆయన మాత్రమే రక్షణనే కృపను ఇస్తున్నాడు.

(iv)యేసు యొక్క మంచి వార్తకు సరియైన స్పందన ఏమిటి? క్రీస్తులో మన రక్షణ, జీవితం, నిరీక్షణ కొరకు మాత్రమే నమ్మికయుంచి, విశ్వాసముతో స్పందించడమే

బి. ప్రభావవంతముగా సువార్తీకరణను చేయుటకు ఈ సువార్త యొక్క అంశాలన్నియు కలుపవలసిన అవసరమున్నది మరియు దానిని సులువుగా చేయుటకు ఈ పాఠములో ప్రదర్శించే ఒక అంశమును కంఠస్తం చేయవలెను.

**B. అపొస్తలుల కార్యముల గ్రంథములలలోని సువార్తీకరణ**

**1. యూదులకు ప్రకటించుట** (అపొ 2వ అధ్యాయంలో ఒక ఉపన్యాస నమూనాను చూడండి)

ఎ. వాగ్ధానాలు నెరవేర్చబడినవి –పాతనిబంధనలో అబ్రహామునకు చేయబడిన వాగ్ధానాలు క్రీస్తులో నెరవేర్చబడినట్లుగా అపొస్తలులు యూదులకు ప్రకటించుటకు ప్రారంభించారు.

బి. క్రీస్తు యొక్క పరిచర్య – అప్పుడు వారు పునరుత్థానం, సిలువ చేత క్రీస్తు యొక్క శక్తివంతమైన పరిచర్య మరియు స్వస్థత పై దృష్టినిలిపారు.

సి. పాతనిబంధన నిరూపణ – యూదులకు క్రీస్తు సిలువ కార్యంలో ఆయాసకరమైనది కనుక వారు క్రీస్తు యొక్క మరణ, పునరుత్థానాలు ఎలా పాతనిబంధనలో ప్రవచించబడినవో అనే దానిపై దృష్టిపెట్టారు.

డి. సాక్ష్యాలు – యేసే క్రీస్తైయున్నాడు, అపొస్తలులు పునరుత్థానమును నిరూపిస్తూ దానికి సాక్ష్యులైయున్నారు.

ఇ. విశ్వాసము, మారుమనస్సుకు పిలుపు –క్రీస్తునందు నమ్మిక యుంచువారు నిత్యజీవము పొందుకుంటారు, తిరస్కరించినవారు తీర్పును పొందుకుంటారు.

**2. అన్యజనులకు ప్రకటించుట** (అపొ 17వ అధ్యాయంలో ఏథెన్సు నందలి ఒక ఉపన్యాస నమూన చూడండి).

ఎ. సార్వభౌమాధికారియు సృష్టికర్త దేవుడు –సృష్టికర్తయు సార్వభౌమాధిపతియైన దేవునిలో నమ్మికయుంచమని మతపరమైన వారికి సాధారణముగా పౌలు తెలియజేస్తున్నాడు.

బి. నిరర్థకమైన విగ్రహాలు – సమస్తమును కలుగజేసిన దేవుని ఆరాధించే క్రమములో మీరు విగ్రహాలు తయారుచేసికొని వాటిని ఆరాధించటం బుద్ధిహీనతను చూపుతుంది. కనుక అది నిరర్థకమైనది. మిమ్మును ఆశీర్వదించుటకు ఒక సార్వభౌమాధిపతియైన సృష్టికర్తకు విగ్రహాలుగాని లేక నివశించుటకు దేవాలయాలు గాని అవసరంలేదు.

సి. క్రీస్తు యొక్క పరిచర్య – క్రీస్తు యొక్క మరణ, పునరుత్థానం ద్వారా దేవుడు రక్షణను దయచేశాడు.

డి. సాక్ష్యాలు – యేసు న్యాయాధిపతియైయున్నాడని నిరూపిస్తూ పునరుత్థానమునకు అపొస్తలులు సాక్ష్యాలైయున్నారు.

ఇ. విశ్వాసము, మారుమనస్సుకు పిలుపు – దేవుడు దీర్ఘశాంతుడై విగ్రహారాధనను గురించి పట్టించుకోడుగాని క్రీస్తునందు నమ్మికయుంచకపోతే తీర్పు రాబోతుంది.

## II. ఆధ్యాత్మికమైన నాలుగు చట్టాలు (యేసు జీవిత చరిత్ర చిత్రం)

**A. చట్టం -1 :** దేవుడు నిన్ను ప్రేమించి, సృష్టించింది, ఆయనను వ్యక్తిగతముగా తెలుసుకోవడానికి.

**1. దేవుని యొక్క ప్రేమ**

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." (యోహాను 3:16)

**2. దేవుని యొక్క ప్రణాళిక**

"అద్వితీయ సత్యదేవుడైన నిన్నునూ, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 7:3)

ఎ. మనము దేవున్ని వ్యక్తిగతముగా తెలుసుకోనియ్యకుండా ఆటంకపరిచేది ఏమిటి?

**B. చట్టం -2 :** మానవుడు పాపియై దేవుని నుండి వేరైయున్నాడు కనుక మనము ఆయనను వ్యక్తిగతముగా తెలుసుకోలేము లేక తన ప్రేమను అనుభవించలేము.

**1. మానవుడు పాపియైయున్నాడు.**


"ఏ భేదమును లేదు, అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.." (రోమా 3:23)

ఎ. మానవుడు దేవునితో సహవాసం కలిగియుండుటకు సృష్టించబడ్డాడు, కాని తన సొంత మొండి, స్వచిత్తము వలన తన మార్గమును ఎన్నుకొనడము బట్టి దేవునితో ఉన్న సహవాసం విచ్ఛిన్నమైంది. ఈ స్వచిత్తమును క్రియాశీల తిరుగుబాటు లేక నిష్క్రియాత్మక ఉదాసీనత యొక్క గుణము చేత చెప్పవచ్చును. దానినే బైబిల్ పాపము అని పిలుస్తుంది. పాపమనగా అవిధేయత, అగౌరవం మరియు ద్రోహంగా శత్రువులకు అప్పగించడం.

**2. మానవుడు వేరైయున్నాడు.**

"ఏలయనగా పాపము వలన వచ్చిన జీతము మరణము" (దేవుని నుండి ఆత్మీయంగా వేరైపోవడం) (రోమా 6:23)

".....దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారికి ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమ పొందుచున్న మీకు మాతో కూడా విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే....." (2థెస్స 1:8,9)




ఈ చిత్రపటము దేవుడు పరిశుద్ధుడని, మానవుడు పాపియని తెలియజేస్తుంది. వీరిద్దరని ఒక గొప్ప అగాధం వేరుచేసింది. మధ్యలోని బాణపు గుర్తులు మానవులు దేవున్ని చేరుటకు, మరియు ఆయనతో వ్యక్తిగత సంబంధమునకు, వారి సొంత ప్రయత్నాల ద్వారా అనగా మంచి జీవితం, తాత్వికము, లేక మతము అనే వాటితో ప్రయత్నం కొనసాగిస్తున్నారని తెలియజేస్తుంది. కాని వారు అనివార్యముగా విఫలమైనారు. మనము అపరాధము, అవమానం, భయం వలన బాధపడుతున్నాము. మరియు మనము మనసొంత ప్రయత్నాల వలన ఈ విధమైన భాధలను జయించలేకున్నాము.

బి. మూడవ సూత్రము ఈ అగాధమునకు ఏకైక వంతెన మార్గమును వివరిస్తుంది....


**C. చట్టం -3 :** మానవుని యొక్క పాపమునకు యేసుక్రీస్తు మాత్రమే దేవుని యొక్క అనుగ్రహమైయున్నాడు. ఆయన ద్వారా మాత్రమే మనము దేవున్ని వ్యక్తిగతముగా తెలుసుకోగలము మరియు దేవుని యొక్క ప్రేమను అనుభవించగలము.

1. ఆయన మన స్థానములో మరణించాడు. ఆయన మన అపరాధమును, అవమానమును, పొంది మన శిక్షను భరించెను కనుక మనము క్షమించబడి, పున:రుద్ధీకరించబడగలము.

"అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" రోమా 5:8.

2. ఆయన మరణం నుండి తిరిగిలేచెను, ఆయన మన పక్షమున మరణమును అంధకారమును అధికమించి, మన భయమును తొలగించెను.
"....క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను, ఆయన కేఫాకును, తరువాత పండ్రెండు గురికిని కనబడెను, అటు పిమ్మట ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్కసమయమందే కనబడెను". (1కొరింథి 15:3-6).

3. ఆయన మాత్రమే దేవుని దగ్గరకు ఏకైక మార్గం. ఆయన మాత్రమే మన అపరాధమును, అవమానమును, భరించెను మరియు మన భయమును అధిగమించెను. అందుకనే యేసును బట్టి మనము దేవునిచేత క్షమించబడి, దత్తతగావించి, నిత్యజీవము అనుగ్రహించబడ్డాము.
"యేసు - నేనే మార్గము, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడని" చెప్పెను (యోహాను 14:6)




ఎ. ఈ చిత్రపటము దేవునికి మనకు మధ్య ఉన్న అగాధమును పూడ్చుటకు ఒక వంతెనగా, దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును మన స్థానంలో సిలువ మీద మరణించుటకు పంపెనను దానిని ఉదహరిస్తుంది. మన గౌరవమును పున:రుద్దీకరించుటకు ఆయన అవమానపరచబడి, వెక్కిరించబడ్డాడు. మనకు క్షమాపణ తెచ్చుటకు మన పాపముల కొరకు క్రయధనముగా ఆయన చంపబడ్డాడు. మనము మరణంను, పాపమును (భయం) జయించునట్లు శక్తినిచ్చుటకు ఆయన మరణమును, అంధకారమును, సాతానును అధిగమించి మరణము నుండి లేపబడెను.

బి. ఈ సత్యములన్నింటిని తెలుసుకున్నంత మాత్రమున సరిపోదు,......

తండ్రియైన దేవుని వలన అంగీకరించబడునట్లు యేసుక్రీస్తు నా కొరకు సిలువ మీద మరణించి, సమాధి నుండి లేపబడ్డాడని నమ్మి ఆయనను వెంబడించాలి, తరువాత యేసుక్రీస్తును జీవితములోనికి ఆహ్వానించి, ప్రభువుగాను రక్షకుడుగాను అంగీకరించుట ద్వారా ఆయన యిచ్చు నిత్యజీవమనే ఉచిత బహుమానమును అంగీకరించాలి. క్రీస్తునందు మాత్రమే విశ్వాసము వలన రక్షణ వస్తుంది.

**D. చట్టం -4 :** మనము తప్పక యేసుక్రీస్తును ప్రభువుగా, రక్షకునిగా వ్యక్తిగతముగా స్వీకరించాలి, తద్వారా మాత్రమే మనము దేవున్ని వ్యక్తిగతముగా తెలుసుకోగలము మరియు తన ప్రేమను అనుభవించగలము.

1. మనము తప్పక క్రీస్తును మాత్రమే మన ప్రభువు, రక్షకుడని స్వీకరించాలి.
"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి అనగా తన నామమునందు విశ్వాస ముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12)

2. మనము క్రీస్తును విశ్వాసము ద్వారా మాత్రమే పొందుకోగలము. మతము లేక మంచితనము లాంటివి ఆయన చేసిన దానికి మనమేమి కలుపకూడదు. మన పున:స్థాపన కొరకు మాత్రమే క్రీస్తును నమ్ముచున్నాము.
"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే, అది క్రియల వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (ఎఫెసి 2:8-9)


ఎ. మనము నూతన జన్మ అనుభవం పొందినప్పుడు క్రీస్తును పొందుకుంటాము. (యోహాను 3:1-8 చదవండి)


3. మనము వ్యక్తిగత ఆహ్వానము వలన క్రీస్తును పొందుకుంటాము.
(క్రీస్తు మాట్లాడుతున్నాడు) "ఇదిగో నేను తలుపునొద్ద నిలువబడి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము" (ప్రక 3:20).

ఎ. క్రీస్తును పొందుకొనుటకు స్వీయత (పశ్చాత్తాపము ద్వారా) నుండి దేవుని వైపుకు తిరిగి, మన పాపములు క్షమించి, మన జీవితంలో క్రీస్తును రమ్మని నమ్ముతూ, తన పిల్లవాడిలా ఎలా ఉండాలో పునరుద్ధీకరించమనే ఇమిడి యున్నది.

ఏదో జ్ఞానయుక్తముగా యేసుక్రీస్తు దేవుని కుమారుడని, ఆయన మన పాపముల కొరకు సిలువమీద మరణించాడని అంగీకరించడమే కాదు. మరియు భావోద్వేకపు అనుభవం కలిగియుండడమే కాదు, అయితే ఇష్టపూర్వకముగా విశ్వాసముచేత యేసుక్రీస్తును పొందుకొనుట.

4. క్రింది రెండు రేఖాచిత్రములు రెండు రకాల జీవితాలను తెలియజేస్తున్నవి.

1. 


2. 


ఎ. ఏ రేఖాచిత్ర పటము మీ జీవితమును తెలియజేస్తుంది?

బి. మీ జీవితంలో ఏ రేఖా చిత్రపటము కలిగియుండాలని ఆశపడుచున్నావు?

5. క్రింది వివరణ క్రీస్తును ఎలా పొందగలనో తెలుపుతుంది.

ఎ. ఈ క్షణమే ప్రార్థన ద్వారా విశ్వాసముచేత క్రీస్తుని నీవు పొందుకోగలవు. (ప్రార్థన అనగా దేవునితో మాట్లాడుట) దేవునికి నీ హృదయము తెలుసు ఆయన నీ మాటలను గురించి ఆలోచించడు అయితే ఆయన నీ హృదయము యొక్క ప్రవర్తనతో ఉన్నాడు. క్రింది ప్రార్థన సలహాపూరితమైనది.

"ప్రభువైన యేసు, నేను నిన్ను వ్యక్తిగతముగా తెలుసుకోవాలి. నా పాపముల కొరకు సిలువ మీద మరణించినందుకు కృతజ్ఞతలు. మీరు నా రక్షకునిగాను, ప్రభువుగాను ఉండుటకు నా జీవితంలోనికి రమ్మని ద్వారము తెరుస్తున్నాను.

నా పాపములు క్షమించి, నాకు నిత్యజీవము నిచ్చినందుకు వందనములు. నా జీవిత సింహాసనము మీద ఆసీనుడవై, నీ కిష్టమైన వ్యక్తిగా నన్ను మలుచయ్యా"

## III. ఒక వంతెన ఉదాహరణ (నానికులు)

### A. సాధారణ ప్రశ్నలు :

1. ప్రజలు ఎక్కువగా అడిగే పురాతన ప్రశ్నలలో "దేవున్ని ఎలా తెలుసుకోగలము?" అనేది ఒకటి, అది యోగ్యమైన ప్రశ్ననే.. ఆయన ఎలా వుంటాడు? ఆయనను సంతోషపరచుటకు మనమేమి చేయాలి? మనము పరలోకము ఎలా చేరగలము? మంచి వ్యక్తిగా వుండి, ఎక్కువగా కష్టపడితే ఆయన మనలను అంగీకరిస్తాడా? ఆయన మన్ననలను పొందుటకు మతపరమైన కార్యకలాపాలు చేసినట్లయితే, ఆయన శపించుటకు బదులు నన్ను ఆశీర్వదిస్తాడా?

2. అదృష్టవశాత్తో జవాబు ఆశ్చర్యకరముగా సమాధానాన్నిస్తుంది. సువార్త అని చెప్పే బైబిల్ పదము యొక్క అక్షరార్థం "ఒక మంచివార్త" "శుభవార్త" మరియు నిజముగా ఆ వార్త మంచిదే!

### B. సృష్టి





1. మొదటిగా మనము ప్రారంభము నుండి మొదలుపెట్టాలి. ఆది 1:26లో దేవుడు మొదటి మానవుని సృష్టించినప్పుడు "దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" అని చెప్పెను,

తరువాత దేవుడు వారిని ఆశీర్వదించి, వారితో మాట్లాడుతూ, నడుస్తూ ఉండెను. వారు ఒక కుటుంబములాగే ఉండెను. ఆయన తన

నామములో లోకమును పాలించుటకు అధికారము అనుగ్రహించెను. అప్పుడు మరణం, శ్రమ లేదు, ఆ కొద్ది కాలములో జీవితము మంచిగా వుంది.

2. కాని జీవితం అలాగున ఎక్కువకాలం లేదు, సమస్తము అలా జరగడానికి ఏమి జరిగింది?

**C. పాపము**




1. అది మనలను రెండవ అంశమునకు తీసుకొచ్చింది : దేవుడు చెప్పిన దానికి మనము వ్యతిరేకముగా చేయుటకు ఎన్నుకున్నప్పుడు లోకము, పాపము, అగౌరవముతో కలుషితమైంది. దేవుని నుండి మనలను ద్రోహం (మోసం) వేరుపరిచి సమస్తమును మార్చివేసింది.

రోమా 3:23 "ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నాము" అని చెప్తుతుంది, మరియు యెషయా 59:2లో "మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను, గనుక ఆయన ఆలకింపకున్నాడు" అని చెపుతుంది. లోకములో మరణం ప్రవేశించింది. మనము లోకము మీద అధికారము కలిగియుండలేము. పాపము భయమును, అపరాధమును, అవమానమును, తెచ్చెను.

2. మన సొంత ప్రయత్నంతో ఆ మధ్య అగాధమును దాటుటకు మార్గంలేదు కాబట్టి చెడ్డవారమైయున్నాము. ఏమాత్రం అవకాశంలేకుండా ఎప్పటి నుండో పరిపూర్ణ ప్రపంచము మరియు దేవునితో కలుసుకొనుటకు మార్గాలు కనుగొంటున్నాము. మనము అక్కడకు చేరుటకు, మతము, ధనం, నీతి, తత్వము, విద్య ద్వారా మంచి ప్రజలుగా ఉండాలనుకుంటున్నాము, కాని ఆ మార్గాలేని పనిచేయడం లేదు. మనము క్షమాపణ పొందుటకు చాలినంత మంచివారము కాము. మనము దేవునితో సంబంధము పోగొట్టుకొని, మన గౌరవము తిరిగి పొందుకోలేకున్నాము, మన జీవితంను శ్రమఛాయలు మరియు మరణము యొక్క భయము కమ్ముకొనివుంది.

**D. మంచి వార్త – యేసుక్రీస్తు**

1. దేవునితో సమాధానమును కనుగొనే ఏకైక మార్గం యేసుక్రీస్తు ద్వారానే అని బైబిల్ చెప్తుతుంది. మనము మన సృష్టికర్తను చేరుకునే మార్గంలేక ఓడిపోయిన, చెడిపోయిన వారమైయున్నాము, మనము మన పాపముల వెల చెల్లించవలసిన అవసరమున్నది మరియు మరల శుద్ధిపరచ బడవలసినవారమై యున్నాము కనుక ఆయనతో ఉండుటకు స్వాగతించలేకపోయాము.




రోమా 5:8 చెప్పునదేమనగా "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను."

2. కాబట్టి ఇదే మంచివార్త– అంటే మనమింకను దేవునికి శత్రువులమైయుండగా యేసు మన పాపముల నుండి మనలను రక్షించుటకు వచ్చెను. అతడు మన గౌరవమును తిరిగి స్థాపించుటకు మన స్థానములో అవమానమును, వెక్కిరింప పాలాయెను. ఆయన సిలువ మీద మరణించి, మన అపరాధముకు వెల చెల్లించెను. ఆయన మరణం నుండి లేచెను కనుక భయము లేకుండా మరల దేవునితో మనము సంబంధము కలిగియుండవచ్చును, యోహాను 3:16లో "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవితము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అని చెపుతుంది.


**E. క్రీస్తులో విశ్వాసం**

1. అయితే ఈ అద్భుతమైన వార్తకు మన ప్రతి స్పందన ఏమిటి?

ఇది తప్పిపోయిన మనలను ఎంతో ముఖ్యమైన భాగమునకు తెస్తుంది. యోహాను 5:24లో యేసు చెప్పున దేమనగా "నామాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు, వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. "మరియు ఆయన ఇంకా చెప్పుచూ"...గొఱ్ఱెపిల్ల జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. (యోహాను 10:10), రోమా 5:1 "....మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము" అని చెప్తుతుంది.

2. అయితే ఈ వచనాలు చెప్పినట్లు నిత్యజీవము యొక్క నిశ్చయత మరియు దేవునితో సమృద్ధి జీవితమునకు సమాధానం కలిగియుండుట ఎలా?

మొదటిగా దేవా, నేను అసంపూర్ణుడిని అంటే నా అపరాధము, అవమానము భయము నుండి తప్పించుకోలేను, మరియు నన్ను నేను కాపాడుకోలేను, కానీ నేను నీకు సమర్పించుకుంటున్నానని యదార్థముగా ప్రార్థించుట.




తండ్రియైన దేవుని వలన అంగీకరించబడునట్లు యేసుక్రీస్తు, నా పాపమును మరియు మరణమును జయించుటకు నా కొరకు సిలువ మీద మరణించి, సమాధి నుండి లేపబడ్డాడని నమ్ముట వలన ఈ ఒప్పుకోలును చెపుతూ నేను వెంబడిస్తాను, తరువాత యేసుక్రీస్తును నా జీవితంలోనికి ఆహ్వానించి, ప్రభువుగాను నా రక్షకుడిగాను ఉండమని, ఆయన యిచ్చు నిత్యజీమునే ఉచిత బహుమానమును అంగీకరిస్తున్నాను. క్రీస్తునందు మాత్రమే విశ్వాసము వలన రక్షణ వస్తుంది.

3. ప్రార్థన ఇలా ఉంటుంది.
"ప్రియ యేసు నేను పాపినని నాకు తెలిసింది అయితే నాకు క్షమాపణ, అంగీకారము, నూతన జీవితము అవసరమని, నా మరణమును, అవమానమును, అపరాధమును నుండి తప్పించుటకు మీరు వెల చెల్లించారు. దేవా! కనుక మీరే నా జీవితమునకు ప్రభువుగా ఉండాలి, నేను మీయందు నమ్మికయుంచి, వెంబడిస్తాను, ఇది మొదలు నా సమస్థము నీదేనయ్యా. ఆమెన్!".

4. ఈ మాటలలో ఏ విధమైన కనికట్టులేదు, ఈ మాటలు వాటంతటి అవి నీకు మరియు దేవునికి మధ్య సరైన సంబంధమును కలుగజేయవుగాని, నీ హృదయమే ముఖ్యం. దీనిని 1సమూయేలు 16:7 వచనమును బట్టి మనము తెలుసుకోగలమని బైబిల్ చెప్పుతుంది.... "మనుష్యులు పైరూపము లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును".

5. మనము ఎంత చెడిపోయినామన్నది కాదు ఈ భాగమంతటిలో గొప్పది. వారి పాపముల నుండి ప్రతి ఒక్కరిని రక్షించుటకు యేసు శక్తివంతుడై యున్నాడు. "ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థనచేయు వాడెవడో వాడు రక్షింపబడును" అని రోమా 10:13 చెప్పుతుంది. అది అద్భుతమైన వార్త–మనము ఎంత చెడ్డ వారమైన పర్వలేదు యేసులో మనం సంపూర్ణ నమ్మికముంచగలిగితే భూమిమీద మన పాపములన్నిటిని ఆయన తుడిచివేయును, యేసే జీవితము యొక్క వంతెనైయున్నాడు.

## IV. రోమా రహదారి (సాంప్రదాయ పద్ధతి)

### A. దేవుడు సృష్టికర్త

1. దేవుని యొక్క సృష్టి క్రమము మరియు ఉద్దేశ్యములో మన దీనస్థితి అంగీకరిస్తూ, సమస్థము యొక్క సృష్టికర్తగా దేవున్ని మనము గుర్తించాలి.

"ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును జగదుత్పత్తి, మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటబడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్థుతులు, చెల్లింపనులేదు తమ వాదములయందు వ్యర్థులైరి." (రోమా 1:20–21)

### B. మనము పాపులము

1. మనము పాపులము, మనకు క్షమాపణ అవసరమని గ్రహించాలి దేవుని యొక్క నియమాల క్రింద ఏ ఒక్కరము యోగ్యులముకాము.
దేవుని యొక్క మహిమ, ఘనతకు బదులుగా మన మహిమను మన సొంత మార్గంలో వెదికి, మనము మోసపరచబడ్డాము.
"ఏ బేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23)
"ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము....." (రోమా 6:23)

### C. దేవుని యొక్క దానము

1. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు యొక్క మరణము ద్వారా మన పాపములకు క్షమాపణ దయచేసెను. ఆయన, తన కుటుంబములోనికి మనలను దత్తతగావించుట వలన మన అవమానం తొలగించెను. మనకు నిత్యజీవమును యిచ్చుటకు అంధకారమును, మరణమును ఆయన జయించెను.

"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8)

**D. పశ్చాత్తాపము మరియు విశ్వాసం**

1. భయం, అవమానం, అపరాధమును తొలగించుటకు మన సొంత ప్రయత్నముల నుండి తిరిగి మన పాపములను పశ్చాత్తాపడి, మన ఏకైక ప్రభువు, రక్షకుడిగా యేసుక్రీస్తునందు నమ్మికయుంచినట్లయితే మన నిత్యజీవము పొందగలము.

"…. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము" (రోమా 6:23)

2. యేసుక్రీస్తు ప్రభువని, దేవుడు ఆయనను మరణము నుండి లేపెనని హృదయమునందు విశ్వాసించి, ఒప్పుకొనిన యెడల నీవు రక్షింపబడుదువు.

"అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు, యేలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును". (రోమా 10:9–10)

"ఎందుకనగా – ప్రభువు నామమును బట్టి ప్రార్థనచేయు వాడెవడోవాడు రక్షింపబడును" (రోమా 10:13)

**E. సమాధానం మరియు సమర్థన (నీతి)**

1. క్రీస్తు కార్యము యొక్క ఫలితము, క్షమాపణ, సమాధానం మరియు దేవుని వలన అంగీకారమునైయున్నది. మన అపరాధము తొలగించబడింది, మన అవమానము కప్పబడింది, మరియు మన భయం అధిగమించబడింది.

"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము" (రోమా 5:1)

**F. రోమా రహదారికి నీవు సిద్ధమా?**

1. రోమా రహదారి నీకు మార్గం చూపుతుంది– దేవుని వరమైన రక్షణను అంగీకరించుటకు నీవు యిప్పుడు సిద్ధముగా వున్నావా? అలాగైనట్లయితే యేసుక్రీస్తు నీ కొరకు సిలువ మీద చేసిన దానిని నమ్మి, నీ పాపములకు పశ్చాత్తాపడి, మిగిలిన నీ జీవితమును ఆయనకు సమర్పించుకో అది ఆచారము కాదు, అయితే కేవలం అది నీ విశ్వాసం కొరకైన ప్రార్థనపూర్వకమైన సూచన:–

"తండ్రి, నేను నీ ధర్మమును మీరి నీ నమ్మికమును మోసపుచ్చి, నా సొంత మహిమ వెంబడించాను మరియు నా పాపములు నీ నుండి నన్ను వేరుపరచెను. కనుక నేను నిజముగా క్షమించమని కోరుకుంటూ, ఇప్పుడు నా పూర్వపు పాప, రోత, స్వార్థ పూరిత జీవితము నుండి మరల నీవైపుకు వస్తున్న దేవా! దయతో నన్ను క్షమించి, పాపమును చేయకుండా చేయుము, మీ ప్రియ కుమారుడైన యేసు క్రీస్తు నా పాపముల కొరకు మరణించి, తిరిగిలేచి, సజీవుడుగా ఉంటూ ఇప్పుడు నా ప్రార్థన వింటున్నాడని నమ్ముచున్నాను ఈ రోజునుండి యేసు క్రీస్తును నా జీవితమునకు అధిపతిగా, పాలకుడిగా, నా హృదయమును ఏలమని ఆహ్వానిస్తున్నాను, నన్ను మీ కుంటుబములోనికి చేర్చుకొని, నూతన పరచినందుకు కృతజ్ఞతలు దేవా! యేసు నామమున ప్రార్థిస్తున్నాను, ఆమెన్".

**V. కథాపూర్వక సువార్త సంభాషణ** (అనుబంధం 2లో చూడడం)

**VI. తరగతి అభ్యాసంలో మరియు హోమ్ వర్క్** (20 నిమిషాలు)

**A. మూడు గ్రూపులుగా విడిపోయి –ఒక సువార్తీకుడు, ఒక అవిశ్వాసి, ఒక పరిశీలకుడు.**

1. సువార్తీకుడు 5నిమిషాల సమయం తీసుకుని ప్రశ్నలు అడిగి, ఈ పాఠములోని సువార్త ప్రదర్శనలతో ఒక దానిని ఉపయోగించి సువార్తను ప్రకటించుట. ఇది అవిశ్వాసి, సువార్తీకుడి మధ్య సంభాషణలా ఉండాల అంతేగాని కేవలం ప్రసంగములాగా కాదు. తరువాత పరిశీలకుడు ఒక నిమిషం సమయం తీసుకుని సువార్తీకునికి అభిప్రాయాలను చెప్పవలెను అంటే రెండు విషయాలలో బాగా వున్నవి ఒక్క దానిని పరిశీలించుకుంటే సరిపోతుంది.

2. మరల భాగాలుగా విడిపోయి తిరిగి రెండుసార్లు చేయండి.

**B. ముఖ్య గమనిక**

1. ఈ సాధననే తరగతి ముగించిన తరువాత కూడా హోమ్ వర్క్‌లాగా కొనసాగించండి. విద్యార్థులు తరగతికి ముందు ప్రదర్శనలను కంఠస్తము చేయకపోతే సమయం హెచ్చించి కంఠస్తము చేయించి, తరువాత ప్రదర్శనలను సాధన చేయండి.

## VII. 3వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలు

1. ఒక సువార్త ప్రదర్శనను మనమెందుకు కంఠస్తము చేయాలి?
2. ఈ పాఠములో నూతన నిబంధన అంశాలైన సాధారణ అంశాలేమిటి?
3. యూదులకు ప్రకటించునప్పుడు అపొస్తలుల దృష్టి ఏమిటి?
4. అన్యజనులకు ప్రకటించునప్పుడు అపొస్తలుల దృష్టి ఏమిటి?
5. నాలుగు ఆత్మీయ చట్టాలేమిటి?
6. నాలుగు ఆత్మీయ చట్టాల యొక్క చిత్రపటము చెప్పునది ఏమిటి?
7. వంతెన యొక్క చుట్టుగీత ఏమిటి?
8. వంతెన యొక్క చిత్రపటము తెలియజేయునదేమిటి?
9. రోమా రహదారి యొక్క చుట్టుగీత ఏమిటి?

# 4. రకాలు, అడ్డంకులు మరియు సూచనలు

## I. వివిధ రకాలైన సువార్తీకరణలు

### A. ఆదివారపు ఆరాధన.

1. ఆరాధన యొక్క ప్రతి అంశములోను అనగా పాటలు, లేఖనాల పఠనము, ప్రార్థన, సాక్ష్యం, సంస్కారాలు, మరియు ప్రసంగాలన్నియు క్రీస్తును సూచిస్తున్నవి. అవిశ్వాసులకు సువార్తీకరణ మరియు విశ్వాసుల ఎదుగుదలకు ప్రతి ఉపన్యాసంలో క్రీస్తును సూచించునట్లు చూడవలెను. ప్రజలను మార్చుటకు పరిశుద్ధాత్ముడు ఆరాధన యొక్క అంశాలన్నింటిని ఉపయోగించును.

### B. సువార్తిక బైబిల్ అధ్యయనం

1. సువార్త యొక్క విపులీకరణ వివరణను వెదికేవారికి ఈ బైబిల్ అధ్యయనాలు శక్తివంతమైన మార్గాలు. ప్రజలు మాట్లాడుటకు సమయం యిచ్చి, ప్రశ్నలకు సమాధానాలు వాక్యంచేత సవాలు గావించబడి క్రీస్తు దగ్గరకు నడిపించుటకు పరిశీలకులకును లేక కుటుంబ సభ్యులకును జరిగించవచ్చును. కుటుంబ సభ్యులందరిని చేరుటకు ఇది ఉన్నతమైన మార్గం.

### C. స్నేహపూరిత సువార్తీకరణ

**<u>1. పెద్దలు</u> :** సువార్తీకరణ ఎక్కువగా పెద్దల మధ్య జరుగుతుంది. సువార్తీకులు అడిగే ప్రశ్నలకు పెద్దలు స్పందించగల్గుతారు. ఏ పరిస్థితులలోనైన పెద్దలు సువార్త యొక్క వాదనలను ఎదుర్కోగలరు. సంఘపు సమాజములోని వారికి మరియు సంఘము వెలుపల స్నేహితులకు సువార్తను పంచుకొనుటకు అనేక అవకాశాలున్నవి అవేవనగా పని స్థలములు, పొరుగువారు, సాధారణముగా ఆసక్తి చూపే ఏ స్థలమైన. విశ్వాసులైన వారికి అవిశ్వాసులైన స్నేహితులు నమ్మకముతో ఎక్కువగా ప్రతిస్పందిస్తారు.

**<u>2. యౌవ్వనస్తులు</u> :** యవ్వనస్తులు ఎదుర్కొనే సమస్యలకు సువార్త సమాధానం చూపినప్పుడు వారు సువార్తకు ప్రతిస్పందిస్తారు. యవ్వనస్తులు క్లిష్టపరిస్థితుల గుండా వెళ్ళుతున్న సమయాలలో సువార్తకు వారు ఎక్కువ సముకత చూపుతారు. యవ్వనస్తుల కూడికలు మరియు ఏకాంత సమయాలలో వారికి ఆలోచనలు చెప్పి క్రీస్తు దగ్గరకు నడిపించవచ్చును.

**<u>3. పిల్లలు</u> :** పిల్లలు, వారి కోరికలలో శ్రద్ధ కలిగి, దేవుడు వారి జీవితాలను మార్చుటకు సువార్తకు ఎక్కువ స్పందిస్తుంటారు. పిల్లలు ఎంతో ఫలభరితమని ఎరిగి కొన్ని సమయాలలో పరిచర్య దృక్పథము గల సంస్థలు  పిల్లలను బట్టి కుటుంబమంతటిని చేరుకొనుటకు ఉద్దేశిస్తారు.

### D. ప్రార్థన సువార్తీకరణ

1. ప్రార్థనను తిరస్కరించేవారు ఎక్కువగా ఉండరు. సంభాషణలో యితరుల యొక్క అవసరతలు సున్నితమైనవైన ఉత్తన్నమైనవైన వాటి కొరకు ప్రార్థించునట్లు అవకాశమునిస్తాయి. మీరు ప్రార్థించునప్పుడు ప్రభువు యొక్క ప్రార్థన ద్వారా వారి పక్షమున సువార్తను ప్రార్థించండి. ఇటువంటి సమయం ఆటంకం లేక వ్యతిరేకత లేకుండా సువార్తను పంచుకొనుటకు అనుమతి ఇచ్చినట్టు మరియు ఇది భవిష్యత్ సంభాషణలకు కూడా అవకాశం ఇచ్చినట్టే.

2. ఒక బలమైన క్రమబద్ధ సువార్తీకరణ రూపమేమనగా నివశించే ప్రాంతములోని రోగులను, గాయపడిన వారిని గడప గడపకు వెళ్ళి వారి కొరకు ప్రార్థించుట. ఈ ప్రార్థనలకు ఆత్మ జవాబు యివ్వగా సువార్త పంచుకొనుటకు అవకాశాలు వస్తాయి. ఈ రకమైన ప్రార్థనలు భవిష్యత్తులో వారి గృహములను దర్శించి పలుకరించుటకు అనుమతిస్తాయి.

### E. సంఘటన సువార్తీకరణ

**<u>1. క్రైస్తవ సభలు</u> :** విస్తృతమైన సువార్తీక ప్రయత్నాలన్ని పలుమార్లు ఫలభరితమౌతాయి. "సభలు తరువాత" ప్రతిస్పందన పిలుపునిచ్చే దాని మీద ఆధారపడుటకు బదులు క్రొత్త నిబంధనలలో అపొస్తలులు అన్వేషకులైన వారికి సువార్తను ఎక్కువ విఫలముగా వివరించునట్లు మనము వారిని అనుసరిస్తే సరిపోతుంది. అన్వేషకులను నేరుగా సువార్తీకరణ బైబిల్ అధ్యయనాలకు నడిపించుట మంచిది.

**<u>2. గ్రామాలలో ప్రసంగించుట</u> :** గ్రామ కేంద్రాలలో పాటలు పాడడం వలన ప్రజలు కూడినప్పుడు, సువార్త ప్రకటించవచ్చును. ఇలా చేయడం వలన ఆ చిన్న గుంపులో వచ్చే ప్రశ్నలకు సమాధానాలిచ్చి, ప్రకటించు అవకాశం ఎక్కువగా ఉంటుంది. వెంబడించాలనుకునే వారికి క్రొత్తనిబంధన గ్రంథము (బైబిల్) ఇవ్వవచ్చును.

**3. యేసు చలన చిత్రం :** క్రీస్తును గురించి తక్కువగా తెలిసిన ప్రజలకు ఇది శక్తివంతమైన పరికరముగా ఉంటుంది. ఈ చిత్రమును గ్రామాలలో ఖాళీ ప్రదేశాలలో, సంఘములలో, గృహాలలో కూడా చూపించవచ్చును. సువార్తను వారికి ఎక్కువగా వివరించుటకు కూడిక ముగించిన తరువాత క్రొత్తనిబంధన గ్రంథము (బైబిల్) ఇవ్వవచ్చును.

యేసు చలన చిత్రం www.jesusfilm.org అనే వెబ్‌సైట్ దొరుకుతుంది.

**4. మాధ్యమము :** కరప్రత్రికలు, రేడియో, టి.వి, ఎక్కువగా ప్రజలు కూడిన స్థలములో ప్రదర్శనల ద్వారా కూడా సువార్తీకరణ చేయవచ్చును. సువార్త అందని స్థలాలకు వీటి ద్వారా చేరుకోవచ్చును.

**F. సువార్తీకరణ ప్రణాళిక :**

1. వృత్తి సంబంధిత ప్రణాళికలు : దయ పరిచర్యలతో పాటు సువార్త పంచుకొనే అవకాశం కూడా వుంటుంది, అది మనకు తెలియకుండానే సేవ సంస్కృతిని ముందుకు తీసుకెళ్తుంది. కుట్టు మిషన్ శిక్షణలలో స్త్రీలు ఒక మాదిరి కరమైన జీవితము జీవించునట్లు తెలియజేయవచ్చును. మరొక విధంగా వాణిజ్యము కార్యములను ప్రారంభించుటకు అవకాశం వుంటుంది.

2. మురికివాడల బడలు : ప్రపంచములో పేద ప్రజల పిల్లల విద్య కొరకు అవకాశాలు ఎంతగానో ఉంటాయి. సంఘం, విద్యను, అక్షరాస్యతను, కుటుంబాల చేతన్యమును నమ్ముతుంది. ఈ విద్యా సేవలను పేద పిల్లల చైతన్యమే కాకుండా కుటుంబం మొత్తము సహాయపడుటకు అవకాశం వుంటుంది.

3. పెద్దల అక్షరాస్యత : అనేక దేశాలలో అక్షరాస్యత శాతం పురుషులు 75% మరియు స్త్రీలు 60% కన్న తక్కువగానే వుంది. అక్షరాస్యత మరియు పేదరికము ఒకదానికొకటి సంబంధం కలిగియుంటాయి. కనుక ప్రతి దేశము అక్షరాస్యత కార్యక్రమం అవసరమైయున్నవి. అక్షరాస్యత కార్యక్రమాలు చెప్పుటట్లు అనేది అనేక క్రొత్త ప్రజలను కలుసుకొని, వారిని చైతన్యవంతులను చేయుటకు అవకాశం కల్పించునట్లు అవుతుంది.

4. (ముఖ్య గమనిక : క్రీస్తును పంచుకొనుటకు సేవను చేయమని చెప్పడం లేదు. క్రీస్తు యొక్క ప్రేమ మన సహోదరుని ప్రేమించుటకు బలవంతము చేస్తుంది. మరియు వారు సువార్తను నమ్మిన, నమ్మికపోయిన వారికి సహాయం చేయవలెను.)

## II. ఆటంకములను అధిగమించుట

### A. ప్రార్థన కొరవడుట

1. సువార్తీకరణలో ప్రాథమికమైన ఆటంకము ప్రార్థన కొరవడడమే. పరిచర్యలో విజయవంతమైన అనుభూతిని పొందుటకు నైపుణ్యత మీద ఆధారపడాలనే (శోధన) ప్రేరణ ఎక్కువగా ఉంటుంది. అయితే దేవుడు ఎన్నుకున్నది ప్రార్థన, వాక్యము వలన రక్షణ జరిగించుటకు అని అర్థము చేసుకోవాలి. రెండు అవసరమే, తక్కువ ప్రార్థన వలన కొద్ది జాలి(దయ), కొద్ధిమందిని చేరగలుగుతారు.

### B. వ్యక్తిగత సువార్తీకరణలోని భయం వివిధ రూపాలు తీసుకుంటుంది.

**1. హింసనే భయం :** వ్యక్తిగత సువార్తీకరణలో ధైర్యవంతులైన వారు కూడా ఎదుర్కొనే సాధారణమైన భయముంది. కొన్ని పరిస్థితులలో విరుద్ధ భావం ఆశించినప్పటికి అటువంటి సమయాలలో అర్థముచేసుకోలేని ప్రజలను కలవడం క్రొత్త విషయమేమి కాదు. వ్యక్తిగత సువార్తీకరణ విషయంనకు వచ్చేసరికి ఇందులో ఏ ఒక్కరికి భద్రత ఉండదు. పరిణామాలకు అవకాశం ఉందని హెచ్చరికైనప్పుడు సువార్త చెపుతూ గ్రుడ్డిగా ముందుకెళ్ళకూడదు. ఏమైనప్పటికి ఆటంకపరిచే ప్రజలతో మాట్లాడుటకు బహిరంగముగా కలువడం కంటే వ్యక్తిగతంగా కలవడం మంచిదని వెనుదిరగడం మంచిది.

**2. హేళన లేక తిరస్కరిస్తారనే భయం :** క్రైస్తవులు తక్కువగా ఉన్న ప్రదేశాలలో సర్వ సాధారణంగా ఈ హేళన ఉంటుంది. వారి దృష్టి అంతయు క్రైస్తవులు మరియు సంఘాలే కనుక హేళన చేసేవారు మీ భావాలను గాయపరుస్తుంటారు. అయితే కృప, ప్రేమతో స్పందించుట వలన కొన్ని సమయాలు క్రీస్తు ప్రేమ గురించి మాట్లాడుటకు ద్వారము తీయబడుతుంది.

**3. విఫలతనే భయం :** క్రైస్తవులకు ఎక్కడైనా సాధారణంగా ఈ భయం ఉంటుంది. మనము చెప్పాలనుకున్నది చెప్పలేమని, వారిని అడిగిన వాటికి సరిగ్గా జవాబు యివ్వలేమనే భయం. దీని వలన ప్రజలు సౌవార్తీకరణ చేయుటకు సంకోచిస్తారు. ఎక్కువ మంది కూడిన స్థలముగాని లేక వ్యక్తిగతముగా గాని సువార్తను పంచుకున్నప్పుడు విఫలతే ఉండదు, అదే మంచివార్త. సువార్తీకరణ అంటే ఎప్పుడూ ఎవరో ఒకరు క్రీస్తులోని విశ్వాసంలోనికి వచ్చుట చూడటం కాదు. అయితే సువార్త సందేశమును పంచుకొని, ఆ వ్యక్తిని స్పందించమని అడగడమే. ఆ వ్యక్తి స్పందిస్తే దేవునికి స్తోత్రం! వారు స్పందించక పోయినట్లయితే, మరొక అవిశ్వాసికి మంచివార్త చెప్పే అవకాశం ఉంటుంది.

**ప్రార్థన అభ్యాసము :** ఇద్దరు, ముగ్గురుగా గుంపులుగా కూడినప్పుడు సువార్తను పంచుకొనుటలో గల భయమును ఒకరితో ఒకరు ఒప్పుకొని తరువాత ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి.

**C. అతి నిశ్చయత భయంకు వ్యతిరేకంగా ఉంది.**

**1. గర్వం:** మనకున్న విజయం, చదువును బట్టి గర్వించి, క్రీస్తు కొరకు జయించే వ్యక్తి మనతో పోల్చుకుంటే అతనిని తక్కువ వాడని భావిస్తుంటాము. మన గర్వం వలన క్రైస్తవ్యం సత్యమని తెలిసినప్పటికి అవిశ్వాసం తప్పుగా ఉంటుంది. మనతో మాట్లాడే వ్యక్తి మన గర్వమునకు మూలమైనదంతయు గమనించుట వలన విశ్వాసమునకు మనమే అడ్డుగా ఉంటాము.

**2. అనుభవం:** మనకు అనేక సంవత్సరాల అనుభవం ఉండడం వలన సువార్తీకరణ చేసే ప్రయత్నంలో అతి నిశ్చంతగా భావిస్తాము. ప్రతివ్యక్తి భిన్నమైన వాడని, ప్రతిసంభాషణలో మన నైపుణ్యం, వ్యక్తిత్వం కాదు పరిశుద్ధాత్మయే పనిచేస్తాడని పలుమార్లు మారిపోతుంటాము. (జెకర్యా 4:6, 1కొరింథీ 2:3-5).

**3. వేధాంత జ్ఞానం:** సువార్తీకరణలో జ్ఞానం, తర్ఫీదు లేకుంటే బలహీనమైన పని చేస్తాము అలాగే జ్ఞానం, తర్ఫీదుతో సువార్తీకరణ కూడా బలహీనమైన పనిగానే ఉంటుంది. ఎందుకనగా గర్వం వలన సువార్తీకరణ వాదనకు దారితీసి చెడిపోతుంది. ఇది విరుద్ధమైనదిగా భావించి పరిశుద్ధాత్మ మీద ఆధారపడుటకు బదులుగా యవ్వనస్తులు, మరియు పరిపక్వతలేని వేదాంత విద్యార్థులు వారి జ్ఞానం మీద ఆధారపడుట వలన అపాయం ఉంటుంది.

**D. చాలినంత సిద్ధపాటు లేకుండుట**

1. సువార్తీకరణకు సిద్ధపాటు చాలా ప్రాముఖ్యమైనది. మనము విశ్వాసమును పంచుకొనుటకు సమయమందును, అసమయమందును సిద్ధపడి వుండాలి. కాబట్టి వ్యక్తిగత సువార్తీకరణకు రక్షణకు సంబంధించిన బైబిల్ భాగాలు బాగా ఎరిగియుండి, ప్రార్థనలో ఆత్మీయ సిద్ధపాటు చాలాముఖ్యం కనుక మనము సిద్ధపడి ఉండాలి.

**E. తీర్పరియై ఉండడం**

1. దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, ఆయన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తును పాపులను రక్షించుటకు పంపెననేది మంచివార్త. క్రీస్తు నీతిమంతుల కొరకు కాదుగాని భక్తిహీనుల కొరకు మరణించెను. (రోమా 4:5). కృప వలననే రక్షణ. క్రీస్తు కొరకు వ్యక్తులను సంపాదించే ప్రయత్నంలో ఆ వ్యక్తి పై ప్రేమ కోల్పోయి సులువుగా తీర్పరులవుతుంటాము. యేసుక్రీస్తు తనకుతాను అనగారిన వారిని, పాపపు అలవాట్లు గలవారిని స్నేహితులుగా చేసుకునట్లు, అదే మాదిరిని గుర్తుంచుకుని మనము వెంబడించాలి. నీవు సువార్త పంచుకున్న వ్యక్తి స్పందించనప్పుడు తీర్పు తీర్చుటకు ప్రయత్నించకు. ఎందుకంటే అనేకమంది ఈ పద్ధతినే అనుసరిస్తారు.

**F. ఎక్కువగాను లేక తక్కువగాను ఆశించడం**

1. నీవు బాగా సిద్ధపడినప్పటికి, సువార్తీకరణ సులువని ఆశించవద్దు, ఎందుకంటే ఫలము తక్కువగా ఉన్నప్పుడు నీవు నిరాశపడతావు.
2. వినరనే ఆలోచన మరియు చెప్పలేమనే క్లిష్టపరిస్థితులు ఆశించకండి. ఏమి ఆశించనట్లయితే సాధించేది ఏమి ఉండదు మరియు వట్టి చేతులతో రావలసి ఉంటుంది. మనము విశ్వాసము, నమ్మకం, విధేయతతో పరిచర్య చేస్తే దేవుడు మన ద్వారా కార్యము చేస్తాడు.

**G. ఆగ్రహము తెచ్చుకొనుట**

1. మనము సువార్త పంచుకొనుటకు ప్రయత్నించు ప్రజల యొక్క హేళన మాటల ద్వారా మనము కోపము, ఆగ్రహము, అసహ్యము రేపుటకు సాతానుడు ఇలాంటి తంత్రముల ద్వారా ప్రయత్నిస్తాడు. క్రీస్తు తనకుతాను మాదిరిగా ఉండినట్లు సహనం కలిగియుండండి. మీరు పంచుకొనుటకు ప్రయత్నించు మంచివార్త భంగం కలుగకుండునట్లు వారితో ఏమి చెప్పవద్దు, తద్వారా మీ సాత్వికత కారణంగా తరువాత ఆ వ్యక్తి స్పందించవచ్చును.

**H. బోధ (సిద్ధాంతము) ప్రకటించుటకు ప్రయత్నించుట**

1. సువార్తీకరణ అంటే బోధ (సిద్ధాంతము) తెలియపరుచుటే, ఎందుకంటే అది క్రీస్తు యొక్క కార్యము మరియు వ్యక్తిపై దృష్టి నిలుపుతుంది కాబట్టి, అయితే సిద్ధాంతపరమైన విషయాలు తప్పుదారి మళ్ళిస్తాయి కనుక వాటిని దూరపరచండి, ఎన్నిక, ముందుగా నిర్ణయించడం, కన్యక జన్మ మరియు ఇలాంటి అనేకములు చర్చించుట మానండి. త్రిత్వమును చర్చించుట మంచిదే కాని అది కొన్నిసార్లు గందరగోళమునకు దారి తీస్తుందనుకుంటే విడిచిపెట్టండి. అయితే యేసుక్రీస్తు యొక్క సువార్తను పంచుకొనుటకు నిలకడగా ఉండండి. మీరు ఈ చర్చను విడిచిపెట్ట లేనట్లయితే ఏకాంతముగా యోహాను సువార్తను అధ్యయనం చేయండి.

**III. సహాయక సూచనలు**

**1. ఖండించవద్దు లేక విగ్రహాలను శపించవద్దు:** ఇది చేసే ప్రజలు కోపపడి, వాదిస్తారు. అపొస్తలుల 17వ అధ్యాయంలో ఏథెన్సు వారు భక్తిగలవారని మెచ్చుకుంటూ సృష్టికర్త దేవున్ని మరియు తన పునరుత్థాన కుమారుడైన యేసును గురించి మాట్లాడడం వలన అవకాశం ఇవ్వబడింది.

**2. మర్యాదగా ఉండండి:** సాంస్కృతిక పద్ధతులను వెంబడించండి, గౌరవంగా ఉంటుంది. ప్రజలను బట్టి మర్యాద ఇవ్వండి. వందనాలు, దయతో, అయ్యా, అమ్మాగారు లేక కొన్ని సందర్భాలలో అమ్మా-తండ్రి, సహోదరా, సహోదరి, అంకుల్, ఆంటీ, సంస్కృతిని బట్టి పదాలు ఉపయోగించండి.

**3. సున్నితంగా ఉండండి :** ప్రత్యేకించి సాంప్రదాయకంగా సున్నితంగా ఉండుట. శరీరదారి విషయం గుర్తించుకోండి యేసు ఈ లోకమునకు వచ్చి మనలో ఒక్కడైనాడు. 1కొరింథీ 9:19-23లో పౌలు సంస్కృతి భానీసత్వం నుండి సువార్త తనని విడుదల చేసిందని చెపుతున్నాడు, గాని ఇతర ప్రజలు స్వేచ్ఛ చేయబడలేదని అతడు గమనించాడు.

అతడు సువార్త ప్రకటించే వారి యొక్క సంస్కృతిని మనసులో ఉంచుకొని మాట్లాడుతున్నాడు. ఉదాహరణకు కూరగాయలు తినే వ్యక్తికి సువార్త చెప్తున్నట్లయితే కూరగాయలు తినే వ్యక్తిలాగ మాట్లాడితే మంచిది, అతడు భాదపడడు. నీ గమ్యం క్రీస్తు. అతడు మాంసం తినని, తినకపోని, అది అంత విషయంకాదు.

**4. తెలివిగా ఉండడం :** పావురం వలె నిష్కపటులై పాామువలె వివేకముకలిగి యుండుడి. ఎక్కడ, ఎప్పుడు చెపుతున్నారో జాగ్రత్త వహించండి. మీరు మాట్లాడుతుండగా చెవులు, కళ్ళు వివేచించునట్లు చూచుకోండి. ఉదాహరణకు మసీదు, దేవాలయం ప్రక్కన నిలబడి సువార్తను ప్రకటించవద్దు. అది తగిన స్థలముకాదు ఎందుకంటే ప్రజలు మీరు వారిని నిందిస్తారని భావిస్తారు.

**B. సిద్ధముగా ఉండండి.**

**1. సిద్ధపాటు :** ప్రార్థన మరియు బైబిల్ జ్ఞానం. సువార్త ప్రదర్శనను కంఠస్త చేయండి. సువార్త సందేశము తెలుపు లేఖన భాగాలను బాగా తెలుసుకుని ఉండండి. బైబిల్‌గాని, క్రొత్తనిబంధన గాని మీతో తీసుకుని వెళ్ళండి. బైబిల్‌ను త్వరగా తీయునట్లు గుర్తులు పెట్టుకొని ఉంచండి. ప్రతి ఒక్కరితో సాధన చేయండి.

**2. వ్యక్తి గురించి తెలుసుకోండి :** సువార్త పంచుకోబోయే వాని గురించి తెలుసుకోండి. వారు ఆసక్తిగా ఉన్నారా? మీతో సమయం గడుపుటకు అవకాశం ఉందా? వారిని చేరుకొనుటకు నీకు గల నేపథ్యము, ఆసక్తులు, సాధారణ విషయాలు ఏమిటి?

**3. మీరున్న పరిస్థితులను తెలుసుకొనుట :** సువార్తీకరణకు మతపరమైన స్థలములను విడిచిపెట్టడం తెలివైన పని, అయితే అవకాశం వస్తే జాగ్రత్తగా ముందుకెళ్ళడం మంచిది.

**C. బైబిల్‌ను ఉపయోగించుట**

1. దేవుని వాక్యం శక్తిగలది. ఆ వ్యక్తి చదవగల్గినట్లయితే నేరుగా సరిగ్గా వాటిని ప్రస్తావించండి. రక్షణ, వాక్యం ద్వారా ఆత్మ నుండి వస్తుంది. పరిశుద్ధాత్మ వారి హృదయమును తెరచినప్పుడు దేవుని వాక్యపు సత్యమును వారు చూచి పశ్చాత్తాపములో ఆయన వైపుకు తిరుగుతారు (1పేతురు 1:23) యోహాను లేక మార్కు సువార్తను సౌవార్తీకరణ బైబిల్ అధ్యనంలోనికి అన్వేషించువారు ఈ సత్యము పొందుటకు మంచి కారణమౌతుంది.

**D. వ్యక్తిగత సాక్ష్యమును ఉపయోగించుట**

1. సువార్త సత్య గృహములోనికి ప్రజలను తీసుకొచ్చుటకు వ్యక్తిగత సాక్ష్యం మఖ్యమైనది. అది శక్తివంతమైనది ఎందుకంటే దేవుడు మీకు ఏమి చేశాడో చెపుతూ వారికి కూడా చేస్తాడని చెప్పడం. అపొస్తలుల కార్యముల గ్రంథములో పౌలు మూడుసార్లు తన సాక్ష్యం చెప్తాడు- అది దేవుడు తన జీవితంలో చూపిన కృపా సందేశమును తెలుపుతున్నాడు. దేవుని కృపను, మంచితనము మీద దృష్టినిలిపి మీ సొంత రక్షణను పంచుకొనుటకు సిద్ధపడి వుండండి.

**E. అనంతర పరిక్షకు సిద్ధపడుట**

1. మీకు స్పందించిన వారిని మరల కలుసుకొనుటకు, ఫోన్ నంబరు, పేరును నమోదు చేసుకొనుటకు నోట్స్‌ను తీసుకొని వెళ్ళుట. అవకాశముంటే తగినవారికి ఒక క్రొత్తనిబంధన గాని, కరపత్రిక గాని, సంఘ మాసపత్రిక గాని, సంఘ చిరునామ గాని, మీ ఫోన్ నంబర్‌గాని ఇవ్వండి.

## IV. వేదాంతపరమైన జ్ఞాపికలు

**A. మొదటిగా, దేవుడు ప్రజల పాపులకు సంబంధము లేకుండా అందరిని ప్రేమిస్తున్నాడు.**

1. ఇది సాధారణ కృప - దేవుడు ప్రజలందరికి, మంచివారికి, చెడ్డవారికి వర్షము దయచేస్తున్నాడు. (మత్తయి 5:44-48, లూకా 6:27,28, అపొ 14:17) దేవుడు నీతిమంతులను కాదు భక్తిహీనులనే రక్షించును, పాపపు అలవాట్లు గల వారిని చేరుకోవాలని సువార్తీకరణలో చెప్పుకున్నాము. మన పని వారిని అలా వదిలిపెట్టడం కాదుగాని, క్రీస్తులో వారు నిరీక్షణ నిలుపునట్లు చేయుట. పశ్చాత్తాపమనేది దేవుని కృపా ఫలితం.

**B. రెండవది, ఎవరు రక్షింపబడేది మనకు తెలియదు– దేవునికి మాత్రమే తెలుసు**

1. పౌలు వ్యతిరేకత వలన కొరింథిని విడిచిపెటతామనుకున్నాడు గాని ప్రభువు ఈ పట్టణములోనే ఉండు ఇక్కడ రక్షింపబడవలసిన వారు అనేకులున్నారని చెప్పెను. (అపొ 18:9–11). కొన్ని సమయాలలో ఎక్కువగా పాపముచేత బంధింపబడిన వారు రక్షింపబడతారు, అలాగే కొన్ని సమయాలలో తక్కువ పాపము చేత బంధింపబడిన వారు తప్పించుకోకుండా వెళ్తారు (ధనికుడైన యవ్వన అధికారి లాగా) మారుమనస్సు అనేది దేవుని పని, మనకు తెలియదు ఎవరు ఎన్నుకోబడ్డారో కాని, విశ్వాసమునకు ఆ ప్రజలను తీసుకొని వచ్చుట వలన ఆయన సువార్తీకరణలో మనతో తన మహిమను పంచుకుంటాడు. దేవుడు రక్షిస్తాడు కాబట్టి మనం ఎటువంటి భయం మరియు వత్తిడి లేకుండా సువార్తను గొప్ప నిశ్చయతతో పంచుకోవచ్చును.

**C. మూడవది దుష్టులు మరణించుట వలన దేవుడు సంతోషించడు.**

1. పశ్చాత్తాపములో ఆయన సంతోషిస్తాడు కనుక సాధ్యమైనంత వరకు అందరికి సువార్తను పంచాలి. (యెహెజ్కేలు 18:23, 33:11, 2పేతురు 3:9)

**V. 4వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలు**

1. ఆదివారపు ఆరాధన కార్యక్రమములో అనేకమంది మారుమనస్సు పొందుతారు ఎందుకు?
2. సువార్త పంచుకొనుటకు స్నేహపూర్వక సువార్తీకరణ ఫలభరితమైనది ఎందుకు?
3. సువార్తను పంచుకొనుటకు ప్రార్థన పూర్వక సువార్తీకరణ ప్రభావంతమైన మార్గం ఎందుకు?
4. ఫలభరితమైన సువర్తీకరణకు ప్రధానమైన ఆటంకమేమిటి?
5. సువార్తను పంచుకొనుటకు ప్రజలు భయపడే కారణాలేమిటి?
6. సువార్తకు తీర్పరి రూపము ఎలా అడ్డంకుగా ఉంటుంది?
7. అవిశ్వాసులకు అనవసరమైన వాదనను మనము ఎలా తొలగించవచ్చును?
8. సువార్తను పంచుకొనుటలో సిద్ధపడివుండుటకు కీలకమైనవి ఏమిటి?
9. సువార్తను పంచుకొనుటలో వ్యక్తిగతమైన సాక్ష్యం ఒక శక్తివంతమైన మార్గం ఎందుకు?
10. దేవుడే ప్రజలను రక్షిస్తాడని తెలుసుకొనుట అనేది మనకు ఎలా ప్రోత్సాహమిస్తుంది?

# 5. ప్రార్థన మరియు సువార్తీకరణ

## I. సువార్తీకరణలో ప్రార్థన యొక్క అవశ్యగత

### A. ప్రార్థన త్రిభుజాకార నిర్వచనం

1. ప్రార్థన ఒక త్రిభుజాకారం అనగా అన్వేషకులు, విశ్వాసులు మరియు యేసు మధ్య ఒక ఆత్మీయ స్నేహమే సువార్తీకరణలో ప్రార్థనైయుంది. క్రీస్తుతో మన స్నేహం రాజ్యము యొక్క పరిచర్య పనికి ప్రార్థనలో పరిశుద్ధాత్మచేత రూపొందించ బడుతున్నాము. అన్వేషకుల కొరకు యేసు నామములో మనము ప్రార్థించగా యేసు యొక్క విజ్ఞాపనను హత్తుకుంటున్నాము. అన్వేషకులను యేసుకు కలిపే స్నేహితులమైయున్నాము.

2. సువార్త యొక్క వెలుగును చూచునట్లు వారి కళ్ళు తెరువబడి (2కొరింథీ 4:4), సత్యమును అర్థము చేసుకొనునట్లు వారి చెవులు తెరువమని (మత్తయి 13:19), రక్షింపబడని వారిని ప్రభువు దగ్గరకు నడిపించమని (యోహాను 6:14) అడుగుతూ ప్రార్థించడమే, సౌవార్తీకరణలో ప్రార్థనయైయున్నది.

3. అవిశ్వాసుల యొక్క ఆత్మీయ బాగు కొరకు జాలి కలిగి యుండునట్లు, సువార్తను పంచుకొనునట్లు సానుకూలతను, అలాగే ఆయనే అవకాశపు ద్వారము తెరుచునట్లు మన కొరకు కూడా ప్రార్థించవలెను. సువార్తీక ప్రార్థనలో ప్రజల గురించి దేవునికి చెప్పుట తరువాత దేవుని గురించి ప్రజలతో మాట్లాడుటే..

### B. ఆత్మీయ పోరాటము.

"మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలదైయున్నవి" (2కొరింథీ 10:4).

1. సువార్తీకరణ అనగా? వాణిజ్యం మరియు ఆర్థికం లేక న్యాయవ్యవస్థ మరియు రాజకీయం లేక సాంస్కృతిక బలము మరియు శక్తి యొక్క పోరాటము కాదు, గాని సువార్తీకరణ పరలోక స్థలములలో బలమైనది, అయితే ఈ లోకములోని బలహీనులు ప్రార్థన పరిశుద్ధుల సమూహము చేత గెలిచే ప్రార్థనా పోరాటమై యుంది. ప్రసంగించుట, ప్రార్థన యొక్క బుద్ధిహీనత ద్వారా రాజ్యం వృద్ధి చెందుతుంది. మనము అడుగకముందే దేవునికి మన అవసరత తెలుసు, ప్రార్థించిన, ప్రార్థించకపోయిన ఆయన తన చిత్తము జరిగిస్తాడు కాబట్టి ప్రార్థన బుద్ధిహీనమైనది. మనము పరిచర్య, జీవితము కొరకు దేవుని మీద ఆధారపడినప్పుడు తన మహిమను ఎక్కువగా బయలుపరుస్తాడు. మన సందేశం, శక్తి, ప్రతిష్ట, స్థానము గురించి కాదుగాని శ్రమల ద్వారా తన మహిమను పంచుకున్న ఒక శపింపబడిన సిలువ వేయబడిన రక్షకునిది కాబట్టి ప్రసంగము బుద్ధిహీనమైనది.

2. ప్రార్థన లేని సువార్తీకరణ ఫలములేనిదిగా ఉంటుంది ఎందుకంటే మన ప్రాథమికమైన ఆయుధం ప్రార్థనే (ఎఫెస్సి 6:10-20). ప్రార్థన లేకుండా కోత కోసే కన్నులుండవు (మత్తయి 9:38), హృదయాల మార్పిడి చూడము, అంధకారమైన కన్నులు తెరువబడుట చూడము (2కొరింథీ 4:4), సువార్త చెప్పుట మరియు ప్రసంగించుటలో ధైర్యముగల అనుభవం ఉండదు, దైవికమైన అవకాశాలు చూడము, సువార్తీకరణ గురించి నిరుత్సాహంగా ఉంటాము. మరియు ప్రార్థించు స్నేహితులు అవకాశములను పోగొట్టుకుంటాము.

## II. విజ్ఞాపన

**విజ్ఞాపన నిర్వచనము :** మరొకరి పక్షమున కలుగజేసుకుని కార్యం చేయుట. మరొక వ్యక్తి పక్షమున ప్రార్థన చేయడం.

### A. ప్రార్థించు స్నేహితులు

"మరియు ఆయన వారితో ఇట్లనెను- మీలో ఎవనికైన ఒక స్నేహితుడుండగా అతడు అర్థరాత్రివేళ ఆ స్నేహితుని యొద్దకు వెళ్లి- స్నేహితుడా, నాకు మూడు రొట్టెలు బదులిమ్ము. నా స్నేహితుడు ప్రయాణము చేయుచు మార్గములో నాయొద్దకు వచ్చియున్నాడు. అతనికి పెట్టుటకు నా యొద్ద ఏమియు లేదని అతనితో చెప్పిన యెడల అతడు లోపలనే యుండి-నన్ను తొందరపెట్టవద్దు, తలుపు వేసియున్నది. నా చిన్న పిల్లలు నాతో కూడ పండుకొనియున్నారు, నేను లేచి ఇయ్యలేనని చెప్పునా? అతడు తన స్నేహితుడైనందున లేచి ఇయ్యకపోయినను, అతడు సిగ్గుమాలి మాటి మాటికి అడుగుట వలననైనను లేచి అతనికి కావలసినవన్నియు ఇచ్చును అని మీతో చెప్పుచున్నాను" (లూకా 11:5-8).

1. ఇది ప్రార్థన గురించిన ఉపమానం. యేసు ముగ్గురు స్నేహితులను వివరించాడు– అవసరతలో ఉన్న ఆకలి స్నేహితుడు, రొట్టెతో పడక మీద ఉన్న స్నేహితుడు, ఈ ఇద్దరు తెలిసిన మధ్యలో స్నేహితుడు. సిగ్గుమాలిన స్నేహితుడు ఒక అవసరత తీర్చుటకు మిగిలిన ఇద్దరి స్నేహితులను కలుపుతున్నాడు. ఒక స్నేహితుడు రొట్టె అవసరము, మరొక స్నేహితుని దగ్గర రొట్టె వుంది. (అమర్యాదస్తుడై) సిగ్గుమాలిన స్నేహితుడు వారి మధ్యవుండి ప్రార్థిస్తున్నాడు.

2. ఒక మంచి సామాజిక సంప్రదాయం కొరకు గౌరవం లేని ధైర్యం (సిగ్గుమాలినదైంది) అమర్యాదవుతుంది. అతనికి రొట్టెను పెట్టుటకు మధ్య రాత్రిలో ఒక స్నేహితుని లేపడం చెడ్డ అలవాటే, అమర్యాదస్తుడైన స్నేహితుడు తన అతిథికి రొట్టె నిచ్చుటకు గౌరవం పోగొట్టుకుని, సాంప్రదాయాలను మీరుటకు ఇష్టపడుతున్నాడు.

3. ప్రతి ఉపమానంలోను దగ్గరదాపుగా ఒక "క్రీస్తు చిత్రం" వుంటుంది. విశ్వాసము యొక్క స్పందన కోరుతూ ఉపమానాలు యేసును గురించినవై యున్నవి. ఈ ఉపమానంలో స్నేహితులలో క్రీస్తు ఎవరు? అవసరతలో ఉన్నవాడా, రొట్టె కలిగియున్నవాడా లేక సిగ్గుమాలిన వాడా (అమర్యాదస్తుడా). మొదటిగా ప్రజలు రొట్టె ఉన్న స్నేహితులు అంటారు ఎందుకంటే మనము దేవున్ని అనుదిన ఆహారము అడుగుతాము కాబట్టి. అయితే అలా చెబితే విషయం మారినట్టే. ఇది ప్రార్థన ఉపమానం, యేసు తన స్నేహితులకు దయచేయుటకు సామాజిక సాంప్రదాయమును విరుగగొట్టె అమర్యాదస్తుడైన స్నేహితుడు. ఈ ఉపమానంలో యేసు మనలను సంప్రాదాయాలను విరుగగొట్టునట్లు వెంబడించమని ఆహ్వానిస్తున్నాడు– ఒక అమర్యాదస్తుడైన స్నేహితులు యితర స్నేహితుల యొక్క అవసరతల కొరకు ప్రార్థనలో విజ్ఞాపన చేస్తాడు.

4. దేవుడు స్పందించేంత వరకు తట్టుటకు, వెదకుటకు, అడుగుటకు, యేసు నామములో పట్టుదలతో ప్రార్థించుటకు, మన స్నేహితుల అవసరతతో, ప్రభువు ప్రార్థన కొరకు ప్రార్థించుటకు, మన స్నేహితులకు పరిశుద్ధాత్మను ఇవ్వమని దేవుని అడుగుటకు ఇది ధైర్యముగల విశ్వాసమునకు ఆహ్వానం.

5. సువార్తీకరణ అమర్యాదైనది. రాజకీయాలు లేక మతము గురించి మాట్లాడుటకు అది చెడ్డ రూపము, గాని నిత్య మరణం, అనుమానం, నిరాశ నుండి ప్రజలను రక్షించుటకు సంప్రదాయాలను విరుగగొట్టే (విధ్వంసకంచేసే) అమార్యాదగల (సిగ్గుమాలిన) స్నేహితులమైయున్నాము. సువార్తీకరణ అవమానకరమైన ప్రార్థనతో మొదలౌతుంది.

**6. తరగతిలో ప్రార్థన అభ్యాసం :** మీ స్నేహితులలో 5మంది విశ్వాసములోనకి వచ్చునట్లు ప్రార్థించండి, "కొరియా" విధానంలో అందరం కలిసి ఒక్కసారే ప్రార్థిద్దాము. వారి పేరుతో, వారి అవసరతలన్ని తండ్రి ముందు ఉంచి, వారి కొరకు ప్రార్థించండి. ఈ ఐదుగురి కొరకు రోజు మార్చి రోజు ధైర్యముగా ప్రార్థించు మొదలుపెట్టుటకు అమర్యాదస్తులైన వారి కొరకు కూడా ప్రార్థించండి.

### B. కోత (పంట) కోసే కళ్ళు

"ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు, గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుమని తన శిష్యులతో చెప్పెను. (మత్తయి 9:36–38)

1. పొలములోనికి ఎక్కువ పనివారిని పంపమని పంట యొక్క యజమానుని అడగడం ఎంతో వింతగా వుంటుంది. అడుగకముందే తగినంతమందిని పంపించుట భూస్వామికి తెలియదా? నిజమే అతనికి తెలుసు. తాను పండించిన పంటను పొందాలని ఆశిస్తే, కోతను తగిన సమయంలో కోయుటకు చాలినంత పనివాళ్ళను పంపాలి కదా, అయితే యేసు ఎందుకు పనివారి కొరకు ప్రార్థించమంటున్నాడు? దానికి కారణం, మన ప్రార్థనలకు మనమే సమాధానమై యుండాలి.

2. ప్రభువును కోతకు పనివారిని పంపమని అడిగినప్పుడు, మమ్మును పంపమని దేవున్ని ప్రార్థిస్తున్నాము. పనివారి కొరకు, మరియు మన ప్రోత్సాహం కొరకు ప్రార్థిస్తున్నాము, క్రీస్తును తెలుసుకొనుటకు సువార్త అవసరమైన నిరీక్షణలేని వారిని, హింసింపబడేవారిని, కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నారని యేసు చూచిన విధానంలో ప్రజలను మనము కూడా మొదటిగా చూడాలి. దానినే మనము "కోత కోసే కళ్ళు"అని పిలుస్తాము. క్రీస్తు నుండి వేరై నిరీక్షణలేని నిస్సహాయ స్థితిలో వున్న వారిని యేసు చూచునట్లు, ప్రజలను చూస్తూ మనము ప్రార్థించాలి. ఉదాసీనతను అధిగమిచే ఇష్టమును, జాలిగల హృదయం కొరకు మనము ప్రార్థించాలి.

3. యేసు తప్పిపోయిన వారిని వెదకి రక్షించుటకు వచ్చెను. రోగులకు మాత్రమే వైద్యుడవసరం. నీతిమంతులకు, నైతిక ప్రజలకు వైద్యుడు అవసరం లేదు, వారు తప్పిపోయినవారు కాదు. సువార్తీకరణకు తగిన మంచి ప్రజలును వెదకుటకు సంఘపు మందకు

సర్వసాధారణమైంది. అటువంటిదే పరిసయ్యులు చేసింది, క్రీస్తు సుంకపు గుత్తదారులతో మరియు పాపులతో ఎందుకు సమయం గడిపాడో వారికి అర్థముకాలేదు. (లూకా 15). పాపము, చితికిన ప్రజలు సువార్తకు తగినవారు కాదని చూస్తున్నవా లేక యేసు చేసిన విధంగా (ఆపదలో ఉన్న గొఱ్ఱెకు కాపరి అవసరంలాగా) యేసు చేసిన విధంగా నీవు చూస్తున్నావా? కోత కళ్లతో అనుదినము ప్రార్థించండి.

**4. తరగతలో ప్రార్థన అభ్యాసము:** మీ గుంపులో 2లేకా3 కోత కళ్ళు లేనివారు ఒప్పుకోండి, తరువాత మీ హృదయం మరియు మీ దృష్టి చితికిన, అవసరతలోవున్న, తప్పిపోయిన వారి గురించి ఆలోచించునట్లు ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి. ఒంటరి తనం, అవసరం గలవారు, కుటుంబంలేనివారు, నిరుద్యోగి మొదలగు వారిని కలిపే అవకాశం కొరకు ప్రార్థించండి. ఆ తరువాత కోతకు పని వారిని పంపించమని ప్రభువుకు ప్రార్థించండి.

### C. అనుకూల సమయాలు

"ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండండి. మరియు నేను బంధకములలో ఉంచబడుటకు కారణమైన క్రీస్తు మర్మమును గూర్చి నేను భోదింపవలసిన విధముగానే ఆ మర్మమును వెల్లడిపరచునట్లు వాక్యము చెప్పుటకు అనుకూలమైన సమయము దేవుడు దయచేయవలెనని మా కొరకు ప్రార్థించండి" (కొలస్స 4:2-4).

1. పౌలు కొలస్సియులకు, తన పరిచర్యను, వారి ప్రార్థనలలో నమ్మకముగా గుర్తుంచుకోమని ప్రార్థించమని చెప్పుచున్నాడు. సువార్తికరణ అవకాశాల కొరకు తక్షణమే ద్వారాల తెరచినప్పుడు, మధ్యలో వున్న స్నేహితులు, కొత్తవారికి కృప చూపునట్లు ప్రార్థించవలెను. ఎప్పుడు, ఎక్కడ సువార్తను పంచుకోవాలో, తగిన అవకాశాలు దయచేయుమని దేవున్ని అడగవలెను. వీటినే కొంతమంది "దైవిక నిర్ణయాలు" అని పిలుస్తారు.

2. మారుమనస్సు మీద దేవుడు సారభౌమాధికారియైయున్నాడు కనుక ఫలభరితమై క్రమబధమైన అవకాశాల కొరకు ప్రార్థించవలెను. దేవుడు మారుమనస్సుకు వారి హృదయాలను తెరుచునంత వరకు స్నేహితులకు, అపరిచితులకు సువార్త మూయబడి వుంటుంది. కనుక సువార్త అవకాశాలకు, సువార్త వివేచనతో సంభాషించుటకు ప్రార్థించవలెను. ప్రార్థన అవసరతను పంచుకొనుటకు లేక "దేవుని గురించి కొన్ని ప్రశ్నలు" అడుగుట వలన అవిశ్వాసులైన స్నేహితులు, అపరిచితులు సువార్తకు అవకాశం కలుగునట్లు ప్రార్థించవలెను. పశ్చాత్తాపము మరియు విశ్వాసంతో ప్రజలు సరైన సమయం, సరైన స్థలములో స్పందించునట్లు ఒక క్రమబద్ధమైన ప్రసంగ అవకాశాల కొరకు ప్రార్థించవలెను.

3. ఒక వాస్తవిక అవకాశమైన అతిథ్య సాధన కొరకు ప్రార్థించాలి. సరైన సమయంలో సువార్త పంచుకొనుటకు, దేవుని కృపతో అవిశ్వాసులను ఆశీర్వదించాడు మన అనుదిన జీవితంలో వారిని ఆహ్వానించునట్లు ఆతిథ్య హృదయం, గృహాల కొరకు ప్రార్థించాలి. దేవుని యొక్క గృహం, ప్రార్థన విందు గృహముగా ఉంటుంది. అది ఒక ప్రార్థన విందు. మన గృహాలు అలావుండాలని ప్రార్థిస్తున్నాము. మీ పొరుగు వానిని ప్రేమించునట్లు చేయమని దేవున్ని అడగండి.

4. సంఘమునకు అన్వేషకులను స్వాగతించునట్లు ప్రార్థించవలెను. మారుమనస్సులో దత్తత గావించబడక ముందు వారు దేవుని కుటుంబమునకు ప్రతి ఒక్కరు ప్రారంభములో అతిథులే. ఈ ఆహ్వాన ప్రార్థన రెండువైపుల గలది. సంఘములోని విశ్వాసులు వారి హృదయాలు మరియు గృహములు తెరుచునట్లు మరియు అవిశ్వాసులు మన సంఘమునకు మరియు మన గృహములో ఆరాధన, విందు, సహవాసముకు వచ్చినట్లు ప్రార్థిస్తున్నాము.

**5. తరగతిలో ప్రార్థన అభ్యాసము:** ఐదుగురు స్నేహితులు విశ్వాసమునకు వచ్చును సువార్త పంచుకొనునట్లు అవకాశం కొరకు ప్రార్థించవలెను. "కొరియా" పద్ధతిలో అందరము ఒకేసారి ప్రార్థిద్దాము. ప్రతి ఒక్క పేరును బట్టి ప్రార్థించండి. మన సంఘాలు, కుటుంబములో ఆతిథ్యమిచ్చు హృదయం కొరకు ప్రార్థించండి.

### D. శక్తి & ధైర్యము

"వారు విను, ఏక మనస్సుతో దేవునికిట్లు బిగ్గరగా మొఱ్ఱపెట్టిరి. నాథ నీవు ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసినవాడవు... ప్రభువా, ఈ సమయమునందు వారి బెదరింపులు చూచి రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము, వారు ప్రార్థనచేయగానే వారు కూడియున్న చోటు కంపించెను, అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోదించిరి." (అపొ 4:24,29-31).

"మరియు నేను దేని నిమిత్తము రాయబారినై సంకెళ్లలో ఉన్నాను, ఆ సువార్త మర్మాలను ధైర్యముగా తెలియజేయుటకు నేను మారులాగా నోరు తెరచునప్పుడు, దానిని గూర్చి నేను మాటలాడ నోరు తెరచినప్పుడు ధైర్యముతో మాటలాడుటకై వాక్శక్తి నాకు అనుగ్రహించబడునట్లు నా నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి". (ఎఫెస్సి 6:19-20).

"తుదకు సహోదరులారా, మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును, మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మీ కొరకు ప్రార్థించుడి, విశ్వాసము అందరికి లేదు. అయితే ప్రభువు నమ్మదగినవాడు, ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వము నుండి కాపాడును" (2థెస్స 3:1-3).

1. సువార్తను స్నేహితులతో పంచుకునేటప్పుడైన లేక బజారులో ప్రసంగించెటప్పుడైన సువార్తీకరణ సహజముగా భయం తెస్తుంది - తిరస్కరిస్తారనే భయమో, హింసిస్తారనే భయమో వుంటుంది. ధైర్యమంటే భయము లేకపోవడం కాదు, గాని ఏది మంచిదో వాస్తవికమైనదో చేయడంలో భయంను అధిగమించడమే ధైర్యం. ఉదాసీనత మరియు భయమాందోళనలో సువార్తీకరణ చేయునట్లు ప్రార్థించవలెను. సువార్తీకరణ మరియు సువార్త పరిచర్య నుండి మనలను అడ్డుకునే దుష్ట ప్రజల నుండి విడిపించమని, మరియు మన గురించి కూడా ప్రార్థించవలెను.

2. శక్తివంతమైన (బలమైన) సువార్తీకరణ - మనం దర్శించబోయే అవిశ్వాసుల యొక్క అవసరతలకు శక్తివంతమైన జవాబులు కొరకు మరియు మన సొంత ధైర్యము, విడుదలలో ఆత్మ యొక్క శక్తి ప్రదర్శించబడునట్లు ప్రార్థించవలెను.

3. తరగతిలో ప్రార్థన అభ్యాసము : గ్రూపులో 2లేక3 మీ భయాలను ఒప్పుకోండి, తరువాత అపరిచితులకు ప్రకటించుటకు, మరియు స్నేహితులతో సువార్త పంచుకొనునట్లు పరిశుద్ధాత్మ ధైర్యము నిచ్చునట్లు, ఒకరికొకరు ప్రార్థించండి. శత్రువుల నుండి విడిపించునట్లు ప్రార్థించుట. మీ ఐదుగురు స్నేహితులతో క్రీస్తు గురించి మాట్లాడుతుండగా దేవుడు తన శక్తిని చూపునట్లు వారి కొరకు ప్రార్థించండి.

## E. ప్రార్థన సువార్తీకరణ యొక్క ఫలము

**1. మనం ప్రార్థించిన వారికి ఏదో జరుగుతుంది.**

ఎ. సువార్తను పొందుకొనుటకు హృదయాలు సిద్ధపరచబడతాయి.
బి. ప్రజలు పశ్చాత్తాపముతో దేవుని వైపుకు తిరిగి పాపమును ఒప్పుకుంటారు.
సి. ప్రజలు సాతాను తంత్రము మరియు భానిసత్వము నుండి విడుదల చెందుతారు.
డి. బలమైనవి విరగగొట్టబడి, వ్యక్తులు సమాజాలు రూపాంతరం చెందుతాయి.

**2. సంఘములో ఏదో జరుగుతుంది**

ఎ. మారుమనస్సులు, సంఘం ఎదుగుదల, సంఘస్థాపన.
బి. ఎక్కువగా ప్రసంగీకులు, పరిచారకులు లేపబడి, కోతలోనికి పంపబడతారు.
సి. విశ్వాసులందరు ఏకముగా ప్రార్థించుట, పనిచేయుట నేర్చుకొని క్రీస్తు శరీరం నిర్మాణమౌతుంది.
డి. దేవుని దర్శనం, మార్గనిర్దేశం, యొక్క వివేచన పెరిగి, ప్రార్థన యొక్క శక్తి ఎదుగునట్లు అవగాహణలోనికి వస్తారు.

**3. ప్రార్థించే వారికి ఏదో జరుగుతుంది.**

ఎ. ఆశ్చర్యకరుడైన దేవునితో పనిచేసేమనే ఆనందము వారు కలిగియుంటారు.
బి. పరిశుద్ధాత్మ యొక్క శక్తిలో దేవుని ప్రేమకు మాధ్యమాలుగా మారుతారు.
సి. ఆత్మీయ పోరాటము యొక్క ఆయుధమును ఉపయోగించుట నేర్చుకుంటారు. (ఎఫె 6:10-18, 2కొరింథి 10:4-5)
డి. సువార్త పరిచర్య వృద్ధిచెందుట చూచునప్పుడు, వారి విశ్వాసం పెరుగుతుంది.
ఇ. దేవుని మీద ఆధారపడుట నేర్చుకొని ఆత్మీయతలో ఎదుగుతారు.

# III. ప్రార్థన సువార్తీకరణ

## A. ప్రార్థన మెట్లు

1. ఒకరి కొరకు ప్రార్థించుట. ప్రార్థించు ఐదుగురు స్నేహితులను గుర్తించుకొనుట.
2. అవకాశాల కొరకు ప్రార్థించుట సువార్తను చర్చించే సంభాషణ లేక ఆతిధ్యాపు అవకాశాల కొరకు ప్రార్థించుట.
3. ఒకరితో కలిసి ప్రార్థించుట.

ఎ. మీరు కలవబోయే ప్రజల కొరకు ప్రార్థించమని కోరుట. వారి ప్రత్యేకమైన అవసరతల కొరకు ప్రార్థించమని అడగండి. ప్రార్థన సాక్ష్యాలను పంచుకోండి.

బి. సువార్త సందేశం కొరకు కూడా ప్రార్థించండి. మీరు వారితో సువార్త చెప్పగా వారు అంగీకరించకపోవచ్చు లేక మిమ్మల్ని చెప్పనివ్వక పోవచ్చు గాని మీరు ఎప్పుడూ ప్రార్థించవలెను. పౌలు సంఘం కొరకు తన ప్రార్థనల ద్వారా సువార్త యొక్క లోతు ఎలా వుందో గమనించండి. (ఎఫెసి 1:16-23, 3:14-19).

4. ప్రభువు ప్రార్థన ద్వారా ప్రార్థించమని వారికి భోదించండి.

**B. నడుస్తూ ప్రార్థించుట**

1. మీ గ్రామము, పట్టణ వీధులలో తిరుగుతూ వ్యాపారం, భవంతులు, గృహముల కొరకు ఒకరి తరువాత ఒకరు ప్రార్థించండి. గంభీరముగా ఉండకండి గాని గట్టిగా ప్రార్థించండి. మీరు చేయునది ఏమని అడిగినట్లయితే మేము ప్రార్థిస్తూ నడుస్తున్నామని చెప్పండి. ఒకవేల వారు ప్రార్థించమని కోరితే వారి కొరకు ప్రార్థించండి. మీరు ప్రార్థించునప్పుడు సువార్త సందేశమును, చేర్చండి. మీరు సువార్త చెప్పునది వారు వినకుండానే ప్రకటించండిగాని మీరు సువార్త ప్రార్థించగా వారు వింటారు.

2. మరొక సారి కలిసి వారి కొరకు మరల ప్రార్థించండి.
3. ప్రభువు ప్రార్థన ద్వారా వారికి ప్రారంభించుటను బోధించండి.

**C. తట్టినట్లు ప్రార్థించుట**

1. నడుస్తూ ప్రార్థిస్తాము గాని అంతరంగములో ప్రజలు ప్రార్థిస్తూ తలుపులు తట్టుతున్నాము. ప్రార్థించుటకు అనుమతి అడిగి ప్రార్థించునప్పుడు సువార్త సందేశమును చేర్చండి.

2. మరొక సారి కలిసి వారి కొరకు మరల ప్రార్థించండి.

3. ప్రభువు ప్రార్థన ద్వారా వారికి ప్రార్థించుటను బోధించండి.

**IV. 5వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలు**

1. సువార్తీకరణ ప్రార్థన యొక్క త్రికోణపు ప్రార్థన అనగానేమి?
2. సువార్తీకరణలో ప్రధానంగా మనము ప్రార్థించే మూడు అంశాలేమిటి?
3. ప్రసంగించుట మరియు ప్రార్థించుట యొక్క బుద్ధిహీనత అనగానేమి?
4. లూకా 11:5-8లో ఉపమానము యొక్క ముగ్గురు స్నేహితులు ఎవరు?
5. ఈ ఉపమానంలో "క్రీస్తుచిత్రం" ఎవరు?
6. కోతకు పనివారి కొరకు ప్రార్థించమని యేసు ఎందుకు అడిగెను?
7. యేసు ఏమి చూచి పనివారి కొరకు ప్రార్థించమని అడుగుటకు అతనిని బలవంతపెట్టినది?
8. దైవిక నిర్ణయాలు అనగానేమి?
9. ప్రార్థన సౌవార్తీకరణ యొక్క నాలుగు మెట్లు ఏమిటి?
10. తట్టినట్లు ప్రార్థించుట అనగానేమి?

# 6. సాంస్కృతిక వ్యత్యాసాలు

"యూదులను సంపాదించికొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించికొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను, అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివారివలె ఉంటిని. బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని, ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను. మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దాని కొరకే సమస్తమును చేయుచున్నాను". (1కొరింథి 9:20-23)

## I. పతనం & విమోచన - అపరాధము, అవమానము మరియు భయం

### A. పతనం యొక్క ప్రభావాలు

1. మనందరము ఆదాము యొక్క పాపము వలన అతని శాపము మనందరికి విస్తరించినట్లుగా పొందుకొనియున్నాము (రోమా 5:12) ఆదాము యొక్క పాపము వలన మనమందరము వ్యాపించినట్లుగా అతని శాపమును పొందుకుని యున్నాము. వ్యక్తిగతంగా మనకది వాస్తవమే మరియు మన గృహాలను పరిశీలించిన సమాజంగా అది సత్యమే అనిపిస్తుంది. ఈ పాఠము వాటి ప్రభావాలను విశ్లేషించి, అది ప్రతి సంస్కృతిలో ఏ విధంగా ఎలా బయలుపరచబచున్నవో, ఆ వ్యత్యాసములకు సువార్తీకరణ ఎలా రూపొందించ బడిందో చూస్తాము.

2. ఆదాము, హవ్వ నిషేదించిన చెట్టు ఫలమును తినడం వలన ఆక్షణమే వారి కళ్లు తెరువబడ్డాయి. సాతానుడు అబద్ధపు దైవిక జ్ఞానమును వాగ్దానము చేశాడు. అయితే దానికి బదులు వారు నిబంధన పూర్వకమైన విఫలతను, విరిగినస్థితిని అనుభవించారు. వారి అపరాధమునకు వారి కళ్ళు తెరువబడ్డారు, అవమానంతో వారిని వారు కప్పుకున్నారు. భయంతో వారు దాగుకున్నారు. అపరాధము, అవమానము, భయం, ఆ విధంగా పాపము మనలను ప్రభావం చేసింది.

ఎ. మనము క్షమాపణ అవసరతలో ఉన్న పాపులమని తెలుసు కాబట్టే మనము అపరాధులమని భావిస్తున్నాము. ఇది దేవుని ధర్మశాస్త్రము యొక్క వాస్తవిక లక్ష్యమును (ఉద్దేశమును) విరగగొట్టి, నిబంధనను అతిక్రమించింది. కనుక ఆదాము, హవ్వ, వారి అపరాధములు యొక్క ఫలితం ఏదేను నుండి తొలగించబడి, శాపగ్రస్తులైయున్నారు.

బి. మనము మహిమగల రాజును అగౌరపరిచి, మహిమను అమ్ముకున్నామని మనకు తెలుసు కాబట్టి మనము అవమానముగా భావిస్తున్నాము. మనము, మన అపరాధమునకు సిగ్గుపడుతూ దేవుని యొక్క ప్రేమకు అభాగ్యులమని భావిస్తున్నాము. అపరాధము "నేను ఓడిపోయాననని" చెపుతుంది. అవమానం "నేను విఫలుడనని" చెపుతుంది. మనము అవమానములో అగౌరవమై అంతరీకరణమైనాము కనుక ఎంత మాత్రము కూడా గౌరవ ప్రధమైన కుమారులు, కుమార్తెలుగా కాలేము. దేవుని మహిమకు బదులు మన సొంత మహిమను వెదికినందు వలన మనము ఏదేను సహవాసంలో ఉండలేమని తెలుసు.

సి. మనకు తీర్పు రాబోతుందని తెలుసు కాబట్టి భయంను అనుభవిస్తున్నాము. స్త్రీ ఆమె యొక్క సంబంధాలలో శపించబడింది, పురుషుడు, తన పనిలో శపించబడ్డాడు. నిబంధన పూర్వకమైన వైఫల్యం నిబంధనా మరణం తెచ్చింది. ఆదికాండము 1లో సృష్టిని ఏలుబడి చేయమని ఆజ్ఞాపించబడింది, అది ఇప్పుడు మలుపుతీసుకుని మానవులను ఏలుతుంది. మన వ్యవసాయమును కలుపు ఏలుతుంది. మన కుటుంబాలను పాపము, అవమానము ఏలుతున్నాయి. మనము పాపమునకు బందీలమై సాతాను మరియు మరణము యొక్క భయము వలన శక్తిహీనులుగా ఉన్నాము.

### B. విమోచన యొక్క ఫలితాలు

**1. నిత్యజీవము** నూతన నిబంధనను తెచ్చుటకు శాపము జయించిన కడమ ఆదామైన యేసు మన విమోచకుడు, రక్షకుడుగా ఉన్నాడు. ఆయన, మన అపరాధము, అవమానం, భయమును భరించెను.

**2. "అపరాధము"** దేవుడు పరిశుద్ధుడు, న్యాయవంతుడు. ఆయన స్థానములో పాపమునకు తావులేదు కనుక పాపములకు వెల చెల్లించుట ద్వారానే రక్షణను పొందగలము. మన అపరాధము మరణం కోరుతుంది. యేసు పాపరహితుడుగా జీవించి సిలువ మీద మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తముగా మన అపరాధమును తీసుకొనెను. (యెషయా 53:5-6, రోమా 3:23-25).

ఎ. దేవుని యొక్క ఉగ్రత మన పాపములకు బదులుగా సిలువ మీద యేసు పై కుమ్మరింపబడెను. దేవుని న్యాయ ఫలితమే మన క్షమాపణ (1యోహాను 1:9) కాబట్టి మన పాపమునకు మూల్యం చెల్లించబడి, ఋణం కొట్టివేయబడింది (కొలస్సి 2:13-14) యేసు యొక్క పాపరహిత జీవితం, ప్రత్యామ్నాయ మరణం మన అపరాధమును తొలగించెను.

బి. మన అపరాధమును నిందించి మర్లించుట వలన తొలగించలేము. దేవుని ప్రేమ, క్షమాపణ గురించి చింత వద్దు. ఎందుకనగా మన పాపములకు సంబంధించి, భూత, భవిష్యత్, వర్తమానముల మూల్యం చెల్లించబడింది, దేవుడు మనతో కోపముగా లేదు.

**3. "అవమానం"** దేవుని యొక్క మహిమ సర్వోత్తము, ఆ మహిమను బయలు పరచుటకు మనము సృజించబడ్డాము. పాపము మన సొంత మహిమను వెదకునట్లు చేసి దేవుని యొక్క నామమునకు అవమానము, అగౌరవమును తెచ్చింది. దేవుడు తన నామము కొరకు రోషముగలవాడు కనుక జాతుల నుండి ఒక నిజమైన ప్రజలను ఆయనే సమకూర్చునట్లుగా, ఆయన మహిమ యొక్క అభివృద్ధి మన రక్షణకు ప్రేరణనైయున్నది. (యెహెజ్కేలు 36:21-27).

ఎ. మొదట యేసు స్వార్థరహిత జీవితమును జీవించడం వలన తండ్రికి మహిమ తెచ్చెను. తరువాత తన ప్రజలు మరియు దేవుని నామము యొక్క మహిమ పునరుద్ధీకరించుటకు మన అవమానమును భరించెను. (యెషయా 53:3, యోహాను 17:1-5). యేసు కేవలం చంపబడలేదు గాని, అవహేళన, అవమానం మరియు వెక్కిరింపబడ్డాడు. ఆయన రాత్రివేళ పట్టబడి, కొట్టబడి, ఉమ్మివేయబడ్డాడు. తన రాజరికము వెక్కిరించునట్లుగా ముళ్ళ కిరీటం పెట్టబడ్డాడు, ప్రజలు బంధిపోటు దొంగను విడుదల చేయుట వలన ఆయన విడిచిపెట్టబడ్డాడు. ఆదాము లాగా అతడు తిరస్కరించబడ్డాడు, పట్టణము వెలుపల చంపబడ్డాడు. దేవునిచేత విడువబడి, తన స్నేహితుల వలన తిరస్కరించబడి తన శత్రువులచేత సిలువలో వెక్కిరించబడ్డాడు, (కీర్తన 22:1-18). యేసు యొక్క తగ్గింపు జీవితం, అవమానకరమైన మరణం, మన అవమానమును తొలగించింది.

బి. క్రీస్తు, తన మహిమను మనతో పంచుకొనెను (2పేతురు 1:3-4) ప్రథమ కుమారులుగా మనము దత్తపుత్రులైనాము (రోమా 8:14-17, గలతీ 4:4-7). యేసుతో కలసి మనము దేవుని వారసులైయున్నాము. క్రీస్తు నామములో ప్రార్థన చేయవచ్చు, మన ప్రార్థనలు వినబడతాయి. (యోహాను 14:13-14, 16:23-26, హెబ్రీ 4:14-16). మనము నిత్యుడగు తండ్రిని చేరుకొనునట్లు పూర్తిగా త్రిత్వము యొక్క సహవాసంలోనికి ఆహ్వానించబడ్డాము. (1యోహాను 1:1-4).

సి. క్రీస్తు యొక్క శరీరంలోనికి మనము బాప్తిస్మము పొందియున్నాము, ఆయనకే చెందినవారము, (రోమా 12:1-8, 1కొరింథి 12:12-26). మనము ఎన్నటికి దూరస్థులము కాముగాని, తన ఆత్మచేత ఆయనకు జతపరచబడి దేవుని యొక్క గృహములోనికి నిర్మాణమౌతున్నాము. (ఎఫెస్సి 2:19-22). క్రీస్తులో లింగం విచక్షణ, కుల విభక్షణ, జాతి వివక్షణ లేదు (గలతీ 3:28), అందరు సమాన గౌరవం, మర్యాదలు కలిగియున్నారు.

**4. భయం :** దేవుడు సృష్టి మరియు విమోచన మీద పాలకుడు, సార్వభౌముడై యున్నాడు. దేవుని యొక్క మహిమ కొరకు ఆయన నామములో సృష్టి మీద పాలన సాగించుటకు రాజు ప్రతినిధులుగా మనము సృజింపబడ్డాము. ఇదే ఏలుమని చెప్పిన ఆజ్ఞ (ఆది 1:27). ఆదాము ఏదేనులో తెచ్చిన శాపము కారణంగా మనము ఆత్మీయంగాను, భౌతికముగాను ఏలుబడి చేయలేము. సృష్టి పతనమై, గలిబిలిగా ఉంది మరియు ఆత్మ లోకము అంధకారమైయింది. మన రాజభక్తిని సాతానుకు బదిలిచేసి అంధకారసంబంధమైన పిల్లలమైనాము.

ఎ. యేసు సాతాను యొక్క శోధనను త్రోసిపుచ్చి, అరణ్యములో (లూకా 4:1-13) కుమారత్వపు పరిక్ష జయించి, తన మహిమను విభేదించి సిలువ వైపుకు వెళ్ళాడు. ఆయన గాలిని అణచి, నీళ్ళ మీద నడిచి, 5000 మందికి ఆహారము పెట్టి, రోగులను స్వస్థతపరిచి, దురాత్మలను వెళ్ళగొట్టెను. ఆయన సిలువ మీద మరణము పొందెను. తోటలో భయపు అనుభవంతో సిలువకు సమర్పించుకున్నాడు, తద్వారా మనకు నీతిని, పాపము మీద శక్తి తెచ్చునట్లు పునరుత్థానం ద్వారా సమాధి మీద విజయం పొందెను. ఆయన ప్రధానులను, అధికారులను నిరాయుధులుగా చేసి వారిని అవమానపరిచెను. (కొలస్సి 2:15).

బి. మనము క్రీస్తుతో తన మరణ, పునరుత్థానంలో ఐక్యపరచబడ్డాము కనుక, పాపము, మరణమునకు ఎంత మాత్రము భానిసలము కాము (రోమా 6). మనము యిప్పుడు నీతికి భానిసలము. మనము భయమునకు ఎంత మాత్రము భానిసలము కాము. (రోమా 8:15, హెబ్రీ 2:15). మనము శత్రువులన్నింటి మీద విజయము పొందాము, కనుక క్రీస్తుయేసులోని దేవుని ప్రేమ నుండి మనలను ఏది వేరుచేయదు. పరిచర్యకు మనము వరమైయున్నాము, యేసు నామములో మన ప్రార్థనలు దేవుని సమాధానమైయున్నవి. సమస్త అధికారము కంటెను, ప్రభుత్వము కంటెను పైన హెచ్చుగా పరలోకమందు క్రీస్తుతో కూర్చుండ బెట్టబడ్డాము.

## II. వివిధ సాంస్కృతిక ప్రాధాన్యతలు

### A. సాంస్కృతిక వ్యత్యాసములు

1. సంస్కృతులన్నియు వివిధ మార్గాలలో అపరాధము, అవమానం, భయంను బయలుపరుస్తున్నాయి, అయితే ప్రతి సంస్కృతి సువార్తచేత సవాలు చేయబడి. విమోచించబడవలసిన అవసరముంది. ఏమైనప్పటికి వారి దృష్టిలో పాపము యొక్క ఈ మూడు అంశాలకు సంస్కృతులు విభిన్నం. **అపరాధము <u>మరియు నిర్దోషత్వము</u>** <u>(అమాయకత్వము)</u> ఆధారిత సంస్కృతులు ఎక్కువగా పాశ్చత్య దేశాలలో కనుగొనవచ్చును. **అవమానం మరియు <u>గౌరవం సంస్కృతులు</u>** <u>ఎక్కువగా (ఈశాన్య)</u> తూర్పు దేశాలలో కనుగొనవచ్చును. **భయం మరియు <u>శక్తి</u>** <u>సంస్కృతులు ఎక్కువగా</u> దక్షిణ భాగము, మరియు గిరిజన ప్రజల మధ్యలో ఉంటుంది.

### B. అపరాధము మరియు నిర్ధోషత్వం సంస్కృతి.

1. అపరాధము మరియు నిర్ధోషత్వ ఆధారిత సంస్కృతులు ఎక్కువగా పాశ్చాత్య దేశాలలో కనుగొనవచ్చును. ఈ సంస్కృతులలో పాపము మరియు నైతికత, అనేవి ధర్మాలు మరియు నియమాలు చుట్టూ నిర్మాణమైయుంటాయి. "మంచి" ప్రజలు ధర్మమునకు కట్టుబడి వుంటాము, "చెడు" ప్రజలు ధర్మమును మీరుతుంటారు. ప్రధానమంత్రులు మరియు రాష్ట్రపతులు అందరు ధర్మశాస్త్రమునకు లోబడాలి.

2. ఈ సంస్కృతులలో వివిధ నియమాల అంతర్గతీకరణ యొక్క ఫలితమే నైతిక భాధ్యత కాబట్టి మంచి ఏమిటో ఎంపిక చేసుకొని, చెడు చేయడం ఆపవలెను. పిల్లలు అనుగుణమైన ప్రవర్తన కోరుతూ నియమాలు భోదింపబడుతాయి. ఈ బోధ యొక్క ఫలం, వ్యక్తి వాదమైయుంది. పౌరహక్కులు మరియు వ్యక్తిగత బాద్యతల మీద సామాజిక ఒత్తిడితో ప్రభుత్వాలు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాలుగా ఉంటాయి. ఉద్యోగాలు, అలవాట్లు మీద గుర్తింపు ఆధారపడి వుంటుంది. పాశ్చాత్య దేశాలలో ప్రజలు అడిగే మొదటి ప్రశ్న "మీరు ఏమి చేస్తారు?".

3. ఈ సంస్కృతులు క్రియా-ఆధారితములను మరియు అపరాధములను నష్ట పరిహారం, ఒప్పుకోలు చేత సరిచేస్తాయి. పౌర స్థాయి విషయాలలో న్యాయస్థానాలు సేవలందించి, జరిమానాలు, లేక జైలు శిక్షణ విధించుటకు చొరవ తీసుకుంటాయి, ఒక వ్యక్తిత్వ స్థాయి మీద నష్టపరిహారంను క్షమాపణ, బహుమానాల ద్వారా సరిచేయబడుతుంటాయి. న్యాయము యొక్క కొలమానం నైతికత సూచనలు, దానిని ఉపయోగించి నిత్యజీవితము పొందుట ఏలాగో ప్రజలు తప్పుగా ఉపయోగిస్తుంటారు - మీ మంచి పనులు, మీ చెడ్డ వాటిని తీసివేస్తారని చెబుతారు.

### C. అవమానం మరియు అగౌరవ సంస్కృతి

1. ఈశాన్య దేశాలలో అవమాన ఆధారిత సంస్కృతులను ఎక్కువగా కనుగొనవచ్చును. అవమానం, గౌరవం ఎక్కువగా సంబంధ స్వభావాలైయున్నవి. కనుక ఈ సంస్కృతులు వ్యక్తి కన్న సమాజం మీద ఎక్కువ దృష్టినిలుపుతుంది. ఒక వ్యక్తి యొక్క నీతి సమూహిక సామాజిక లక్ష్యాలను నెరవేర్చుటపై ఆధారపడి వుంటుంది. సమాజమునకు, కుటుంబముకు అవమానం తేవడమే గోరమైన పాపము. అపరాధ, అవమాన సంస్కృతులు ఒకరినొకరు అర్థము చేసుకొనుటకు ఇబ్బందిపడతారు.

2. ఇతర జాతి, కులం, తరగతి వారిని వివాహం చేసుకోవడం వలన వచ్చు ఫలమే అవమానం, భారతదేశంలో అటువంటి వివాహాలను "హీనమైన వివాహాలు"గా పిలుస్తారు. మీ కుటుంబపు ఇబ్బందుల నుండి అవమానము వస్తుంది. కుటుంబ గౌరవం నిమిత్తము యవ్వన పిల్లలు కూడా తల్లిదండ్రులకు విధేయత చూపునట్లు చిన్నతనం నుండే కుటుంబము యొక్క ఉన్నత నైతిక విలువలను భోదిస్తారు.

3. ఈ సంస్కృతులలో ప్రజలు, కుటుంబ సభ్యులు, వారికి నియమించిన పాత్రులను నెరవేరుస్తారు. అధికార కేటాయింపులు రక్షణ, గౌరవం కోసం నిర్వర్తించబడతాయి. ప్రభుత్వాలు, వాణిజ్యాలు, అధికారం కలిగినప్పటికి ఎక్కువ మర్యాదో లోపలి వారికి ఇవ్వబడుతుంది. బంధాలు ప్రాధాన్యత నివ్వబడి-నీకు తలిసిన వారికి, నీవు ఎలా సేవనందిస్తావు. న్యాయబద్ధమైన క్రియల కన్న బంధాల గౌరవం పై ఆధారపడి నైతికత ఉంటుంది మరియు కీర్తి ప్రాముఖ్యం. నీవు జీవించుటకు చేసే దానికన్న నీ మొదలు (పుట్టుక), నీ కుటుంబం, నీ వంశం, నీవు ఎవరైయున్నదానిపై ఆధారపడి గుర్తింపు వుంటుంది.

4. పరిత్యాగము, అసమ్మతి, తగ్గింపు యొక్క ఫలమే అవమానం. అనుకొనని రీతిలో అపరాధము నష్టపరిహారము చేత సరిచేయబడుతుంది, అంటే అవమానం యొక్క తొలగింపు సరిచేయడం కష్టమైనది. గౌరవమనేది గిరిజన పెద్ద చేత పలుమార్లు పునరుద్ధీకరించబడాలి. మధ్య ఈశాన్య ప్రాంతములో గౌరవం అనేది గుంపు పక్షమున కథ నాయకుని కార్యం వలన సరిచేయబడుతుంది (బాగుచేయబడుతుంది). ఈశాన్య దూర ప్రాంతములో గౌరవం అనేది కొన్నిసార్లు స్వీయతను నాశనం చేసుకొనుట వలన సరిచేయబడుతుంది. (ఉదా : నరకడం, ఆత్మహత్య).

## D. భయం మరియు శక్తి సంస్కృతి

1. దక్షిణ భూభాగమంతటిలో ఈ భయపు ఆధారిత సంస్కృతులును ఎక్కువగా కనుగొనవచ్చును. కనిపించే లోకమును కనిపించి ఆత్మ సంబంధమైన లోకము యొక్క దూతలు, ఆత్మలు, దురాత్మలు, పితరులు ఆధీనం చేస్తుంటారని ఈ సంస్కృతుల పునాదుల నమ్మకం. ఈ సంస్కృతుల అంతర్భావము ఆచార బద్ధముగానో లేక అమర్యాద పూర్వకముగానో సర్వాత్మవాదం ఉంటుంది అనగా ఈ ఆత్మలు జీవముగల చెట్లు, వాతావరణం, జంతువులు, ప్రజలు, ప్రాణం గల వాటన్నింటిలో ఉంటామని నమ్ముతారు.

2. అభివృద్ధి, ఆశీర్వాదము, జీవిత మనుగడకు భౌతిక లోకమును ఆధీన పరుచుటయే ఈ సంస్కృతుల యొక్క గమ్యమైయుంది. ప్రభుత్వం, వాణిజ్యం కూడా ఆత్మీయ నాయకులు లేక మతాల శక్తిలో ఉంటుంది. శాపమును తొలగించి, కనిపించని ఆత్మలను శాంతింపజేయుటకు ఆత్మీయ ఆచారాలు మరియు ప్రత్యేక మతముల ద్వారా శక్తి (నైతికతను) పొందవచ్చును. కొన్ని క్రమాలలో ఒక వ్యక్తి లబ్ధిపొందుతారు, మరొకరు పోగొట్టుకుంటారు. వారి మతపరమైన బిందువులకు ఆచారాకాండలు ఉపయోగించి తంత్రములు చేసి, మరొక వ్యక్తికి, కుటుంబమునకు, జాతికి శాపమును మర్లిస్తారు.

3. ఈ సంస్కృతులలో భావోద్వేగము కలసిన భయముంటుంది. అనుదిన జీవితం దురాత్మ ప్రభావాలు, శాపాలు, అనైతికత యొక్క భయం వ్యాపిస్తుంది. శాపము హెచ్చించుటకు, పగతీర్చుకొనుటకు, కోరిన పిల్లలను పొందుటకు, సంతానోత్పత్తి కలిగియుండుటకు ప్రమాధాలు తొలగించుటకు, యుద్ధము గెలుచుటకు, పంట తెగుళ్ళు అరికట్టుటకు, వాణిజ్యం లేక విద్యలో విజయం పొందుటకు ప్రత్యేకమైన ఆచారము వున్నవి. ఈ ఆచారములో అవతారాలు, జంతువుబలి, తాయాత్తులు, మరియు విగ్రహారాధన కలిసివుంటుంది. ఒక ప్రత్యేకమైన గుంపు వీటిలో పాల్గొనుటకు అంగీకరించబడతారు, పాల్గొనని వారు నిందించబడతారు.

4. శాస్త్రీయజ్ఞానం గల పాశ్చాత్య ప్రాంతం, ఈ సంస్కృతులను వెనుకబడిన మూఢనమ్మకాలుగా తలస్తుంటారు. ఏమైనప్పటికి విజయం, శాంతిని వాగ్ధానము చేయు, యోగ, ధ్యాన్య సాధన, జ్యోతిష్కులను దర్శిస్తూ, కర్మ గురించి మాట్లాడుతూ, ఇలాంటి అనేక ఆచారాలు చేసే ప్రజలు అజ్ఞానముతో పెరుగుతు పాశ్చత్య ప్రాంతము లౌకిక వాదముగా వుంది. ప్రతి సంస్కృతిలోను పాపపూరితమైన ప్రజలను భయం ప్రభావం చేస్తుంది. మరియు ప్రజలు సంతోషమును వెంబడించుటకు కనిపించని లోకమును ఉపాయంగా చేయవలసిన అవసరముందని భావిస్తుంటారు. ఒక భయం-శక్తి సంస్కృతిలో నైతికత (మంచి మరియు చెడు)ను ఇటువంటి తంత్రముగా నిర్వచిస్తారు.

## III. తరగతి అభ్యాసములో (15-20 నిమిషాలు)

### A. ఒక గ్రూపులో 4-6 విద్యార్థులు చొప్పున

1. మీ సంస్కృతి గురించి ప్రత్యేకముగా గమనించిన వాటిని వ్రాయండి- అపరాధము మరియు నిర్దోషత్వము, అవమానం మరియు గౌరవం, భయం మరియు శక్తి.

2. ప్రత్యేకముగా ఈ సంస్కృతులకు సువార్త బాగా ఎలా తెలియజేయగలరో చర్చించండి.

3. చిన్న గ్రూపులు పెద్ద గ్రూపుకు సమాచారం తెలపండి.

## IV. సంస్కృతికి సువార్త అన్వయింపు

### A. సాంస్కృతిక సున్నితత్వం

1. ఈ భాగం యొక్క గమ్యం ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక క్రమాలకు సువార్త లేక సువార్తీకరణ ఎలా చేయాలనేది చర్చించబడుతుంది. మిషనరీలు మరియు సువార్తీకులు పలుమార్లు మిశ్రిత సంస్కృతుల పరిచర్యను చేస్తుండేవారు. మరియు సువార్త యొక్క సందేశం సంస్కృతులను ఎలా ప్రభావం చూపుతుందో అర్థము చేసుకోవడం చాలా ముఖ్యం. ఈ క్రమమును అపొస్తలుడైన పౌలు పరిచర్యలో చూడవచ్చును (1కొరింథి 9:19-23, గలతీ 2:14).

2. అపొస్తలుల కార్యముల గ్రంథములో యూదులకు ప్రకటించునప్పుడు, అపొస్తలుల సందేశం క్రీస్తులో పాతనిబంధన వాగ్ధానాలన్నియు దేవుని నెరవేర్పులని అబ్రహామునకు సూచిస్తున్నారు. అన్యజనులకు ప్రకటించునప్పుడు మరణం గెలిచి లేచిన క్రీస్తు యొక్క శక్తిని మరియు సృష్టికర్తగా దేవుని మీద దృష్టినిచ్చే వారి సందేశం వుండేది. గమ్యం సాధారణమైనదే.

3. సువార్త మనలను అపరాధము, అవమానము, భయం నుండి విడిపిస్తుంది. గాని ఒక వ్యక్తి ప్రాథమికముగా అపరాధముతో ఇబ్బందిపడుతూ భయం గురించి మాట్లాడుతుంటే సహజముగా అతని అవసరత తీర్చలేము. అదేవిధంగా ఒక వ్యక్తి అవమానంతో ఇబ్బంది పడుతుంటే సహజంగా క్షమాపణ మరియు అపరాధము గురించిన సందేశమునకు స్పందించడు. మనము సువార్తీకరణ చేయు వ్యక్తులకు మరియు పనిచేసేవారి సంస్కృతుల వలన మన సువార్తీకరణ రూపొందించవలెను. సంస్కృతికి సున్నితత్వము మరియు వ్యక్తుల అవసరతలు రెండు కూడా ఫలభరితమునకు కోరదగినవి.

4. కొన్ని సంస్కృతులు మిశ్రమైయుంటాయి. ఉదాహరణకు భారతదేశంలో ప్రధానమైన సంస్కృతి అవమానం – గౌరవం కాని హిందూమతం యొక్క సంస్కృతి మరియు గిరిజన సర్వాత్మావాదం భయం–శక్తియైవుంది. కుటుంబ గౌరవం అనేది సువార్త చేరికకు అడ్డంకైయుంది. గిరిజన ప్రజలు, దళితులు ఎక్కువగా సువార్తకు స్పందిస్తారు ఎందుకంటే వారు ఉన్నత వర్గం కన్న ఎక్కువ భయం చేత నింపబడి వుంటారు. తక్కువ వర్గం (కులం) వారు క్రీస్తును నమ్ముకొనుటలో తక్కువ పోగొట్టుకుంటారు. ఈ సూత్రములను ఆపాదించుటకు జ్ఞానం (తెలివి) అవసరమౌతుంది.

**B. సువార్త యొక్క అన్వయింపు అపరాధము మరియు నిర్ధోషిత్వముకు**

1. గ్లోబల్ మిషన్లలో పాశ్చాత్య ప్రభావం వలన ఎక్కువగా సువార్త ప్రచురణలు ఒక అపరాధ–నిర్ధోషిత్వ సంస్కృతికి అన్వయింపులు రూపొందించబడినవి.

2. దేవుని యొక్క ఆజ్ఞకు అవిధేయతగా నిషేదించబడిన చెట్టు ఫలమును ఆదాము, హవ్వ తినడం నుండి వచ్చిన పాపము మీద దృష్టిపెట్టి అపరాధము– నిర్ధోషత్వపు ప్రదర్శన వుంటుంది. పాపము వలన వారు శపించబడి, ప్రపంచమంత అలాగే ఉంది. మన మందరము ధర్మశాస్త్రము మరి దేవుని ప్రసన్నత నుండి త్రోసివేయబడ్డాము. మనందరము పాపులమని సులువైన నిరూపణ ఏమిటంటే పిల్లలు అబద్ధము గురించి బోధించకుండానే వారు వారి తల్లిదండ్రులకు ఇష్టపూర్వకముగా "లేదు" "కాదు" అని చెప్పుతారు. అది వారిలో నుండే వస్తుంది. మనలను మనము రక్షించుకోలేము ఎందుకంటే దేవుడు సంపూర్ణతను కోరును అయితే మనము పాపములేకుండా జీవించలేము.

3. శిక్ష ద్వారా పాపములకు మూల్యం చెల్లించకపోతే మన పాపములను క్షమించునట్లు దేవుడు న్యాయస్థుడు కాలేడనేది చెడ్డవార్త, అయినప్పటికి దేవుడు ప్రేమైయున్నాడు కనుక దేవుడు తన కుమారుడైన యేసును మనము చేయలేని దానిని ఖచ్చితముగా విధేయత చూపుటకు పంపెననేది మంచివార్త. యేసు మనము చేయలేనిది ఏమిటో, మన పాపముల కొరకు మరణించి సాధించాడు. మన సొంతంగా ఎన్నడు పొందలేనిది, యేసు మరణం నుండి తిరిగి లేచుటను బట్టి మన పాపపు ఋణం చెల్లించి, తన సంపూర్ణ నీతిని మరియు క్షమాపణ వరమును దయచేయుచూ బయలుపరుస్తున్నాడు. క్రీస్తులో వారి నిరీక్షణను వుంచువారందరు క్షమాపణను మరియు నిత్యజీవమును పొందుకొందురు. రక్షణ, క్రీస్తులో మాత్రమే దేవుని కృపా వరమైయున్నది. (ఎఫెస్సి 2:1–10 వరకు చదవండి)

4. ఈ సందేశం సువార్తకు కేంద్రమైయుండి, అపరాధ–నిర్ధోషత్వపు సంస్కృతులలో ఫలభరితముగా ఉంటుంది. ఈ సంస్కృతిలో కూడా అనేక మంది గాయపరచబడి, ఇతరులచేత మోసపరచబడతారు, కనుక ఆ సందేశంలో దత్తత, గౌరవంను పునరుద్దీకరించుట అవసరమును బట్టి చేర్చవలసి వుంటుందని గుర్తుంచుకోండి.

**C. సువార్త యొక్క అన్వయింపు అవమానము మరియు గౌరవము**

1. ఆదాము హవ్వ దేవుని అగౌరపరిచి, వారిసొంత మహిమను వెదకి తండ్రిగా ఉన్న దేవుని మోసపుచ్చడం మీద దృష్టి నిలిపినచో వారికి సువార్త యొక్క ప్రదర్శన అవమానం– గౌరవం మీద ప్రదర్శింపబడుతుంది. వారి కళ్ళు తెరువబడగా, వారికి సిగ్గుతెలిసింది కనుక వారు వారి దిగంబరత్వమును మరియు అవమానమును కప్పుకొనుటకు ప్రయత్నించారు. వారి పాపము యొక్క ఫలముగా కుటుంబము శాపమైంది– మానవుడు (పురుషుడు) తన కుటుంబము కొరకు పనిచేయాలి మరియు స్త్రీ కుటుంబములో ఆమె సంభందాలు కలిగియుండాలి. దేవుని ముందు నుండకుండా నెట్టివేయబడ్డారు.

2. ఈ వాస్తవిక పాపము మరియు అవమానము వలన దేవుడు గర్వించునట్లు మన జీవితాలలో ఒక క్రొత్త గుర్తింపును తిరిగి నిర్మించుటకు ప్రయత్నిస్తున్నాము. అది మనము చెడ్డవారమని చూపుతుంది. మనము స్వీయ ఘనతను వెదకుతూ ఒక నూతన గుర్తింపు సృష్టిస్తూ, దేవున్ని తన మహిమను ప్రక్కన పెట్టాము. ఎంత కష్టపడి ప్రయత్నించిన పూర్వపు మహిమ తిరిగి పొందలేము– మనము నిరీక్షణలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాము. మనము వెయ్యి జీవితకాలాలు ప్రయత్నించినప్పటికి మన సొంత మార్గం ఎంచుకుంటూ విఫలమై, దేవుని మహిమను పొందలేకపోతున్నాము.

3. మన అవమానము నుండి మనలను రక్షించుటకు దేవుని యొక్క సొంత కుమారుడైన యేసు, తన మహిమను ప్రక్కనపెట్టి, తననుతాను తగ్గించుకొని ఒక మానవుడై, సేవకుడిగా వచ్చెననేది మంచి వార్తైయున్నది. ఆయన, దేవుని మహిమను ప్రత్యక్షపరుచునట్లుగా ప్రజలను విడిపిస్తూ, స్వస్థపరుస్తూ, చితికిన వారిని దేవుని యొక్క రాజ్యములోనికి ఆహ్వానిస్తున్నాడు. ఆయన తనకు తానుగా మన అవమానము, కొట్టించుకొనుట, వెక్కిరించుట, సిలువలోను భరించెను. ఆయన తన సొంత గౌరవంను, మహిమను సిలువ మీద బలియర్పణ చేశాడు గాని పునరుత్థానంలో మన అవమానమును తొలగించి దేవుని యొక్క గౌరవంను పున:స్థాపించాడు. మన నిరీక్షణ క్రీస్తులో వుంచినప్పుడు, దేవుడు మనలను దత్తత తీసుకుని మనకు ప్రథమ కుమారులుగా క్రీస్తుకిచ్చిన స్థానమిచ్చెను. మనము రాజ్యమును, ఆశీర్వాదమును, గౌరవంను స్వాస్థ్యముగా పొందుతాము. మన పేర్లు పరలోకములో వ్రాయబడినవి. ఈ నూతన ఆధిక్యత క్రీస్తు ద్వారా దేవుని యొక్క కృపా వరమైయున్నది. (ఎఫెస్సి 2:11-22 వరకు చదవండి)

**D. భయం మరియు శక్తి అన్వయింపు**

1. సమస్తమును తన శక్తిగల వాక్కుచేత సృష్టించి, ఆ సృష్టి మీద ఏలుబడి చేయుటకు, తన స్వరూపం కలిగిన ఆదాము-హవ్వలను ప్రతినిధులుగా ఉంచిన దేవునిపై దృష్టినిలుపుతూ భయం-శక్తి గలవారిగా ప్రదర్శించాలి. దేవుని యొక్క అధికారం ప్రక్కనపెట్టి మీకు మీరే అధికారం తీసుకొనమని ఆదాము, హవ్వను సాతానుడు శోధించాడు. ఏమైనప్పటికి, నిషేదించబడిన చెట్టు ఫలము తినుట వలన వారు సృష్టి యొక్క ప్రతినిధి స్థానము కోల్పోయారు, ఇప్పుడు మనము సాతాను తన అనుచరులైన తిరగబడు దూతలకు, నియమముకు బద్ధులైయున్నాము. మనము తన శక్తి మరియు మరణము యొక్క బలము క్రింద ఉన్నాము. మన జీవితాలు ఆధీనములో లేక అనేక చెడ్డ సంఘటనలు మనకు జరుగుతున్నాయి, మనము, మన జీవితాలను భయంలో గడుపుతున్నాము.

2. ఈ లోకములో అధికార ఆత్మ శక్తులకును, పాపమునకును మనము బానిసలమైయున్నామనేదే చెడ్డవార్త. మనము ఎంత మంచిగా ఉన్న, ఎంత ప్రార్థించినా, ఎన్ని ఆచారాలు పాటించిన, మనమేమి చేసిన సమస్య సరిచేయలేని స్థితిలో ఉండి మరణిస్తున్నాము. మనము ఇంకా సాతాను మరియు భయం, అస్తవ్యస్థస్థితిలో ఉన్నాము.

3. దేవుడు తన సొంత కుమారుడైన యేసును ఈ అంధకార లోకములోనికి పంపెను, ఆయన అంధకారమును జయించెననేది మంచివార్త. ఆయన సాతాను శోధన ఎదిరించి, దేవుని అధికారమును తెలియజేసి లోబడమని గుర్తుచేసెను. ఆయన సాతానును బంధించి వాడి ప్రభావం పరిమితి చేసెను. యేసు రోగులను, నిరీక్షణ లేనివారిని స్వస్థపరిచెను. ఆయన దురాత్మలను వెళ్ళగొట్టెను. ఆయన తనను తాను అన్యాయమైన విచారణకు అప్పగించుకొనెను. అతడు, దేవుని యొక్క ప్రణాళికకు సమర్పించుకొనుట వలన తాను మరణించె రాత్రి లోకపాపములు భరించే భయంను జయించెను. తరువాత ఆయన పునరుత్థానము ద్వారా సిలువ మీద మరణం జయించి, దేవుని యొక్క కుడిపార్శ్వమునకు ఆరోహణమై, తన స్నేహితులను, శత్రువులను అక్కడ నుండి ప్రభుత్వంచేస్తూ, పాలన జరిగిస్తున్నాడు. యేసు సాతాను యొక్క కార్యములు నాశనం చేసెను.

4. క్రీస్తులో మన నిరీక్షణ వుంచినప్పుడు, మనము క్రీస్తుతో తన మరణ, పునరుత్థానంలో ఐక్యపరచబడి, భయం, మరణం, పాపపు భానిసత్వము నుండి స్వేచ్ఛను పొందుతున్నాము. దేవుడు యేసు నామములో మన ప్రార్థనలకు సమాధానాలిస్తాడు. క్రీస్తులో దేవుని ప్రేమించు వారి మేలు కొరకు సమస్తము జరుగుతున్నవి. క్రీస్తు యేసులోని దేవుని యొక్క ప్రేమ నుండి మనలను ఈ విశ్వాసంలో వేరుపరిచే శక్తి ఏదిలేదు. ఆయన మనకు నిత్యజీవము నిచ్చెను, మనము తీర్పు నుండి విడుదల పొందాము. మనము ఆయనతో పరలోకమును ఏలుదుము, మరల దు:ఖము అనుభవించము. యేసుక్రీస్తులో దేవుని యొక్క కృపా బహుమానమే భయం నుండి స్వేచ్ఛ మరియు శక్తియైయున్నది. (ఎఫెస్సి 6:10-20 వరకు చదవండి)

**V. సాంస్కృతుల వ్యత్యాస పట్టికలను పున:పరిశీలించండి (అనుబంధం 1ని చూడండి)**

**VI. 6వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలు**

1. అపరాధపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
2. అవమానపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
3. భయపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
4. యేసు ఎలా మన అపరాధమును భరించెను?
5. యేసు ఎలా మన అవమానమును భరించెను?
6. యేసు ఎలా మన భయమును భరించెను?
7. అపరాధ-నిర్దోషత్వం సంస్కృతి చెప్పునదేమిటి?
8. అవమాన-గౌరవపు సంస్కృతి చెప్పునదేమిటి?
9. భయం-శక్తి సంస్కృతి చెప్పునదేమిటి?
10. సంస్కృతి ప్రకారం సువార్త యొక్క ప్రదర్శనను మన మెందుకు మార్చాలి?

# 7. వ్యక్తిగత మరియు స్నేహపూర్వక సువార్తీకరణ

## I. సంభాషణలతో సువార్తీకరణ ప్రారంభించుట

**A. కథాపూర్వకమైన సంభాషణ ప్రశ్నలు** (అనుబంధం 2చూడండి)

1. "మీ జీవితంలో మీకు అతి ముఖ్యమైన అంశాలేమిటి?"

ఎ. సహజముగా సమాధానం వారి "కుటుంబం" లేక స్నేహితులైయుంటారు. కొన్నిసార్లు, వారు "నా పని" అని చెప్పవచ్చు. కొందరు "దేవుడని" చెప్పవచ్చును. అది మంచిదే! అలా చెప్పితే దేవుని గురించి త్వరగా మాట్లాడవచ్చును. (మనము వారికి సువార్తను బోధించుటకు ప్రయత్నించడం లేదు, లోకములో వారు ఎక్కువగా దేనిని ప్రేమిస్తున్నారో తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాము. ఇలా చేయడంలో వారి "దేవుళ్ళు" ఏమిటో తెలుసుకోవచ్చును).

2. ఈ విషయాలు మీకు ఎందుకంత ప్రాముఖ్యం?

ఎ. విశేషముగా సమాధానం, అక్కడ ప్రేమ వున్నందు వలన వాటిలో అర్థమున్నది. ముఖ్యమైన అంశాలతో ఏకీభవించండి గొప్ప విషయం, లోకములో ప్రశస్తమైనవి, చాలా అరుదైనవి, నిజమైనవి ప్రేమ సంబంధాలు, కుటుంబాలలో ప్రత్యేకమైనవి అయినందువలన, అవి చాలా ముఖ్యమైనవి. మీరు మీ కుటుంబమునకు (స్నేహితులకు మొదలగునవి) లోతైన ప్రశంసలు చెప్పవచ్చును. ఆ బంధాలు ప్రత్యేకమైనవి మరియు అరుదైనవి! వారు అలాంటి సంబంధమును దేవునికి కూడా కలపవచ్చును. మీరు కూడా అదే విధానంలో సమాధానం చెప్పవచ్చును, వారి దేవుడు ప్రేమ లేక ఏమైన అయివుంటే- ప్రపంచంలో, అంత ప్రేమ లేదా మంచితనం మొదలైనవి లేవు.

3. ఈ ప్రపంచము ఏలా చెడిపోయిందో ఎప్పుడైన నీవు గమనించావా?
   - ఎ. ఈ సమయంలోనే మన విశ్వాసపు వాస్తవికత వివరించాలి!
   - బి. ఈ ప్రపంచములో ఎంత స్వార్థం మరియు సంబంధ బాంధవ్యాలలో సమస్యలున్నవో గమనించావా? అన్యాయం, నేరము గురించి ఏప్పుడైన ఆలోచించావా? దేశాలు కూడా వాటినుంచి ఏలా భయటకు రాలేకున్నవో ఆలోచించావా?

4. దేవుడు వాస్తవంగా మన గురించి ఉద్దేశించింది ఇది కాదని నీకు తెలుసా? ఆ తరువాత "దేవుని గురించి నీవు ఏమి ఆలోచిస్తున్నావు?" అని అడగండి.
   - ఎ. దేవుని గురించి వారిని మాట్లాడనివ్వండి. అది చాలా ఆసక్తికరమైనది. దేవుడు "ఒక వ్యక్తి" అనట్లయితే మీరు మాట్లాడండి, వారికి దేవుడు "ఒకవ్యక్తి" కానట్లయితే -దేవుని గురించి లేఖనాలు చెప్పు విషయాలను వారికి చెప్పండి.
   - బి. దేవుడు ప్రేమించువాడని, మంచివాడని, వారికి నిశ్చయత కల్పించండి. దేవుడు మానవుల గురించి మంచి ఉద్దేశాలు కలిగియున్నాడు, ప్రజలు అర్థవంతమైన జీవితం, ఆనందదాయకమైన జీవితం కలిగియుండాలని ఆయన ఆశపడుతున్నాడు. (యోహాను 10:10)

5. ఎలా తప్పు జరిగిందో-దేవుడు ఉద్దేశించిన జీవితం మనము ఎలా కలిగియుండగలమో అనే దానిని బైబిల్ ఏమి చెబుతుందో నేను నీతో పంచుకోవచ్చునా?
   - ఎ. నీవు కంఠస్థముచేసిన సువార్త ప్రదర్శనలలో ఒకదానిని ఉపయోగించండి.

**B. తరగతిలో అభ్యాసము మరియు హోమ్‌వర్క్** (15-20 నిమిషాలు)

1. మూడు గ్రూపులుగా విడిపోండి - ఒక సువార్తీకుడు, ఒక అవిశ్వాసి, ఒక పరిశీలకుడు.

ఎ. ఒక రైలుబండిలో ప్రయాణించేటప్పుడు ఉండే సంభాషణలా ఉండాలి. సువార్తీకుడు 5నిమిషాలు సమయంలో కథ పూర్వక సంభాషణ ప్రశ్నలు అడిగి మొదటి పాఠములోని ఒక సువార్త ప్రదర్శనను ఉపయోగించి, ఉత్తర ప్రత్యుత్తరాల రీతిలో అవిశ్వాసికి సువార్తీకుడు, సువార్తను తెలియజేయవలెను, ఆ తరువాత పరిశీలకుడు తాను గమనించిన తన అభిప్రాయమును, ప్రోత్సాహరీతిలో, చెప్పవలెను, అనగా రెండు విషయాలు బాగా చేశారు, ఒక సందర్భములోను కొంచెం మార్చుకుంటే సరిపోతుందని.

బి. అదేవిధంగా పాత్రలు మార్చుకొని మరల రెండుసార్లు చేయండి.

2. ముఖ్య గమనిక
   ఎ. ఈ సాధననే తరగతి అనంతరం హోమ్‌వర్క్‌లా కొనసాగించండి. విద్యార్థులు తరగతి సమయంనకు ముందే ప్రశ్నలను కంఠస్తం చేయనట్లయితే కొంత సమయం కంఠస్తమునకు సమయం హెచ్చించి తరువాత ప్రదర్శనలను సాధనచేయండి.

**C. కృపా సువార్తను పంచుకొనుటకు అవకాశాలు వెదకుట**

1. గ్రామాలలో వారమునకు ఒకసారి జరిగే సంతలలోగాని, లేక పట్టణాలలోని షాపింగ్‌మాల్‌లో గాని, ఒక అవకాశం వెదకి,అర్థవంతమైన సంబంధముతో సంబాషణను ప్రారంభించి రక్షణలోనికి నడిపించునట్లు చేయండి.

2. రైలుబండి, బస్సులోగాని కొన్ని గంటలు, ఒకటి, రెండు రోజుల ప్రయాణంలో ప్రజలు ఏదైన చాలా తక్కువ చేస్తారు కాబట్టి వారి ఆశక్తి చూపే వాటిలో ఒక సమయం ఇవ్వండి.

3. ఒక జతపనివానితో గాని, తరగతి స్నేహితునితో గాని కొన్ని సంవత్సరాలు ఉండి వుంటారు. జతపనివారు గాని, పర్యవేక్షకులుగాని, క్రిందపనిచేసేవారుగాని, యాథృచిక్కముగా వారు మీ జీవితంలోనికి రాలేదు!

4. మీ స్నేహితులను, పొరుగు వారిని మీ గృహమునకు ఆహ్వానించి, ఆతిధ్యమివ్వండి, ఇది సుధీర్ఘకాల సంబంధాలుగావుంటాయి.

5. ప్రత్యేకముగా క్రీస్తు మన జీవితాలలో జరిగించిన మార్పు వలన ఏమి జరుగుతుందో తెలుసుకొనుటకు బంధువులు సంతోషిస్తారు. ఇవన్ని కూడా జీవితకాలముండే సంబంధాలు.

6. మీరు కలిసేవారు : వినియోగదారులు, విక్రయించేవారు, స్కూలు ముగిసిన తరువాత పిల్లలను తీసుకెళ్ళుటకు వచ్చే తల్లిదండ్రులు, సహ బోధకులు, సహ తరగతి విద్యర్థి, స్కూల్ పనివారు.

7. సమాజిక పరిచయాలు : స్నేహితులు, విందులు మరియు సంబంధాలు, మీతో వర్తకంచేసే వినియోగదారులు, మీరు మార్గం విడిచి నూతన పరిచయాల కొరకు, ప్రార్థనపూర్వకముగా వెల్లండి.

**D. సమరయ స్త్రీ మరియు యేసు నుండి గమనికలు** (యోహాను 4)

<u>**1. సంస్కృతుల సరిహద్దులు దాటి సామాజిక ప్రజలను చేరునట్లు ఇష్టత కలిగియుండండి.**</u> యూదులు సమరయులను అసహ్యించుకుంటారు కనుక యేసు వారు చేయు దానిని తిరస్కరించి, సమరయ గుండా వెళ్ళుటకు ఇష్టపడెను. యేసు సహజముగా నీళ్ళు త్రాగాలనే అవసరతతో సంభాషణను ప్రారంభించాడు.

<u>**2. ఎవరిని తిరస్కరించవద్దు**</u>

ఎ. యేసు జీవితమును ఉదాహరణగా తీసుకోండి – ఆయన ఆమెను వేశ్య అని చెప్పడంలేదు (యోహాను 4:17–18) నిరాకరించలేదు గాని రక్షణ యొక్క సువార్తతో వచ్చెను. (యోహాను 3:17). కాబట్టి మన సువార్త ప్రయత్నాలలో పాపమునకు వ్యతిరేకముగా ప్రకటించినప్పటికి మన ప్రధాన ఉద్దేశం తీర్పు కాదు రక్షణయైయుండాలి (1కొరింథి 15:12–13), మన దృష్టి దేవుడు దయచేయు క్షమాపణపై వుండాలి (2కొరింథి 5:18–20) దేవుడు పాపులను సమాధాన పరచుటకు వెదికెను కనుక మనది సమాధాన పరిచర్యయై యుండాలి.

<u>**3. ప్రధానమైన అంశముతో నిలకడగా ఉండుట–యేసు**</u>

   ఎ. సమరయ స్త్రీ తన మీద నుండి దృష్టిమళ్ళించుటకు ఎక్కడ ఆరాధించాలని అడుగుతుంది. యేసు ఆయన ఏమైయున్నాడో, ఏమి దయచేస్తాడో అనే వాస్తవ విషయమును సంభాషిస్తూ, ఆమె ప్రశ్నలకు సమాధానమిస్తున్నాడు.

## II. సంభాషణలోనకి దేవుని తీసుకొచ్చుట

### A. దేవుని సంభాషణలు

1. దేవుని సంభాషణలు మన ఆత్మకు (ప్రాణమునకు) మంచింది. దేవుని గురించి మాట్లాడుట ఆసక్తికరం, సృజనాత్మకం, మనందరం దేవుని గురించిన సంభాషణలో ఆసక్తిని, సృజనాత్మకతను కలిగియుండాలి. సంబంధాలు లోతుగా ఉండడం గొప్ప సంగతి. దేవుని సంభాషణలు ప్రాముఖ్యంగా అనేకమంది దేవున్ని తెలుసుకొనుటకు ముఖ్యమైన మార్గంగా ఉంటాయి.

2. దేవుడు సంభాషణలో ఉన్నట్లయితే, అది తాంత్రికంకాదు, తాంత్రికత ప్రజలను దృష్టిమళ్ళిస్తుంది. అది తాంత్రికముగా మారినట్లయితే సంభాషణలో దేవుడు లేడని మీరు నమ్మవచ్చును. దేవుని మీ సంభాషణలోనికి ఎలా తీసుకుని రావాలో తెలిసినట్లయితే, ఈ సలహాలు మీకు ఉపయోగపడతాయి.

**B. ప్రజలను ప్రేమించుట**

1. మీరు అతనిని గాని లేక ఆమెనుగాని విలువైన వారుగా భావించలేని వారు ఎవ్వరు ఉండడు, ఎందుకంటే ప్రతి ఒక్కరు దేవుని స్వరూపంలో చేయబడ్డారు (ఆది 1:24-26).

"మనిషి యొక్క దుష్టత్వము బట్టి చింతించనవసరంలేదు గాని అతడు దేవుని స్వరూపము కలిగియుండాలని గుర్తించాలి. మనము మనిషి యొక్క తప్పులను కప్పి, నిర్మూలించి, ఆయనలోని దేవుని స్వరూపం యొక్క అందము మరియు గౌరవము, పరిశీలిస్తూ, అతనికి ప్రేమను పరిచయంచేసి హత్తుకోవాలి. (From the Golden booklet of the christian Life)"

2. యేసు ప్రజలను ప్రేమించెను, "ఆయన పిచ్చి జనుల సమూహామును" చూచినప్పుడు, వారి అవసరతలను ద్వేషించలేదు. "ఆయన సమూహామునుచూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి"మత్తయి 9:35.

**C. ఒక స్నేహితుని కలిసియుండునట్లు ఆశించుట**

1. మరొకరితో గొప్ప సంభాషణ వలన స్నేహం నిర్మించబడుతుంది.

2. "స్నేహితులుగా చేసుకోవాలను కొంటే మతం లేక రాజకీయాల గురించి చర్చించవద్దు" అని ఒకరంటారు. కాని దానికి వ్యతిరేకమైనది సత్యమని మనం చెప్తాము. ఒక వ్యక్తిని బాగా తెలుసుకోవాలంటే, ఆ వ్యక్తికి ఏది ప్రాముఖ్యమో తెలుసుకోవాలి. వారి మూడ నమ్మకాలు మరియు ధృడ విశ్వాసములు, స్నేహంలో నిష్కాపట్యమును ఉంటుంది. ఒకరు దేవుని గురించి నమ్ముతున్నాడా లేక నమ్ముట లేదా అనేది వారు ఎవరనేది తెలుపుతుంది. నిజమైన స్నేహితులు వారి నమ్మకాల గురించి మాట్లాడుకుంటారు ఎందుకంటే వారి నమ్మిక వారి స్నేహమునకు, వారికి ముఖ్యం కాబట్టి.

**D. మొదటిగా వ్యక్తిని ఉంచండి వారి వాదనకాదు.**

1. ఆసక్తిగాని, సృజనాత్మకతగాని, ఏదైనా ప్రశస్తమైనది ప్రజలే ముందు, తరువాత మాత్రమే వారి ఆలోచనలు. ఒక వ్యక్తి ఎవరికి విలువనిస్తున్నాడో మరియు ఏమినమ్ముతున్నాడో అనేది మంచి సమయంలో తెలుసుకోండి. మీరు వాదనను జయించడం లేదు, మీరు మరొకవ్యక్తి ప్రమాణంలో సహాయపడుతున్నారు. వారి యొక్క ప్రత్యేకతను వారికి తెలియజేస్తున్నారు. దేవుని గురించి వారిని మేల్కొల్పండి.

**E. దేవుడు ఎక్కడ మాట్లాడుతున్నాడో వివరించుట.**

1. ఒక వ్యక్తి నిత్య సత్యమును వెదకుతున్నట్లయితే దేవుడు వారి హృదయాలలోనే దానిని ఉంచెను. "దేవుడు శాశ్వత కాల జ్ఞానమును నరుల హృదయమందించి యున్నాడు" అని ప్రసంగిలో సొలోమోను వ్రాస్తున్నాడు. ఒక వ్యక్తి దేవున్ని వెదకుతున్నట్లయితే ఆ వ్యక్తి దేవుడు తన అతిథిగా ఆహ్వానిస్తున్నాడని నమ్మవచ్చును.

**F. మీరు కథను చెప్పి వారి కథను చెప్పమనండి**

1. మీ జీవిత కథను చెప్పుతుండగా వ్యతిరేకించేవారు ఉండరు. కొన్నిసార్లు వారు సంతోషముగా వారి జీవితం పంచుకుంటారు. మీ జీవిత కథ వారిని ఆలోచించునట్లు ప్రోత్సహించి, స్పందించునట్లు ఆహ్వానమైయుంటుంది. పౌలు యొక్క సాక్ష్యం అపొస్తలుల గ్రంథములో మూడుసార్లు వుంటుంది. దాని అర్థము అతడు, తన జీవిత సాక్ష్యం తదేకముగా చెప్పేవాడు. అది క్రీస్తులోని అతని కృపను మరియు దేవుని గురించి మాట్లాడుటకు అవకాశం దయచేస్తుంది.

" అనే పదము యొక్క ఆంగ్ల అనువాదమే "ప్రత్యక్షత" దాని అర్థము మరుగైయున్న దానిని బయలుపరుచుట, ఒక మంచి సంభాషణ ప్రత్యేకించి దేవుని గురించిన, జ్ఞానము, తెలివి, సత్యమునకు నూతన మార్గానికి ద్వారం తీస్తుంది.

2. "Epiphano" "ఇపిపానో" అనే గ్రీకు పదము యొక్క అనువాదమే "వెలిగింపు" దాని అర్థము వెలుతురు చేత నింపబడి వుంటుంది. ఒక గొప్ప ఆలోచనను పంచుకున్నప్పుడు "వెలుగు" ఎలా వెళ్ళుతుందనే దాని గురించి మాట్లాడము. దేవుని సంభాషణలు వెలిగింపును తెచ్చి వెలుతురును వ్యాప్తిచేస్తుంది. ప్రతి ఒక్కరి కళ్ళలో దానిని చూడవచ్చును.

**H. మీ నమ్మకాలు మరియు విశ్వాసాలను బయలుపరచుట.**

1. ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక నమ్మకాలను గౌరవించుట వలన దేవుని గురించి ఒక మంచి సంభాషణ మొదలౌతుంది. ఒక గొప్ప సంభాషణలో "క్రీడాస్ఫూర్తి" ఏర్పడినట్లయితే గౌరవం, వినడం ఉంటుంది. నీవు మాట్లాడే వ్యక్తికి నీ నమ్మకపు సత్యం ఎన్నడూ నిరూపణ కాదు. ఒక క్రైస్తవుడిగా నీ సందర్భములో మీ ఆలోచనలన్ని దేవుడున్నాడనే దృక్పథములో నుండే ఆలోచనలు వస్తాయి.

2. మీరు మతమును ఉపయోగిస్తున్నారు "అది సరైనవిదానం కాదని" ఒకరు వాదించవచ్చును. వారు నమ్మకమును దాచిపెట్టి, త్రోసిపుచ్చినట్లయితే అది సరైనది కాదని మనము చెప్పవచ్చును. మనలో ఎవ్వరు కూడా నమ్మకం లేకుండా మొదలుపెట్టలేము. ఒక చేప నీటిలో ఈతకొట్టుట కంటే మనకు వీటి గురించి ఎక్కువగా తెలియకపోయినా మనందరికి అంతర్భావము నమ్మకాలు మరియు అపోహాలు ఉంటాయి.

**I. మంచి ప్రశ్నలు అడుగుట నేర్చుకోండి**

1. ఒక మంచి ప్రశ్న మనలను మేలుకొల్పునట్లు వుంటుంది. ఉదా– ప్లేటో తన వ్రాతలన్నియు సంభాషణ రూపములోనికి మార్చెను. ఈ సంభాషణలన్ని చేదించే ప్రశ్నలతో నిండివుంటాయి, అతని ఉద్దేశమంతయు, తన శ్రోతలను ఏది సత్యము ఏది మంచిదనే స్వచ్ఛమైన ఆలోచనకు నడిపించడమే. యేసు కూడా ఇలాంటి పద్ధతినే అనుసరించాడు. ఉదాహరణకు భావి దగ్గర సమరయ స్త్రీని అతడు కలిసినప్పుడు ఆమెతో పై విషయాలు మాటల నుండి లోతైన సంభాషణలోనికి తీసుకుని వెళ్ళాడు. దీనిని యోహాను సువార్త 4వ అధ్యాయంలో చూడవచ్చును.

**J. అవకాశాల కొరకు ప్రార్థించుట**

1. "నేను ప్రార్థించినప్పుడు రెండువైపుల పని జరుగుతుందని" ఒక వ్యక్తి అంటాడు. సంభాషణలో దేవున్ని తీసుకొని వచ్చే అవకాశాల కొరకు మనం ప్రార్థించినప్పుడు, మనము వారి మధ్యలో ఉన్నట్లు గమనిస్తాము, అది ప్రమాదవశాత్తో కాదు. అయితే అది "దైవిక నిర్ణయం" దేవునిలో ఉంటూ, ఆయన సందేశమును నేను పొందుకొని మరొకరికి చెప్పుచున్నాను. ఎంత గొప్ప భాగ్యము. "ఆయన మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై, యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. (1తిమోతి 2:4).

**III. సువార్తీకరణ బైబిల్ అధ్యయనాలు**

**A. వాక్యం మరియు ఆత్మ**

"ఏలయనగా దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి, అనగా మా సువార్త, మాటతో మాత్రముగాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మాకు తెలియును..." (1థెస్స 1:4–5).

"మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగా మిక్కటముగాను ప్రేమించుడి" (1పేతురు 1:23)

1. ఆత్మ ప్రధానంగా సువార్త యొక్క వాక్యము ద్వారా ప్రజలను మారుస్తుంది. కొంతమంది మొదటిసారి యేసు గురించి మాట్లాడినప్పుడే మార్పుచెందుతారు గాని కొంతమంది ప్రజలు అనేక సార్లు సంభాషిస్తే గాని మారడం జరగదు. (అపొ 17:32–34)

2. సువార్తీకరణలో వారిని బాగా కలవాలనుకుంటే నూతన విశ్వాసులను, అన్వేషకులను, మీ ప్రార్థన కూడికలకు గాని లేక గృహ సంఘాలకు గాని, ఆహ్వానిస్తే, వారి ఆరాధన, వాక్యం, సహవాసంలో క్రీస్తును, అనుభవించగలరు. ఎక్కువగా తెలుసుకోవాలని ఆశించేవారిని, సువార్తీకరణ బైబిల్ అధ్యయం తగిన స్థలమౌతుంది. అది ఒకరొకరిగా గాని లేక అన్వేషకుల చిన్న గుంపుగా గాని ఉండవచ్చు.

**B. క్రీస్తు యొక్క జీవితం**

1. సువార్తీకరణ బైబిల్ అధ్యయమును యేసు మరియు ప్రార్థన గురించే. యోహాను సువార్తతో ప్రారంభించడం మంచిది. అన్వేషకులు సువార్తను పూర్తవునట్లుగా క్రీస్తు యొక్క ఔనత్యమును అనుభవించి చదవగలరు.

2. ప్రతిసారి కలవాలనుకున్నప్పుడు ఒక్కొక్క అధ్యయం ధ్యానించండి. పెద్దగా చదివి, ప్రశ్నలు అడిగి, విషయాలు చెప్పుటకు స్థిరపడండి. ఆరంభములోను, ముగింపులోను ప్రశ్నలు అడగండి– "ఏమి చూస్తున్నారు?" సర్వలోకమునకు రక్షకుడైన యేసును చూచునట్లు మార్గనిర్దేశం చేయండి. యేసు యొక్క ఆశ్చర్యకరమైన శక్తి రోగాల మీద, దురాత్మల మీద పూర్తిగా బయలుపరచబడింది. ఆయన ప్రేమ, కనికరం వాటిలో చూడవచ్చుని చెప్పండి. ఆయన మరణ, పునరుత్థానము మనకు రక్షణ తెచ్చాయని చెప్పండి.

3. యోహాను సువార్తతో పాటు ప్రభువు ప్రార్థన కూడా నేర్పించండి. మూడవ పద్ధతిని ఉపయోగించండి– మూడుసార్లు చర్చించినట్లు, మూడుసార్లు ప్రార్థించినట్లు, మూడు సార్లు భోదించునట్లు చేయండి. ఉదాహరణకు మొదటిసారి మీరు కలసినప్పుడు "పరలోకమందున్న మా తండ్రి" అనే ప్రార్థన యొక్క మాటను భోదించండి. 5నిమిషాలు బోధించిన తరువాత తండ్రి ఎవరో, ఆయనకు ఎందుకు ప్రార్థించాలో 5నిమిషాలు వారితో చర్చించండి. ఆ తరువాత 5నిమిషాలు కలిసి ప్రార్థించండి. ABC యొక్క ప్రార్థనను గుర్తుంచుకోండి – పెద్దగా, క్లుప్తంగా క్రీస్తు– కేంద్రీకృతంగా ప్రార్థించండి. మీ ప్రార్థనను క్లుప్తముగా ఉంచిన వారు ఆయాసపడకుండా వుంటారు.

## IV. 7వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలు

1. జీవిత కథపూర్వక ప్రశ్నల సంభాషణలేమిటి?
2. సువార్తను పంచుకొనుటకు కొన్ని అవకాశాలేమిటి?
3. యోహాను సువార్త 4వ అధ్యాయములోని అవకాశాల నుండి గమనించిన మూడు విషయాలేమిటి?
4. దేవుని సంభాషణను మనమెందుకు కలిగియుండాలి?
5. మన సొంత సాక్ష్యమును మనమెందుకు చెప్పాలి?
6. అనుసరించుటకు మంచి పద్ధతి ఏమిటి?
7. సువార్తీకరణ బైబిల్ అధ్యయనాల యొక్క ప్రాథమిక దృక్పథమేమిటి?

# 8. అభ్యంతరాలను అధిగమించుట

## I. సాధారణ సూచనలు

"విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము, దేవుని యొద్దకు వచ్చువాడు ఆయనయున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా" హెబ్రీ 11:6

### A. ముఖ్యముగా జ్ఞాపకముంచుకోవలసినవి

1. ఇతర ప్రజల నమ్మకాలను, ఖండించవద్దు (లేక) విమర్శించవద్దు, తీర్పుతీర్చ వద్దు, వాదించవద్దు, మన లక్ష్యం వాదన గెలవడం కాదుగాని ప్రేమతో ఒకరిని మార్చుట.
2. క్రీస్తు యొక్క కార్యం, వ్యక్తికి తెలియజేయు సువార్త యొక్క మూల అంశాలు పై దృష్టినిలుపుట.
3. ప్రజల విశ్వాసాలు వింటూ, వారిని మాట్లాడనివ్వాలి.
4. వారు మాట్లాడుట ముగించిన తరువాత సువార్తను పంచుకోండి.

### B. అభ్యంతరాలు ఎదురైనప్పుడు మీరు మనస్సున ఉంచుకోవలసినవి.

1. దేవుని యొక్క ఉనికిని వాదన ద్వారా నిరూపించలేము. విశ్వాసము అవసరమైనది కనుక వాదించవద్దు. (హెబ్రీ 11:6, యోహా 20:29)

2. ప్రతి వ్యక్తి ఆత్మీయంగా పుట్టకముందు, వారి పాపములో ఆత్మీయంగా మరణించి యున్నారు, (ఎఫెసి 2:1), కాబట్టి పరిశుద్ధాత్మ చేత వారి హృదయాలు నూతనపరచనంత వరకు సువార్త సందేశం బుద్ధిహీనతగానే ఉంటుంది. (1కొరింథీ 2:14), కనుక అభ్యంతరాలకు ఆశ్చర్యపోవద్దు, ప్రతి ఒక్కరికి సువార్త పట్ల అంతే అభ్యంతరాలుంటాయి.

3. ప్రజలు పలుమార్లు వారి మనస్సులలో ఆటంకముతో ఇబ్బందులు పడుతుంటారు, మీరు ఓర్పుతో ఉన్నట్లయితే వాటిని అధిగమించవచ్చును.
ఉదా:- పౌలు ఎక్కువకాలం ప్రజలతో "తర్కిస్తూ" వుండెనని చెప్పబడెను. (అపొ 17:2-17 మరియు అపొ 18:4)

4. పరిశుద్ధాత్మ యొక్క విశ్వాసము క్రింద వున్నవారు పలుమార్లు మానసిక అభ్యంతరములు ఉన్నందువలన వారిని విడిచిపెట్టకూడదు. (మీకు కూడా అభ్యంతరాలు వుంటాయని గుర్తించుకోండి)

5. ప్రతి ఒక్కరు ప్రత్యేకం. నీవు మాట్లాడే వ్యక్తి హిందువు, వారు నమ్మేది హిందుత్వం అయినంత మాత్రాన నీవు అర్థము చేసుకోగలవని ఆశించవద్దు. లేక ఒకవేళ వారు ఇస్లామీయులు అయితే వారి గురించి నీకు అంతా తెలుసని, నీవు ఇస్లాము అర్థముచేసుకున్నావని అనుకోవద్దు. నీ స్నేహితులు వారి పిలిచే దానిని బట్టి వారు ఏమి నమ్ముతారో, అది నీకు తెలుసని ఊహించవద్దు. మతము లేక ఒక క్రమబద్ధమైన ఆలోచనల వలన లోకము నిండుకొని వుంది కాబట్టి ఎక్కువమంది అనేక నమ్మకాలతో ఉంటారు.

6. ప్రభువు నిన్ను సువార్త యొక్క ఏకైక సాక్షిగా మార్చి అనేక సాక్ష్యాలుగా ఉపయోగించును. నీవు వారితో మాట్లాడిన తరువాత, వారు క్రీస్తును అంగీకరించకపోతే నీవు విఫలమైనట్లు కాదు. వారు క్రీస్తుని అంగీకరించకపోవచ్చు (లేదా) మీ సంభాషణ వారు భవిష్యత్‌లో క్రీస్తును అంగీకరించునట్లు సిద్ధపరచాలి, దేవుని కృప త్రోసిపుచ్చలేనిది, ఆయన తన దగ్గరకు పిలుచువారందరు, వస్తారు, (1కొరింథి 3:5-6, యోహాను 6:39). ప్రభువు ప్రస్తుత సంభాషణను మీరు సువార్తీకరణను మెరుగుచేసుకొనుటకు అని కూడా అనుకునే అవకాశం ఉంది.

### C. అభ్యంతరములను ఎలా అధిగమించాలి.

**1. సిద్ధపడి వుండుట.** సువార్త సంభాషణ అవకాశాల కొరకు ప్రార్థించుట, అభ్యంతరములకు జవాబులు, సువార్త విషయాలు, లేఖనాలు తెలుసుకొనుట. అభ్యంతరములకు సమాధానాలు ఇచ్చినప్పుడు అవకాశమునప్పుడల్లా బైబిల్‌ను ఉపయోగించండి. బైబిల్ యొక్క అధికారంను స్థాపించునట్లు లేఖనాలలోకి ఆవ్యక్తిని తీసుకెళ్ళి, బైబిల్ దానంతట అది మాట్లాడితే మంచిది.

**2. అనుకువగా ఉండుట.** మీ మనస్సులో మరొక పనికొరకు ఆలోచన ఉన్నప్పుడు దేవుడు సువార్తను పంచుకొనుటకు అవకాశమిచ్చును (యోహాను 4లో శిష్యుల ఆలోచన మధ్యాహ్నపు భోజనం కొనాలనేది, అయితే యేసు దాహమేస్తుందని సమరయ స్త్రీతో మాట్లాడుతున్నాడు)

**3. ఆసక్తిగా ఉండుట.** మీరు సువార్తను పంచుకున్నప్పుడు, దేవుని యొక్క శక్తి నెరవేర్చబడి, తన ఉద్దేశాలు స్థిరపరచబడతాయి. (రోమా 1:15-16 మరియు సువార్త యొక్క శక్తిలో ఆధారపడి పౌలు సువార్తను ప్రకటించుటకు ఆసక్తి కలిగియున్నాడని గమనించండి)

**4. వివేకము, సాత్వికము కలిగి ఉండుట.** మీరు ఆటంకములను ఎదుర్కొనప్పుడు సమాధానము ఇచ్చే ముందు ఆలోచించండి. మీకు మీరుగా ఈ ప్రశ్నలు అడగండి.

**ఎ. నేను ఈ వ్యక్తిని ప్రేమిస్తున్నానా?** ఇది మరొక పరిచర్య అవకాశముగా భావిస్తున్నావా లేక ప్రేమతో సత్యమును పంచుకుంటున్నావా? వాదనను "గెలవాలని" ప్రయత్నిస్తున్నావా? లేక క్రీస్తు యొక్క ప్రేమను పంచుకుంటున్నావా? మీరు మాట్లాడే వ్యక్తి మీకు కష్టమనిపించినప్పటికి మీ హృదయంలో ప్రేమను ఇచ్చునట్లు దేవుని సహాయం కొరకు ప్రార్థించండి.

**బి. స్పష్టతనిచ్చే ప్రశ్నలు అడుగుట.** స్పష్టమైన ప్రశ్నలు అడుగుట వలన అభ్యంతరములను అవగాహన చేసుకొనునట్లు నిశ్చయించండి. హిందువులు కొన్నిసార్లు "పునర్జన్మ" గురించి మాట్లాడతారు గాని మనము అనుకున్నట్లుగా హృదయం యొక్క తిరిగి జన్మించుట కాదుగాని మరొక జన్మ అవతారం గురించి ఆలోచిస్తుండవచ్చును. యేసు యొక్క పరిచర్యను చూచినప్పుడు, ఆయన అభ్యంతరములను అధిగమించుటకు ఉపయోగించిన రూపము చూడవచ్చును. ఆయన ప్రజల అభ్యంతరముల ద్వారా మాట్లాడుటకు ప్రయత్నించలేదు. ఆయన వారి ఆత్మీయ విషయాలు లోతుగా ఆలోచించునట్లు, ప్రోత్సహిస్తూ, వారికి సంబంధించిన ప్రశ్నలే ఎక్కువగా అడిగెను. మీరు సువార్తలను చదువుతూ వుండగా యేసు ప్రశ్నలతో ఏమిచేశాడో జాగ్రత్తగా గమనించి, ప్రజల యొక్క అభ్యంతరములను మీరు సొంతగా ఎదుర్కొనునట్లు కొన్నింటిని సాధన చేయండి.

**సి. నాకు వారి ప్రశ్నలకు సమాధానాలు తెలుసా?** మీకు తెలియనట్లయితే మరొక పాస్టరుని, లేక అనుభవశాలిని, లేక సంఘ నాయకుని సలహాను అడగండి. జవాబు తెలియదని ఆ వ్యక్తికి చెప్పండి గాని నీవు ఆ వ్యక్తిపట్ల శ్రద్ధవహిస్తావు కనుక సరైన జవాబును కనుగొనునట్లు కొంత సమయాన్ని గడపాలి. ఊహించనివి ఎదురైనప్పుడు వాటిని ప్రేమ జయిస్తుంది.

**డి. ఈ విధమైన ఆటంకములు ఈ వ్యక్తి ఎందుకు లేవనెత్తుతున్నాడు?**

1. నీవు మాట్లాడే వ్యక్తి తన ప్రశ్నపట్ల లోతైన భాధ కలిగియుండవచ్చు కనుక అవకాశమున్నంత వరకు జాగ్రత్తగా ప్రేమించండి, స్పష్టపరిచే సువార్త హృదయాలను మార్చగలదు. అందును బట్టి వారి అభ్యంతరముల గురించి మాట్లాడునప్పుడు వారితో సాత్వికముగా ఉండండి.

2. నీవు మాట్లాడేవ్యక్తి! క్రీస్తంటే అసలు ఇష్టములేదు, అయితే అతడు కేవలం సవాలుగా ఉన్నాడని మీకు అనిపించిన యెడల, ఆవ్యక్తికి నీ గురించి తెలియపరచుకొని అతనికి ఆసక్తి ఉంటే క్రీస్తు గురించి మాట్లాడుటకు మరొకసారి సమయం ఇవ్వమని అడిగిన తరువాత సంభాషణ ముగించండి.

3. ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ ఒప్పింపు క్రింద ఉండి విషయమును మార్చుటకు ప్రశ్నలు అడుగుతుంటే (సమరయస్త్రీ సంభాషణను ఆరాధన అంశమునకు మార్చినట్లు యోహాను 4:18-22 చూడండి) ఓర్పు కలిగి ఉండుడి.

4. క్రీస్తును వారు స్వీకరించుటకు ఇష్టపడుతున్నారు గాని నీవు అభ్యంతరములను అధిగమించలేకున్నావు, మత్తయి 19లో ధనికుడైన అధికారి "తన సంపదను బట్టి చింతతో తిరిగివెళ్ళే"నని గుర్తుంచుకోండి. అతడు ఆత్మీయంగా గొప్ప ఆసక్తి కలిగియుండవచ్చును గాని, అతని జీవితపు విలువ సువార్తచేత అభ్యంతర పరచవచ్చును. అది కేవలం తన హృదయంలో పరిశుద్ధాత్మ యొక్క క్రియ ఆ పరిస్థితిని జయించునట్లు చేయగలడు. వ్యక్తిగతమైన అభ్యంతరములతో ఉన్న ఆ వ్యక్తి గురించి ప్రార్థించుట మానవద్దు.

5. ఆత్మీయ శాంతి, విశ్రాంతిని కేవలం క్రీస్తు క్షమాపణ సువార్తలోని మాత్రమే దయచేయబడుతుంది. హిందూమతం నుండి మారుమనస్సు పొందిన భక్తసింగ్ అనే సువార్తీకుడు "మీ హృదయంలో శాంతి మరియు విశ్రాంతి పాపముల యొక్క క్షమాపణ గురించి హిందువులతో నేను మాట్లాడినప్పుడు, వారు ఎన్నడూ వినకుండా నేను అపజయం పొందినట్లు లేను" అని చెప్పెను. (Hessel grave, David, Comminicating Christ Cross-calturally, 2ondervan, 1978)

## II. సాధారణమైన అభ్యంతరాల సమాధానాలు

### A. పునరుత్థానం ఒక కల్పితం

1. క్రైస్తవ్యం సత్యమని చెప్పుటకు యేసు మరణం నుండి పునరుత్థానం చెందాడనేది ఒక ప్రాథమిక నిరూపనైయున్నది. 1కొరింథి 15:17లో క్రీస్తు లేపబడని యెడల మా విశ్వాసము వ్యర్థమే మరియు మనమింకను పాపములో ఉన్నాము అని చెప్పుచున్నాడు.

"నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని, అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారం మూడవదినమున లేపబడెను. ఆయన కేఫాకును, తరువాత పండ్రెండుగురికిని కనబడెను. అటుపిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను వీరిలో అనేకులు ఇప్పటి వరకు నిలిచి యున్నారు, కొందరు నిద్రించిరి, తరువాత ఆయన యాకోబుకును, అటు తరువాత అపొస్తలుల కందరికిని కనబడెను. అందరికి కడపటి అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను" (2కొరింథి 15:3-8).

ఎ. పునరుత్థానం పాతనిబంధన లేఖనముల వలన ధృవీకరించబడుతుందని పౌలు చెపుచున్నాడు.

బి. యేసు ఒక్కసారే 500మందికి కనిపించెను. కొందరు మరణించారు కాని ఎక్కువమంది బ్రతికివున్నారని ఆయన చెప్పుచున్నాడు. మరొక విధంగా చెప్పిన వారు సాక్ష్యులైయున్నారు, వెళ్ళి వారిని అడగండి ఐదువందలనేది ముఖ్యమైన సంఖ్య- అది కల్పితంకాదు, ఒక దర్శనంకాదు లేక ఒక ఎండమావి కాదు.

సి. యేసు తన సహోదరుడైన యాకోబుకు కనిపించెను. యేసు పిచ్చివాడని, తన సొంత కుటుంబమే నమ్మినదని సువార్తలు చెప్పుచున్నవి. తన సహోదరుడైన యాకోబునకు కనిపించడమనేది ఒక ప్రాముఖ్యమైన సంఘటన మరియు లేఖనాల రచయిత, యెరూషలేము సంఘ నాయకునిగా యాకోబు మారిపోయెను.

డి. యేసు పౌలునకు కనిపించెను ఇతరుల సాక్ష్యాలను బట్టి రోమా అధికారికి పౌలు సువార్తను చెప్పి తన జీవితమును ప్రమాధములోనికి నెట్టుకోవడం లేదు, తనకు తానే ప్రత్యక్ష్య సాక్షియైయున్నాడు.

2. మత్తయి 28:11-15లో సమాది కాపలదారులు నిద్రించుచుండగా శిష్యులు శరీరము (దేహం) దొంగిలించారని యూదా నాయకులచేత ఒక తప్పుడు వార్త వ్యాప్తి చేయబడింది. ఇక్కడ రెండు సమస్యలున్నవి-వారు నిద్రిస్తున్నట్లయితే శరీరమునకు (దేహం) ఏమి జరిగిందో వారికి ఎలా తెలిసింది? రెండవది- కేవలము వారు నిద్రిస్తే మరణమే వారికి శిక్ష ఈ మనుష్యులు వైఫల్యాన్ని అంగీకరించడానికి అవకాశం లేదు. (అపొ 12:19).

3. పునరుత్థానము ఒక కల్పితమైయుంటే, అది నమ్మశక్యం కాని ఒక దురాలోచనై యుండాలి. పౌలు చెప్పినట్లు 500 సాక్ష్యులు వున్నారంటున్నాడు. అంత మాత్రమేకాదు పన్నెండు మంది అపొస్తలులు 40రోజులు సంపద, సుఖము లేకుండా, వ్యక్తిగతముగా, సహవాసము చేయుచు, విపరీతమైన హింస మధ్యలో పునరుత్థానం గురించి ప్రకటిస్తూ గడిపారు. పునరుత్థానం ఒక మోసపూరితమైనదని ఏ ఒక్కరు కూడా ఎన్నడూ అనుకోలేదు. వారు అది విశ్వసించారు ఎందుకంటే పునరుత్థానమైన యేసు శరీరమును వారు తాకారు, ఆయన వారితో కలసి తిన్నది చూశారు, కాబట్టి సాక్ష్యులైయున్నారు. ఆయన భూతమో లేక అవతారమో కాదుగాని పునరుత్థానుడైన మానవుడు.

4. మహ్మద్ మరణించాడు - మీరు అతని సమాధిని దర్శించవచ్చును. మోషే మరణించాడు, బుద్ధుడు మరణించాడు, యేసు మాత్రమే పునరుత్థానుడై లేచి జీవించియున్నాడు.

### B. క్రైస్తవులు విశ్వశించినట్లుగా దేవుని దగ్గరకు ఒకే ఒక్క మార్గం కాదు.

1. దేవుడు తన సృష్టి నుండి వేరుగా, భిన్నముగా ఉన్నాడు, తన సృష్టి ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి దేవునితో సంబంధమును చెడగొట్టుకుంది, తద్వారా మనము భయం, అవమానం, అపరాధము వలన భాదపడుతున్నాము. ప్రజలు విడిపోయిన ఈ సంబంధమును తిరిగి ఆత్మీయ ఆచారాలు, మంచిపనులు, మతపరమైన యోగ్యతల ద్వారా సరిచేయుటకు చరిత్ర అంతటా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. (ఇస్లాం, హిందూమతం, భౌద్ధమతం, జైనమతం, మొదలగునవి) యేసు తనకుతానే దేవుడైయుండి మనలను తనతో సంధిచేసుకొనుటకు వచ్చెను (2కొరింథి 5:18-21). మన సొంత నీతి చాలినదికాదు. దేవుడు కోరుకునే నీతిని ఆయనే క్రీస్తులో దయచేసెను. (రోమా 1:16-17). ఆయన మరణమును జయించుట వలన మన అవమానమును, అపరాదమును భరించెను.

2. కాబట్టి యేసు తనకుతానే, ఆయనే మార్గమని, సత్యమని, జీవమని చెప్పెను. మరియు ఆయనే దేవుని దగ్గరకు ఏకైక మార్గం (యోహాను 14:6). యేసే ఏకైక మార్గం ఎందుకనగా మనమందరము దేవునితో సంధిచేయబడ వలసినవారము, దానిని ఆయనే దయచేసెను. నేను కాదుగాని, యేసే ఏకైక మార్గమని చెప్పెను మరియు తానే దేవుని దగ్గరకు మార్గమని భోదించెను. యేసు బోధించినది ఒకవేళ అసత్యమైనట్లయితే ఆయన ఎంతమాత్రము దేవుని దగ్గరకు మార్గమైయుండడు, ఆయన అబద్ధీకుడు, పట్టించుకోవలసిన అవసరలేదు. ఆయన వాస్తవమైనట్లయితే ఖచ్చితముగా ఆయనను వెంబడించాలి. యేసు యొక్క పునరుత్థానము బట్టి, దేవుని దగ్గరకు తానే మార్గమని నేను నమ్ముచున్నాను.

**C. యేసుక్రీస్తు ప్రత్యేకమైనవాడు కాదు.**

1. యేసు విష్ణుమూర్తి అవతారంలాగా బ్రహ్మయొక్క మరొక ప్రత్యక్షతని లేక అవతారమని కొందరు నమ్ముతారు. యేసు ఒక ప్రవక్తని దేవుని దగ్గరకు మార్గం భోదించే ఒక మతపరమైన నాయకుడని మరికొందరి నమ్మకం. అయితే యోహాను సువార్త అధ్యయనం వలన యేసు ఒక ప్రత్యేకమైనవాడని చూపుతుంది.

ఎ. ఆయన మాత్రమే మానవుని రూపంలో దేవుని యొక్క కుమారునిగా శరీరదారియాయెను. యేసు సంపూర్ణ మానవుడు, సంపూర్ణ దేవుడు (యోహాను 1:1-18, మార్కు 1:1, లూకా 3:23, రోమా 1:1-7, కొలస్స 2:9-15, 1యోహాను 1:1-3).

బి. యేసు జీవిత చరిత్రను లేఖనాలు, చరిత్రకారులు ఒక కల్పితం గాను లేక పురాణముగానో కాదుగాని వాస్తవిక చరిత్రగా నమోదుచేసెను.

సి. యేసు లోకమును ఖండించుటకో లేక నాశనం చేయుటకో కాదు గాని "రక్షించుటకు" వచ్చెను (యోహాను 3:16)

డి. యేసు ఇతరులు వారి సొంత రక్షణ ఎలా పొందగలుగుతారని బోధించే దానికన్న తానే రక్షణకు ఏకైక మార్గమని సూచించెను. (యోహాను 14:6).

ఇ. యేసు ఎన్నడూ, రక్షణ యొక్క మార్గంగా ధర్మం పాటించమని ధర్మం చేయమని భోదించలేదు గాని ఆయనలో విశ్వాసము వలన జరుగుచుందని చెప్పెను. (యోహాను 3)

ఎఫ్. యేసు మరణం నుండి శరీరం రూపంలో లేచెను, ఆయా సమయంలో ఆయా ప్రజల వలన సాక్ష్యం చెప్పబడెను.

2. నీవు సాక్ష్యమిస్తున్న వ్యక్తితో కలసి యోహాను సువార్త చదువుతున్నప్పుడు యేసు ఇతర మతస్థులలో వారికి తెలిసిన లాంటివారు ఎలా కాదో వారికి తెలిపి సహాయపడండి.

**D. ఇతర అవతారులులాగానే యేసు కూడా దేవుని చేత పంపబడిన ఒక అవతారం.**

1. హిందు అవతారాలతో పోల్చి క్రీస్తు యొక్క ప్రత్యేకతను చాటే ఒక వివరణాత్మకమైన సమాధానమిది.

ఎ. అవతరాలు దేవునిలో కొంత భాగమే ప్రత్యక్షమౌతుంది, యేసుక్రీస్తు ఒక్కడే దేవుని యొక్క సంపూర్ణ శరీరధారి, ఆయనయందు "దేవునియొక్క సర్వసంపూర్ణత" కలిగియుండెను. (కొలస్సి 1:19)

బి. అవతారాలు దుష్టులను శిక్షించుటకు వచ్చెను, క్రీస్తు వారిని రక్షించుటకు వచ్చెను.

సి. అవతారాలు పలుమార్లు జరిగాయి, శరీరధారి ఒకే ఒక్కసారి జరిగింది.

డి. అవతారాలు కేవలం దేవుని యొక్క ప్రత్యక్షతలే, పురాతన సంప్రదాయ హిందు ప్రకారం అవతారాల యొక్క పాదముద్రలు భూమిని తాకలేదు మరియు పాదముద్రలు వదిలి వెళ్ళలేదు గాని క్రీస్తులో నిజమైన మానవుడుగా వచ్చినట్లు కనుగొనవచ్చును. అవతారం యొక్క ఆలోచనలో దేవుడు కేవలం లోకములో ప్రత్యక్షమయ్యేవాడు. అంతేగాని ఆయన పిల్లవాడిగా పుట్టి, భౌతిక శరీరము కలిగియుండే వాడుకాదు.

2. అవతారం యొక్క ఆలోచనలో లోకములోని తక్షణ సమస్యలను పరిష్కరించుటకు పురాతన దేవుళ్ళు ప్రత్యక్షమయ్యేవారు కాని దేవుడు మానవ చరిత్రలోనికి ప్రవేశించి అన్ని కాలాలకు సరిపడునట్లు తన పని సంపూర్తిచేసెను.

**E. క్రైస్తవ్యము పాశ్చత్యమతము మరియు వలసుల యొక్క మతమైయున్నది.**

1. క్రైస్తవ్యం ఈశాన్య మతం, అబ్రహాము పురాతన దక్షణ బబులోను ప్రాంతము నుండి వచ్చిన మొదటి హెబ్రీయుడు. అతడు తరువాత కనానుకు వెళ్ళెను (పురాతన పాలస్తీన). యేసు ఆసియా ప్రాంతపువాడు. ఆయన అబ్రహాము యొక్క కుమారుడైన యూదుడు. మధ్య ఈశాన్య ప్రాంతమైన పాలస్తీనలో యేసు పుట్టి సిలువవేయబడి, పునరుత్థానము చెందింది. (ఈ రోజున అది ఇశ్రాయేలు అనబడుతుంది) ఆయన పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకు యెరూషలేము మొదలు ప్రతి దేశమునకు రక్షణ సువార్తను ప్రకటించమని భోదించాడు (మత్తయి 28:18-20, అపొ 1:8)

2. ఈ “మతం” మధ్య ఈశాన్య ప్రాంతములో ప్రారంభమై ప్రపంచములోని ప్రతి దేశం మరియు ప్రతి ఖండములో వ్యాపించి లక్షలాది ప్రజలు స్వీకరించారు. అది భౌగోళికముగా కేంద్రమైలేదుగాని ప్రపంచములో ఏకైక పెద్ద మతముగా వుంది. మొదటి శతాబ్ధములో అపొస్తలుడైన తోమా చేత భారతదేశమునకు క్రైస్తవ్యం వచ్చింది. ఇది పాశ్చాత్య మతము కాదుగాని అనేకమంది పశ్చిమానా క్రైస్తవులున్నారు మరియు చాలామంది క్రైస్తవులుగా లేరు.

**F. సువార్తను స్వీకరించుటకు సాంస్కృతిక అడ్డంకులున్నవి.**

1. “హిందుమతం అనేది ఎక్కువగా ఒక విశ్వాసం కన్న సంప్రదాయమని” భారతీయ తత్వవేత్తయైన రాధకృష్ణన్ చెప్పాడు. చాలా మంది హిందువులు క్రైస్తవ్యం అంగీకరించడమంటే భారతీయ సంస్కృతిని తిరస్కరించడమని భావిస్తారు. ఈ అబద్ధపు ఆలోచనలో క్రిందివి కూడా ఉన్నవి.

**ఎ. మాంసము లేక గోమాంసము తినడం :** బైబిల్ ఒక వ్యక్తి ఏమి తినాలో భోదించదు, ఒక వ్యక్తి కూరగాయలు మాత్రమే తింటున్నట్లయితే, అలాగే చేసి క్రైస్తవుడిగా ఉండవచ్చును.

**బి. భారతీయ దుస్తులు నుండి వారి పాశ్చత్య కోట్లు దరించుట :** బైబిల్ ఒక వ్యక్తి ఏమి ధరించాలో భోదించదు. మనకు ఇష్టము వచ్చిన దుస్తులు ధరించవచ్చును, అనేకమంది క్రైస్తవులు కాని భారతీయులు, వారి సౌలభ్యమును బట్టి పాశ్చాత్య దుస్తులు ధరిస్తున్నారు.

**సి. భారతదేశ సంస్కృతిలోనికి ఇంగ్లీష్ ప్రత్యేకంగా ప్రవేశించింది :** బైబిల్ హెబ్రీ, గ్రీకు భాషలలో వ్రాయబడింది, గాని ఒక వ్యక్తి ఏ భాష ఉపయోగించాలో భోదించలేదు. నిజముగా బైబిల్ ప్రతి జాతి, ప్రతి భాష నుండి ప్రజలను కలిపినట్లు చెపుతుంది. ఆంగ్లము ఒక ప్రపంచ భాష, దానిని ఆర్థిక అవకాశాల కొరకు అనేకమంది ప్రజలు నేర్చుకుంటున్నారు. అనేకమంది చదువుకున్న భారతీయులు ఆంగ్లమాధ్యమస్కూలు కావాలని స్పందిస్తున్నారు. క్రైస్తవుడిగా ఉండుటకు ఇది ఏమి చేయదు.

2. సువార్త సంస్కృతిని మించిపోతుందని చెప్పవచ్చును. ప్రతి సంస్కృతి సువార్త చేత న్యాయం మరియు నీతి యొక్క సూత్రాలు సవాలు చేయబడ్డాయి గాని క్రైస్తవ్యం ఒక సంస్కృతికి సంబంధం లేకుండా అంతర్జాతీయంగా ఉంది. సువార్త మానవత్వం, సేవ, ప్రేమ యొక్క సంస్కృతిని నిర్మిస్తుంది.

**G. భారతీయ కుటుంబ సంబంధాలు, మతమార్పిడిపై వాటి ప్రభావం.**

1. భారతదేశంలో మతమార్పిడి అనేది ఒక పెద్ద తీవ్రమైన ముప్పు. మతమార్పిడి వారిని సామాజికంగా బహిష్కరిస్తుందని భయపడుతుంటారు. కుటుంబము యొక్క హిందుధర్మ మర్యాద పోగొట్టకుండా ఉండుటకు కుటుంబం మతం మర్చుకున్న వ్యక్తిని కొన్ని సందర్భాలలో నిరాకరిస్తుంది. ఈ సందిగ్ధతకు జవాబు సులవైనది కాదు. భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో పరిస్థితులు మారుతున్నందువలన కొంతమంది మతం మార్చుకొన్నప్పటికి కుటుంబము తీవ్రమైన, ఇబ్బంది, హింస కలిగించడం లేదు, ఈ సమస్య భారతదేశంలోని మతమార్పుల సందర్భములో సమస్యలన్నింటికి మూలమైయున్నది. సువార్త ఆపద తెస్తుంది గాని గొప్ప బహుమానం ఇస్తుంది– ఈ రెండు లేఖన భాగాలను పోల్చిచూడండి.

“బహు జనసమూములు ఆయనతో కూడ వెళ్లుచున్నప్పుడు ఆయన వారితట్టు తిరిగి– ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లింద్రులను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు” (లూకా 14:25–26)

“అందుకు యేసు ఇట్లనెను– నా నిమిత్తమును సువార్త నిమిత్తమును ఇంటినైనను అన్నదమ్ములనైనను అక్కచెల్లెంద్రనైనను తల్లిదండ్రులనైనను పిల్లలనైనను భూములనైనను విడిచినవాడు ఇప్పుడు ఇహమందు హింసలతో పాటు నూరంతలుగా ఇండ్లను అన్నదమ్ములను అక్కచెల్లెంద్రలను తల్లులను పిల్లలను భూములను, రాబోవు లోకమందు నిత్యజీవమును పొందునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను, మొదటివారు అనేకులు కడపటి వారగుదురు, కడపటివారు మొదటి వారగుదురు అనెను” (మార్కు 10:29–31).

2. యేసు పై రెండు లేఖన భాగాలలోను తన మాటను స్పష్టంచేయుటకు అతిశయోక్తిని ఉపయోగిస్తున్నాడు. మొదటిగా ఆయన చెప్పునది, మిగిలిన వాటన్నిటికి మించి తనకు విధేయత వుండాలంటున్నాడు. తల్లిదండ్రులు భయమును కోరుకుంటారు గాని క్రీస్తునందు మన భయం మిక్కిలిదైయుండాలి. రెండవ దానిలో సువార్తను కనుగొంటాము–కుంటుబముకంటే ఎక్కువగా యేసుకు మన విధేయత చూపాలి తద్వారా రాజ్యము యొక్క ప్రతిఫలాలు కూడా అలాగే ఉంటాయి అంటే కుటుంబముతో కలుపుకొని ఈ జీవితములో ఏదైన వదులుకుంటే దేవుని రాజ్యంలో గొప్ప బహుమానం పొందుకుంటారు. క్రీస్తులోని విశ్వాసులకు యేసు పెద్ద అన్నగా, దేవుడు వారికి తండ్రిగా వుండి దేవుని యొక్క కుటుంబమునకు భాగమవుతారు. క్రీస్తు వలన సమస్త అవమానం తొలగించబడుతుంది.

3. ఇంటి నుండి, వారి కుటుంబము, స్నేహితులు, సహచరులందరి నుండి వారికి శోధన ఉండబోతుంది. కాబట్టి అనేక సందర్భాలలో తక్షణమే ఒక నూతన విశ్వాసిగా ఒక నూతన విశ్వాసి గుర్తింపును (ఆమె/అతడు) వారికి బయలుపరచకుండా ఒక నూతనముగా మతము మార్చుకున్న వానికి ఆలోచన చెప్పడం తెలివైన పని. కాబట్టి అట్టి తెలివి లేకుండా పలుమార్లు చేస్తుంటారు, మరియు తలుపులు వేయబడి లోపలి ఇతరులతో సువార్త పంచుకొనుట జరిగిన యెడల దాని ఫలితం, తీవ్రమైన హింసకు దారితీస్తుంది. నూతన విశ్వాసులు, వారి విశ్వాసములో ఎదుగునట్లు మరియు శిష్యత్వంలో ఉండుటకు స్థానిక సంఘములో విశ్వాసులతో సహవాసం కలిగియుండునట్లు ప్రతివారము మందిరమునకు వచ్చునట్లు ప్రోత్సాహించాలి.

## H. కర్మ సిద్ధాంతం యొక్క ఆలోచన

1. కర్మ యొక్క ధర్మం హిందువుల మధ్య ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ఈ ధర్మం వెనుక వున్న ఆలోచన నీవు ఏపంట విత్తితే ఆ పంటనే కోస్తావు. ప్రతి ఒక్కరు రక్షింపబడుటకు లేక విడుదల నొందుటకు వారి చెడ్డ ధర్మ పనులను ఆపవలసిన భాద్యత ఉంది. (నిర్వాహణ) వారికోసం మరొకరు చేయలేరు.

కర్మ సిద్ధాంతము నుండి సువార్త కోణంను ఉపయోగించి చూపించిన :

ఎ. మన తప్పుడు క్రియలు, మాటలు, ఆలోచనలు నిజముగా దేవున్ని గాయపరిచాయి. ఆయన వ్యక్తియైయున్నాడు మరియు జీవిస్తున్నాడు.

బి. ఏమైనప్పటికి దేవుడు మన పాపములను క్షమించి, తనతో మనలను సంధి చేసుకొనుటకు ఇష్టముగా ఉన్నాడు. ఈ యొక్క క్షమాపణ, సంధి కార్యములో గొప్ప మూల్యం ఇమిడివుంది– మానవుడు చెల్లించుటకు అది చాలా గొప్పది. మనము దేవుని వలన ఎన్నటికి తిరస్కరించ బడకుండునట్లు క్రీస్తు తన కుటుంబము, స్నేహితులు మరియు తన తండ్రి వలన కూడా మన స్థానములో తిరస్కరింపబడునట్లుగా మన మోసంను, అవమానమును భరించెను.

సి. దేవుడు కోరే మూల్యము చెల్లించగల వ్యక్తి ఎవరైన ఉన్నారంటే అది దేవుడొక్కడే. అందుకే దేవుని కుమారుడైన యేసు క్రీస్తు మన రక్షకునిగా లోకములోనికి వచ్చి మన పాపముల కొరకు మరణించి, మన నీతి కొరకు లేపబడెను. తన సంపూర్ణ జీవితం, ప్రత్యామ్నాయ మరణంలో యేసు మన కర్మలను తన మీద వేసుకొనెను. దీనిని ఆయనే చేయగలడు ఎందుకంటే ఆయన దేవుడు కాబట్టి "నీవు కోరినది పొందవచ్చునని కర్మ చెపుతుంది. అది యేసు ద్వారా, యేసులో ఎన్నటికి సత్యము కాదు" "Timkeller"

## I. ప్రజలను నరకమునకు పంపు దేవున్ని నేను అంగీకరించలేను.

1. అభ్యంతరమును అర్ధము చేసుకోవడం ముఖ్యం – అది దేవుని న్యాయం మరియు శిక్ష గురించా లేక ఆ అభ్యంతరమును భవిష్యత్ తీర్పుగా ఉన్న నరకం గుర్తించా?

2. ఆ అభ్యంతరము దేవుని న్యాయం గురించినదైతే– కొంతమంది శిక్షింపబడి మరికొందరు క్షమించబడుదురు, ఈ అభ్యంతరమును న్యాయమునకు సంస్కృతి ఫిర్యాదు వలన సమాధానం ఇవ్వవలసిన అవసరముంది, మరొక మాటలో మీ సంస్కృతిలో విశ్వవ్యాపకముగా ఖండించబడి, శిక్షకు అర్హులెవరు?

ఎ. పాశ్చత్య ప్రాంతములోనైతే లక్షలాదిమంది యూదులను హతమార్చి వారికి రెండవ ప్రపంచ యుద్ధమునకు కారణమైన జర్మనీ తండ్రియైన అడల్ఫ్ హిట్లర్. అతడు న్యాయమునకు తగినవాడని అందరు నమ్ముతారు. ఈ అభ్యంతరమునకు "హిట్లర్ మానవత్వం వ్యతిరేకంగా తన నేరముకు శిక్షార్హుడా? అనే ప్రశ్నను అడిగి సమాధానం చెప్పవచ్చును.

**i.** "సమాధానం" "అవును అన్నట్లయితే" అభ్యంతరమునకు సమాధానం ఇచ్చినట్టే.

**ii.** సమాధానం "కాదు" అన్నట్లయితే, హిట్లర్ కూడా క్షమాపణకు తగినవాడు ఎందుకంటే "దేవుడు ప్రేమించి, క్షమించేవాడు" ఆ తరువాత నీవు దేవుని యొక్క సంపూర్ణతను గురించి చర్చించవచ్చును. దేవుడు న్యాయవంతుడా? దేవుడు న్యాయవంతుడైనట్లయితే హిట్లర్ శిక్షకు అర్హుడు. దేవుడు న్యాయవంతుడు కానట్లయితే, జీవితమునకు అర్ధములేదు ఎందుకంటే కొలమానం ఎన్నడూ సమాంతరముగా ఉండదు– బలవంతులు, బలహీనుల దగ్గర తీసుకుంటారు, మరియు జీవితాన నీవు మంచి వేటగాడిగా మారుతుంటావు.

బి. భారతదేశంలో ప్రస్తుతం ముస్లింలు హిందు హింసకులచేత "గోవధలను" అప్రమత్తంగా చంపబడుతున్నారు. న్యాయబద్ధమైన ప్రశ్న రెండు విధాలుగా అడగవచ్చును :

1. గోవులను చంపినవారు, వారి నేరమునకు మరణించవలసినవారా? అవును అయితే న్యాయం గురించిన ప్రశ్నకు మీరు సమాధనం చెప్పవచ్చును, ఏదో ఒక దానికి వారు అర్హులు.
2. జవాబు "వారు మరణించుటకు అర్హులు కాదు" అన్నట్లయితే తరువాత ప్రశ్న అందువలన హిందూ ప్రవక్తలు న్యాయస్థానంలో తగిన ప్రక్రియ లేకుండా ముస్లింలను చంపినందుకు రక్షించాల్సిన అవసరం ఉందా? "అవును" అన్నట్లయితే న్యాయం గురించిన ప్రశ్నకు సమాధానం చెప్పండి- ఏదోకొంత తగినది. కాదన్నట్లయితే న్యాయంకు అర్థములేదు అలాగే జీవితమునుకు కూడా.

సి. దేవుడు మన పాపములకు అందరిని శిక్షించినట్లయితే దేవుడు న్యాయవంతుడు. మనమందరము పాపము చేశాము కాబట్టి న్యాయవంతుడైన దేవుడు ఈ పాపములన్నింటిని శిక్షిస్తే న్యాయంగా వుంటుంది. మనము దేవున్ని మోసంచేసి, దేవున్ని విడిచిపెట్టాము కాబట్టి మనము విడిచిపెట్టుటకు తగినవారము. క్రీస్తునందు నమ్మికయుంచువారి పాపములు క్రీస్తు భరించెను కాబట్టి వారి పాపములకు క్షమాపణ మార్గమును సువార్త దయజేస్తుంది. (యేసుచేత గాని లేక ఒక వ్యక్తి (అతడు/ఆమె) చేతగాని ఎవరైన సరే ప్రతి ఒక్కరి యొక్క పాపములు అపరాధమును, అవమానమును తెచ్చి, శిక్షిస్తుంది). క్రీస్తునందు విశ్వాసముంచువారు క్షమించబడదురు ఎందుకంటే వారి పాపములకు మూల్యం చెల్లించబడింది, కాబట్టి దేవుడు రెండింటికి న్యాయవంతుడు. క్రీస్తునందు నమ్మికయుంచువారికి న్యాయముగా తీర్చువారునైన న్యాయవంతుడు. (రోమా 3:21-26, 2కొరింథి 5:10-20).

3. రెండవదిగా, అభ్యంతరము నరకము గురించియైనట్లయితే సమాధానం వేరుగా ఉంటుంది. మరొక మాటలో ఆవ్యక్తి న్యాయము నమ్మెను. గాని నరకం అన్యాయం అని నమ్మితే, సమాధానం కొంచెం వేరుగా ఉంటుంది.

ఎ. ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చుటకు, ఆవ్యక్తిని, న్యాయవంతుడు, ప్రేమగల దేవున్ని అగౌరపరిచిన పాపులను శిక్షించుటను నీవు నమ్ముతున్నావా అని అడగవలెను.

బి. కృపలేని స్థలమే నరకం. దేవుడు, కృప, ప్రేమ, దయ సంపూర్తిగలవాడు. దేవుని స్థానంలో దేవుని దయను ఆనందించుటకు క్రీస్తును వెంబడించాలి. క్రీస్తుని వెంబడించకుండా దేవుని యొక్క కృప, దయ, ప్రేమ నుండి నిత్యత్వములో వుండాలంటే అది నరకమే. అది చాలా భయంకరమైనది, లేఖనాలలో నరకమును మండుచున్న అగ్నిగుండముగా చిత్రీకరించబడింది.

సి. ప్రజలు కోరుకునే నిత్యత్వము అనగా దేవుని కృప ద్వారా ఈ జీవితంలో ఆశీర్వాదాలు పొందుకొనుట నుండి వేరుగా ఉండుట గాని మరియు ఆయన నుండి వేరై నిత్యత్వములో ఉండడంగాని లేక తన సన్నిధిలో సంతోషం, ఆనందము యొక్క నిత్యజీవితము గాని వారు ఏది ఎంచుకున్న వారికిస్తాడు. మీ స్నేహితులు సువార్త విన్నారు, వినినవారు తీసుకోవలసిన భాద్యత మీదేనని వారికి గుర్తుచేయండి.

**J. నా జీవితంలో అనేక చెడ్డ పనులు చేశాను, దేవుడు నన్ను అంగీకరించడు.**

1. యేసు యొక్క మరణ, పునరుత్థానం మన క్షమాపణకు మూలమైయుంది. మరొకరి మరణం వలన అవమానం మరియు అగౌరవం క్రయధనముగా చెల్లించబడింది కాబట్టి నీవు క్షమించబడలేనివి ఏమిచేయలేదు. అపొస్తలుడైన పౌలు తనకుతాను అపొస్తులలో చివరివాడనని పిలుచుకున్నాడు ఎందుకంటే అతడు మారుమనస్సు పొందకముందు క్రైస్తవులను హత్య చేశాడు. అటువంటి వ్యక్తిని దేవుడు క్షమించి తన మహిమకొరకు ఉపయోగించుకుంటే ఖచ్చితముగా ఆయన నీకు చేయును.

2. యేసు తన భూసంబంధమైన పరిచర్యలో ఎంతో విమర్శలు ఎదుర్కొనెను ఎందుకనగా ఆయన భక్తిహీనులను రక్షణకు పిలుస్తుండెను. ఆయన "పాపులు, సుంకరులతో, స్నేహితులుగా ఉండుటను బట్టి హేళన చేయబడ్డాడు. (లూకా 7:34, మత్తయి 9:11) ఈ విమర్శకు యేసు యొక్క స్పందన, వివరణ, తన రక్షణ పరిచర్య దైవిక రక్షణ అవరమైన వారికేనని చెప్పెను" "ఆయన ఆ మాటవిని రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు గదా" (మత్తయి 9:12)అని చెప్పెను. యేసునందు నమ్మికయుంచి పిలుచువారందరిని ఆయన రక్షించును. "ప్రభువు నామముబట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:13) లేఖనము చెబుతుంది. ఆయన మన అవమానం, అపరాధము భయములన్నింటిని జయించెను.

**K. మంచి ప్రజలకు చెడ్డ విషయాలు ఎందుకు జరుగుతాయి?**

1. ఈ ప్రశ్న రెండు రకాలైన "చెడ్డ" సంఘటనలకు సంబంధించింది. ఒక ప్రక్క చెడు సంఘటనలు వ్యక్తులకు మరియు కుటుంబాలకు జరుగుతాయి- అనగా అనారోగ్యం, ఉద్యోగం కోల్పోవడం, ప్రమాదాలు మరియు మరణాలు మరొక ప్రక్క చెడు సంఘటనలు ఒక ప్రజల గుంపు మొత్తానికి జరుగుతాయి. అనగా తుపానులు మరియు విపత్తులు, ఒక మంచి దేవుడు వీటిని జరుగునట్లు ఎలా అనుమతిస్తాడు? ఆయన శక్తిలేనివాడా లేక క్రూరమైన వాడా? సమాధానం రెండు రకాల చెడ్డ సంఘటనలకు కొద్దిపాటు వ్యత్యాసమున్నది.

2. వ్యక్తులు. మంచి ప్రజలకు చెడు ఎందుకు జరుగుతుంది?

ఎ) బైబిల్ చెప్పునదేమనగా మంచివారు ఎవరులేరని? ఒక మనిషి యేసు మంచిగా పిలిచినప్పుడు, యేసు స్పందన "నన్ను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు" (మార్కు 10:17-18). "ఏ జీవమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు? (రోమా 3:23)

బి) కాని ప్రశ్న ఎందుకని నేను బాధపడుతున్నాను నా పొరుగువాడు శ్రమపడుట లేదు? నేను అతని కంటే చెడ్డవాడినా? లూకా 13:1-5లో మన మంచితనమును ఇతరులతో పోల్చుకుని మాట్లాడే పద్ధతి, అంటే మనము బాగుండాల కాని వారి శ్రమపడాలనే దాని గురించి యేసు మాట్లాడుతున్నాడు. మనమందరము పశ్చాత్తాపడాలి లేక నశించిపోతారని యేసు చెప్పుచున్నాడు. ఇది చెప్పునదేమనగా ఈ శ్రమలన్నియు మనము మరణముతో కలుపుకొని చెడిపోయిన, పతనమైన పాపపు లోకములో జీవిస్తున్నాము. అది మన శ్రమ లేక పొరుగువాని శ్రమే కావచ్చు, కాని సంఘటనలు మనము క్రీస్తులో మాత్రమే నమ్మికయించి పశ్చాత్తాపడాలని గుర్తు చేస్తున్నాయి.

సి. మంచివార్త ఏమనగా దేవుడు సార్వభౌమాధికారి, మరియు క్రీస్తులోని విశ్వాసి యొక్క శ్రమలు ఒక ఉద్దేశము కొరకు దేవుని వాగ్దానాలైయున్నవి, అంటే క్రీస్తు పోలికలోనికి మన మందరము రూపాంతరము చెందాలనే ఉద్దేశమైయున్నది. (రోమా 8:28-30) శ్రమల ద్వారా మనము నేర్చుకునేది క్రీస్తు యేసు యొక్క ప్రేమనుండి మనలను ఏది వేరుచేయనేరదని (రోమా 8:31-39). దేవుడు ప్రేమించువారందరిని క్రమపరచుట వలన మనము ఫలిస్తాము (హెబ్రీ 12:1-11) యోబు శ్రమ జీవితం నుండి విశ్వాసములో ఎదిగినట్లు మనము చూడగలము. యిర్మీయా దేవుడే నమ్మకస్తుడని, తన సొత్తుగా కలిగియున్నాడు (విలాప 3:19-24)

3. ప్రజల యొక్క సమూహము : నిజముగా తుఫానులు వచ్చినప్పుడు దేవుని అధీనములో ఉన్నాయా? ఏ ప్రజలైన చెడుగా లేక పాపములో ఉన్నారో వారినే దేవుడు శిక్షిస్తున్నాడా?

ఎ. చెడు సంఘటనలు జరిగినప్పటికి కూడా దేవుడు సార్వభౌమాధికారైయున్నాడు ఇదే యోబు యొక్క సందేశము మరియు ప్రవక్తలు చెప్పినది కూడా "నేను వెలుగును సృజించువాడను అధికారమును కలుగజేయువాడను సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే యెహోవా అను నేనే వీటినన్నిటిని కలుగజేయువాడను" (యెషయా 45:7). కాబట్టి విపత్తులు, తుపానులు లేక ఇతరుల "సహజమైన" విపత్తులు జరిగినపుడు దేవుని ఆధీనములో ఉన్నావని తెలుసుకోవలెను కనుక మనకు నిరీక్షణ లేదు.

బి. రెండవ ప్రశ్న ఎందుకని? ఒక గుంపు ప్రజలు చెడ్డవారిని దేవుడు శిక్షిస్తున్నాడా? సమాధానం "కాదు" దేవుడు ఒక విస్తృత శ్రమను ఒక గుంపు ప్రజలు పశ్చాత్తాపము, విశ్వాసమునకు మరలునట్లు ఉపయోగించును. విశ్వాసులు దేవుని యొక్క ప్రేమ, కృపను మరిచిపోయిన బాధితులవుతుంటారు మరియు అవిశ్వాసులు యేసునే మొత్తంగా విస్మరిస్తుంటారు, కనుక దేవుడు తాను వాస్తవమని, శక్తివంతుడని, సార్వభౌమాధికారిని, తానే మన పాపముల నుండి ఉచితమైన కృప ద్వారా రక్షిస్తాడని గుర్తుచేస్తుంటాడు. కీర్తన 78లో కీర్తణకారుడు దేవుడు తన ప్రజలను మరళ మరళ తన నిర్దయాత్మకుడైన కృపలో క్షమించునని చెపుచున్నాడు. ఆయన వారిని క్రమపరుచునప్పుడు, వారి దానిని మరిచిపోరు (కీర్తన 78:34-35) అలాగే యెషయా 17:10-11). నాలుగు రకములైన ప్రజలు వారు శ్రమపడుట ద్వారా దేవుని యొక్క ధృడమైన ప్రేమ ఎలా కనుగొంటారో కీర్తన 107 మాట్లాడుతుంది మనము ఎప్పుడు, ఎక్కడ జీవించాలో దేవునికి తెలుసు కనుక మనము ఆయనను చేరుకోవాలని ఏథెన్సు వారికి అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు. (అపో 17:24-28) మంచిగా ఉన్న సమయాలలో ఆయన మెల్లని స్వరమును వినగల్గుతాము కాని శ్రమ సమయంలో కూడా తన స్వరమును స్పష్టముగా వినగల్గాలి.

4. సువార్త అనగా, వ్యక్తిగతంగా, సమూహముగా శ్రమపడుతున్న సమయంలో దేవుని యొక్క అపరిమితమైన కృపలు, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృప, రక్షణనుచేత బయలుపరచబడుతుంది.

## III. తరగతిలో అభ్యాసము (20 నిమిషాలు)

**A. మూడు గ్రూపులుగా విడిపోండి- ఒక సువార్తికుడు, ఒక పరిశీలకుడు, ఒక అవిశ్వాసి.**

1. క్రీస్తు దగ్గరకు రాకముందు ఒక అవిశ్వాసి సువార్తకు ఒక అభ్యంతరమును చెప్పవలెను. సువార్తీకుడు 5 నిమిషాలలో స్పష్టమైన ప్రశ్నలు అడిగి తగిన సమాధానాలు ఇవ్వవలెను. తరువాత పరిశీలకుడు 1నిమిషంలో సువార్తికునికి తన అభిప్రాయంను రెండు విషయాలు భాగున్నవి, ఒకటి సరిచూచుకుంటే చాలు అని చెప్పవలెను.
2. మరల భాగాలుగా విడిపోయి, 2సార్లు చేయండి.

## IV. 8వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలు

1. అభ్యంతరాలకు జవాబునిచ్చుట గురించి ముఖ్యముగా గుర్తుంచుకోవలసినవి ఏమిటి?
2. అభ్యంతరాలకు సమాధానమిచ్చుటకు ఎందుకు సిద్ధపడాలి?
3. అభ్యంతరములను ఎలా నిర్వహించాలి?
4. పునరుత్థానమునకు సంబంధించి ప్రాథమిక నిరూపణ లేమిటి?
5. దేవుని దగ్గరకు క్రీస్తే ఏకైక మార్గమని మనమెందుకు చేస్తాము?
6. యేసు ఇతర మతాల గురువులు, భోదకుల నుండి ఎలా ప్రత్యేకమైనవాడు?
7. క్రైస్తవ్యం ఒక పాశ్చత్య మతమనే విమర్శకు నీవు ఎలా స్పందిస్తావు?
8. కర్మ సిద్ధాంతం నుండి సువార్త ఎలా భిన్నంగా వుంది?
9. పాపులకు శిక్షగా నరకమునకు సంబంధించి అభ్యంతరములను ఎలా సమాధానమివ్వాలి?
10. దేవుని యొక్క క్షమాపణ పొందుకోలేని పాపపూరితమైనవారు ఎవ్వరైనా ఉన్నారా?

## అనుబంధం -1
## సాంస్కృతిక వ్యత్యాస పట్టికలు

**వ్యాఖ్యాన కర్త యొక్క ఆలోచన**

| | అపరాధము | అవమానం | భయం |
|---|---|---|---|
| **సమాజం** | వ్యక్తివాదం | సమిష్ఠివాదము | సర్వాత్మావాదం |
| **ప్రాథమికమైన ప్రశ్న** | పరలోకము చేరునట్లు నా పాపములు ఏలా క్షమించబడతాయి? | సమాజంలో గౌరవముతో నేను ఎలా భాగమైవుండగలను? | నా జీవితమును నియంత్రించునట్లు శక్తిని ఎలా పొందగలను? |
| **క్రైస్తవ వేధాంతము** | అగస్టీన్, పునరుద్ధీకరణ | వృద్ధి చెందనిది | పెంతెకొస్తు |
| **రూపకాలంకార సూత్రం** | న్యాయస్థానపు గది (న్యాయం) | సమాజం (సంబంధపరమైన) | పోరాటము (సైన్యం) |
| **ప్రత్యేకమైన ప్రదేశం** | పశ్చిమ (యూరప్, ఉత్తరఅమెరికా) | తూర్పు (మధ్య ఆసియా, తూర్పు ప్రాంతం) | దక్షిణ (ఆఫ్రికా,గిరిజనులు) |
| **క్రైస్తవ స్థితి** | చారిత్రిక క్రైస్తవ్యం | తక్కువ క్రైస్తవ్యం | ఇటీవల క్రైస్తవ్యం |

**దేవుడు**

| | | | |
|---|---|---|---|
| **దేవుడు** | ధర్మశాస్త్రమునిచ్చువాడు & న్యాయాధిపతి (పాపములేదు, సంపూర్ణుడు న్యాయవంతుడు) | తండ్రి & పోషకుడు (కృపగల, అతీతుడు నమ్మకస్థుడు) | పాలకుడు & విమోచకుడు (సార్వభౌమాధిపతి, శ్రేష్ఠమైనవాడు) |
| **దేవుని యొక్క పరిశుద్ధత** | ఆయన మాత్రమే దైవికత ఖచ్చితమైన నీతి విలువను కలిగినవాడు | ఆయన మాత్రమే అనంత మహిమకలిగి, భక్తిని కోరువాడు | ఆయన మాత్రమే సృష్టించి సమస్తమునకు పై ఉన్నాడు |
| **దేవుని యొక్క సార్వభౌమాధిపత్యం** | అపరాధములను క్షమించి భవిష్యత్ రక్షణ జరిగించువాడు | అణగారిన మనలను గౌరవిస్తూ, తప్పుగా గర్వించు వారిని తగ్గింపజేయును | లోకాధికారములను, ఆత్మ సంభంధమైన వ్యతిరేకతలను ఓడింతును |
| **దేవుని యొక్క నీతి** | శిక్షాత్మక న్యాయం | నిబంధనాపూర్వకమైన విశ్వాస్యత | గ్రహాలశక్తి |

| పాపము | | | |
|---|---|---|---|
| **పాపము** | అపరాధములు & ధర్మశాస్త్రము మీరడం | అవిశ్వాసం & తిరుగుబాటు | ఆక్రమణ & విగ్రహారాధన |
| **పాపపూరితమైనది** | పూర్తిగా పాపియైవుండడం | సంపూర్ణంగా అంగీకరించక పోవడం | గాయపరచుట |
| **అతిక్రమము** | దేవుని యొక్క ధర్మాలు మరియు న్యాయం | దేవుని యొక్క ముఖం మరియు మహిమ | దేవుని యొక్క శక్తి మరియు అధికారము |
| **పాపులు** | ఖండించండం | తిరస్కరించబడుట | శపించబడుట |
| **పాపము యొక్క ఫలితము** | తీర్పు మరియు శిక్ష | అవమానించు మరియు అగౌరవం | భానిసత్వం మరియు ఏలుబడుట |
| **పాపము యొక్క భావోద్వేగం** | శోభించు | సామర్థ్యంలేకుండుట | అతృత |
| **పతనం (ఆది 3)** | నింద మార్చుట | సిగ్గు కప్పుకొనుట | భయంతో దాగుకొనుట |
| **సాంస్కృతిక పరిష్కారాలు** | సమర్థించు, ఒప్పుకొను నష్టపరిహారం | కప్పుకొనుట, పారిపోవుట విడిచిపెట్టుట | సర్వత్మ & తంత్రములు |
| **తప్పుడు నిరీక్షణ** | నైతికత, పనులు, యోగ్యత | గుర్తింపు, సంబంధాలు, పేరు | ఆచారకాండలు, జ్ఞానం |
| **పాతనిబంధన ధర్మశాస్త్రము బయలుపరుచునది** | మన నీతి, విఫలత | మన అపవిత్రత/విడిపోవుట | మన విగ్రహారాధన |

| యేసు | | | |
|---|---|---|---|
| క్రీస్తు | పక్షము & బలియాగం | మధ్యవర్తి & సహోదరుడు | జయించుట/విడుదలనిచ్చుట |
| **శరీరధారికావడం** | మన ఋణం తీర్చుటకు యేసు సంపూర్ణ మానవుడైనాడు | యేసు తండ్రిని, మనలను మహిమపరచుటకు తన మహిమను విడిచెను | అపవాది క్రియలు నాశనం చేయుటకు యేసు వచ్చెను. |
| **యేసుయొక్క జీవితం** | పాపరహితుడుగా జీవించెను | అపవిత్రులను స్వస్థపరచెను సుంకరులతో భుజించెను అన్య జనులను చేర్చుకొనెను | దురాత్మలను పారద్రోలెను అద్భుతములు చేసెను సూచక క్రియలు జరిగించెను. |
| **యేసుయొక్క మరణం** | మన నైతిక అపరాధములకు శిక్ష భరించెను | మన అవమానం తొలగించి దేవుని యొక్క గౌరవం/ముఖము పునరుద్ధీకరించెను | ఆత్మలను మరియు శక్తులను ఓడించెను. |
| **సిలువ** | దేవుని ఉగ్రతను శాంతపరచుట | దేవుని యొక్క నిర్ధారణను మార్చెను | దేవుని యొక్క శక్తి స్థాపించెను |
| **ప్రాయశ్చిత్తవాదము** | ప్రత్యామ్నాయ శిక్ష | సంతృప్తిపరచెను (Ansilm) | క్రీస్తు విజయం |
| **యేసు యొక్క పునరుత్థానం** | భవిష్యత్ రక్షకుని యొక్క నిశ్చయత | అవమానమునకు దైవిక గౌరవం | మరణం, సాతాను మీద విజయం |

| రక్షణ | | | |
|---|---|---|---|
| రక్షణ | నిర్ధోషత్వం & క్షమాపణ | గౌరవం & ముఖం | శక్తి & స్వేచ్ఛ |
| మండలము/గోళము | తరువాత ప్రపంచం | ఈ ప్రపంచం | చూడని ప్రపంచం |
| పశ్చాత్తాపము | క్రియల నుండి నీతి (సంపూర్ణ క్రియలతో దేవున్ని సంతోష పరిచే ప్రయత్నాలను ఆపుట) | అతిశయపడుట నుండి (నీ స్థితిని వృద్ధి చేసుకొనుటకు సంస్కృతుల పద్ధతిని ఉపయోగించుటను విడిచిపెట్టు) | విగ్రహారాధన నుండి (తాంత్రిక ఆచారాలు మరియు తప్పుడు శక్తుల ను నిషేదించుట) |
| కృప (జయించుట) | దుష్టత్వం | సామర్థ్యం లేకుండుట | బలహీనత |
| క్షమాపణ | తప్పులకు క్షమాపణలు | సంబంధాలు సరిచేయబడుట | శక్తి మరియు అధికారం |
| దేవుని కుడిపార్శ్వమును | అంగీకారం మరియు అన్యోన్యత | ప్రతిష్ట మరియు స్థానం | బలమైన దుర్గములు తొలగించుట |
| దేవునితో సంధి, సామాధానంకు దారితీస్తుంది | స్వీయత (ఆత్మ మనసాక్షి) | ప్రజలు (కుటుంబం,సమాజం) | సృష్టి, (ప్రకృతి, ఆత్మలు) |
| శిష్యత్వము | విధేయత | రాజభక్తి | సమర్పణ |
| పరిశుద్ధాత్ముడు | ప్రవర్తనకు మార్గ నిర్దేశకం | త్రిత్వముతో ఐక్యపరచుట | పోరాడుటకు శక్తినిచ్చుట |
| నైతికత | ఇతరులను ప్రేమించుము | ఇతరులను గౌరవించుట | ఇతరులను ఆశీర్వదించుట |
| నిశ్చయత | నేను రక్షింపబడి, నీతిగా అంగీకరించబడ్డానా? | నేను సరైన సమాజంలో భాగమైనానా? | అంధకార శక్తులను జయించుటకు నాకు చాలినంత శక్తి ఉందా? |
| పరిచర్య | సత్యమును ఎదుర్కొనుట | సమాజయమును ఎదుర్కొనుట | శక్తి ఎదుర్కొనుట |
| ఎఫెసు | 2:1-10 | 2:11-22 | 6:10-17 |

| సువార్తీకరణ సారాంశము | | | |
|---|---|---|---|
| దేవుని యొక్క ఉద్ధేశం | దేవుడు మనలను ప్రేమించి మన జీవితమునకు అందమైన ప్రణాళిక కలిగించుచున్నాడు. | దేవుడు మనలను, తన మహిమ, గౌరవంతో కుమారులుగా సృష్టించెను | సార్వభౌమాధికారియైన దేవుడు మనకు ఆత్మీయ అధికారాన్ని దయచేసెను. |
| మానవుని సమస్య | మన వ్యక్తిగత పాపము మనకు దేవుని మధ్య అడ్డుగావుంది/మన జీవితానికి దేవుని ప్రణాళికకు | మనఅగౌరవం, దేవున్ని అమర్యాధ పరిచింది కనుక మనము అవమానముగా అనాధులమైనాము. | మన విగ్రహారాధన దైవిక శక్తి నుండి వేరుపరచి, అంధకార శక్తుల క్రింద శాపములో ఉన్నాము. |
| యేసుయొక్క పరిష్కారం | యేసు మన పాపములకు ఖచ్చితమైన బలియాగముగా, దేవుని శిక్ష యొక్క ఉగ్రతను భరించెను | యేసు మన మధ్యవర్తిగా మన అవమానం భరించి మహిమకు తిరిగిలేచెను, దేవుని నామమునకు మహిమను పునరుద్ధీకరించెను | యేసు మరణమును, దురాత్మ శక్తులను, జయించెను కనుక దేవుని శక్తి ఆశీర్వాదము పొందగలము |
| రక్షణ స్పందన | యేసుని సొంత రక్షకునిగా అంగీకరించి మన నీతి నుండి తిరిగి క్షమాపణ కొరకు ప్రార్థించు | దేవునికి విధేయత చూపిన, తప్పుడు స్థితి ముఖము నుండి తిరిగిన దేవుడు తన కుటుంబము లోనికి దత్తత తీసుకొనును. | నిష్ఫితము, తంత్రముల నుండి తిరిగిన, శక్తి, భద్రతకు యేసులో మాత్రమే నమ్మిక యుంచుము. |

| సారాంశము (భావం) | | | |
|---|---|---|---|
| | అపరాధము | అవమానం | భయం |
| **రూపకాలంకారము** | న్యాయస్థాన గది | సమాజం | పోరాటము |
| **దేవుడు** | ధర్మశాస్త్రోపదేశకుడు<br>న్యాయాధిపతి | తండ్రి & పోషకుడు | పాలకుడు & సృష్టికర్త |
| **పాపము** | ధర్మశాస్త్రము మీరుట | అగౌరవము | విగ్రహారాధన |
| **క్రీస్తు** | బలియాగం | మధ్యవర్తి | జయశాలి |
| **రక్షణ** | క్షమాపణ | గౌరవం/ముఖం | సమాధానం/స్వేచ్ఛ |
| **పరిచర్య** | సత్యం | సమాజం | శక్తి |

# అనుబంధం -2
# కథపూరిత సువార్త ప్రదర్శన (ప్రకటన)

**I. ఒక కథాపూర్వక సువార్త సంభాషణ**

**A.** ఐదు సంభాషణ ప్రశ్నలు

1. "మీ జీవితంలో మీకు అతి ప్రాముఖ్యమైన, అంశాలేమిటి"?
2. "ఈ విషయాలు మీకు ఎందుకంత ప్రాముఖ్యము"?
3. "ఈ ప్రపంచము ఎలా చెడిపోయిందో ఏప్పుడైన గమనించావా"?
4. "వాస్తవంగా మన గురించి దేవుని ఉద్దేశ్యము ఇది కాదని నీకు తెలుసా? ఆ తరువాత "దేవుని గురించి నీవు ఏమి ఆలోచిస్తున్నావు"? అని అడగండి.
5. ఎలా తప్పు జరిగిందో, అసలు దేవుడు ఉద్ధేశించిన జీవితం మనము ఎలా కలిగియుంటామో, దానిని బైబిల్ ఏమి చెపుతుందో, నేను నీతో పంచుకోవచ్చునా?

**B.** నాలుగు విభక్తి ప్రత్యామ్నాయాలు :- **తో, నుండి కు, కొరకు, లో.**

**1. (తో) : దేవుడు లోకమును సృజించినప్పుడు, ఆయన ప్రజల <u>తో</u> సంపూర్ణమైన ప్రేమ, పొందికలో జీవించెను.**

**2. (నుండి) అయితే మానవుడు దేవుని <u>నుండి</u> స్వతంత్రుడుగా, తనసొంత మార్గంలో జీవించాలని ఆశించాడు.**

ఎ. దేవుడు పరిశుద్ధుడు మరియు మనము పాపులము,
"ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు"రోమా 3:23

బి. ఈ రోజున మన స్వార్థం, దేవుని సంబంధం నుండి ప్రక్కనుంచుతుంది.
"మన మందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి" యెషయా 53:6 బైబిల్ చెపుతుంది.

సి. మన సమస్య అహం, స్వార్థము కాదుగాని, మన హృదయపు లోతులను మార్చుకోలేకపోతూ, దేవునితో సహవాసంను పునరుద్ధీకరించలేకున్నాము.

డి. అయితే మన పాపపు జీవితమునకు ముగింపులేదనేది చెడ్డవార్త.

**3. (కొరకు, కు) : "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" నని బైబిల్ చెపుతుంది. యోహాను 3:16**

ఎ. దేవునితో విడిపోయిన సంబంధమును పునరుద్ధీకరించుటకు యేసు వచ్చెను. ఆయన సిలువ మీద మన పాపముల **కొరకు** శిక్షణను భరించెను.

"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన <u>కొరకు</u> చనిపోయెను" రోమా 5:8

**4. (లో) : కాని ఎవరైతే క్రీస్తు సిలువ మీద జరిగించిన దానిలో నమ్మికయుంచనో, తక్షణమే, క్షమాపణ మరియు దేవునితో సంబంధమును పొందరు. ఇది క్రీస్తు యొక్క మంచివార్త.**

ఎ. "క్రీస్తులో మీరు విశ్వాసము ఉంచుట అనేది ఎలా ఉంటుంది"? (ఉదాహరణలు సహాయపడతాయి). దీనిని మనం చేసినప్పుడు –మనము పూర్తిగా క్షమించబడి, మన జీవితంలోనికి క్రీస్తు వస్తాడు.

**C.** రెండు ప్రతిస్పంధన ప్రశ్నలు

1. మీరు దీని గురించి ఏమి ఆలోచిస్తున్నారు?
   ఎ. వారిని మాట్లాడనివ్వండి? ఇక్కడ ప్రశ్నలు జవాబులుంటాయి. ఇప్పటికి మీ సంభాషణ ఇంతటితో ముగించబడవచ్చును.

2. క్రీస్తును నీ జీవితంలోనికి పొందుకొని, దేవునితో సంబంధమును కలిగియుండుటకు నీవు ఇష్టపడుతున్నావా?

బి. (ఒక ఖాళీ కుర్చి ఉదాహరణ). మన దగ్గర ఒక ఖాళీ కుర్చి ఉందనుకోండి, ఆ కుర్చీ ప్రభువైన యేసును సూచిస్తుందనుకోండి నీవు సాక్ష్యమిచ్చే వ్యక్తికి అది కుర్చి అని తెలుసు. అతడు ఆ కుర్చి తన శరీరమును మోస్తుందని, ఈ గచ్చు మీద వుండగలుగుతుందని నమ్ముతాడు. అయితే ఇవ్వన్ని చేయగల్గుతుందని ఒక సరైన కారణం లేకుండా అతడు దాని మీద కూర్చోలేదు, అయితే ఆ కుర్చి వలన ఆ కారణముకు ఏమైనా ఉపయోగముందా? లేదు. ఆ కుర్చి వలన గానీ ఇప్పుడు నీవు కూర్చున్న ఆ కుర్చీ మీద నీకు గల ఆ ఒక్క నమ్మకం నిత్యజీవితమునకు ప్రతినిధి. దేవుడు లోకమునకు తీర్పు తీర్చునప్పుడు, రక్షణ కొరకు క్రీస్తులో నమ్మికయుంచని వారందరు నశించబడుదురు, ఇది మీ అవసరతలను తీర్చునని సూచించినట్లుగాఉంది.

సి. "లేదు" లేక "నాకు నిశ్చయత లేదన్నట్లయితే" అప్పుడు నీవు ఏమి అర్థముకాలేదో అడిగి, నమ్మలేని దానిని తెలియజేయండి.

**D. రెండు బయటకు వచ్చే విభక్తి ప్రత్యాయము : కు, తో.**

1. (కు) : ఆయన మనలో జీవిస్తున్నాడు కాబట్టి ఆయన ప్రేమలో మనము జీవించి, ఇతరులకు పంచవచ్చును. ఈ సంబంధం**తో** మనము దేవునితో కలిగి, తన సంఘముగా సేవచేస్తాము. ఆత్మ యొక్క శక్తిచేత మనం జీవిస్తూ, సువార్తను ప్రకటించి, ప్రజల**కు** రక్షణ ప్రపంచమున**కు** అనుకూల మార్పును తెస్తున్నాము.

2. ఒక చివరి సర్వనామము : ఒక రోజున రాబోవు లోకములో దేవుని**తో** నిత్యము మనము జీవించబోతున్నాము!

# బోధకుని నమూన

**1వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. ఒక సువార్త ప్రదర్శనను మనమెందుకు కంఠస్తము చేయాలి?
జ. సువార్తీకరణ చేయునప్పుడు సువార్త ప్రాముఖ్యతలు కలపడం ముఖ్యం

2. ఈ పాఠములో నూతన నిబంధన అంశాలైన సాధారణ అంశాలేమిటి?
జ. క్రీస్తు యొక్క దైవ, మానవత్వాలు, క్రీస్తు యొక్క మరణ పునరుత్థానం, జాతులన్నింటికి విశ్వాసం చేత విధేయత, పాపము నుండి క్షమాపణ.

3. యూదులకు ప్రకటించునప్పుడు అపొస్తులుల దృష్టి ఏమిటి?
జ. వాగ్ధానాలు నెరవేర్పు, క్రీస్తు యొక్క పరిచర్య, పాతనిబంధన విరాపణ, సాక్ష్యాలు, విశ్వాసమునకు పిలుపు.

4. అన్యజనులకు ప్రకటించునప్పుడు అపొస్తులుల దృష్టి ఏమిటి?
జ. సార్వభౌమ సృష్టికర్త, విగ్రహాల యొక్క నిరర్థకత, క్రీస్తూ యొక్క పరిచర్య సాక్ష్యం, విశ్వాసమునకు పిలుపు.

5. నాలుగు ఆత్మీయ ధర్మాలేమిటి?
జ. ఎ. దేవుడు నిన్ను ప్రేమించి సృజించింది, ఆయనను వ్యక్తిగతముగా తెలుసుకోవాలి.
బి. మానవుడు పాపియై దేవుని నుండి వేరైనాడు.
సి. యేసుక్రీస్తు మాత్రమే పాపము, అవమానమునకు దేవుని యొక్క అనుగ్రహమైయున్నాడు.
డి. మనందరం క్రీస్తును, తీక్షకునిగా, ప్రభువుగా పొందుకోవలెను.

6. నాలుగు ఆత్మీయ ధర్మాల యొక్క చిత్రపటము చెప్పునది ఏమిటి?
జ. అక్కడ రెండు రకాలైన జీవితాలున్నవి–అది స్వీయనిర్దేశిక లేక క్రీస్తు నిర్దేశి.

7. వంతెన యొక్క చుట్టుగీత ఏమిటి?
ఎ. సృష్టి– ఒక కుంటుబముగా దేవున్ని తెలుసుకొనుటకు సృజింపబడ్డాము.
బి. పాపం– అపరాధము మరియు అవమానం ద్వారా దేవుని నుండి వేరైపోయి మోసపోయినాము.
సి. మంచివార్త– యేసు మన పాపమునకు మూల్యం చెల్లించి మన అవమానమును భరించి, దేవుని యొద్దకు ఏకైక మార్గంను దయచేసెను.
డి. క్రీస్తులో విశ్వాసం– క్రీస్తులో మాత్రమే విశ్వాసము ద్వారా దేవునితో సంబంధము మరియు సమాధానం వస్తుంది.

8. వంతెన యొక్క చిత్రపటము తెలియజేయునదేమిటి?
జ. దేవుని నుండి వేరైపోయినది క్రీస్తులో మాత్రమే వంతెన.

9. రోమా రహదారి యొక్క చుట్టుగీత ఏమిటి?
జ. ఎ. దేవుడు సృష్టికర్త (రోమా 1:20–21)
బి. మనము పాపులము (రోమా 3:23, 6:23)
సి. దేవుని బహుమానం (రోమా 5:8)
డి. పశ్చాత్తాపము మరియు విశ్వాసం (రోమా 6:23, 10:9–10)
ఇ. సమాధానం మరియు సమర్థన (రోమా 5:1)

**2వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. సువార్తీకరణ అనగానేమి?
జ. యేసుక్రీస్తులోని రక్షణ సువార్తను తెలియజేయడమే సువార్తీకరణ.

2. మహా ఆదేశములో ఆదేశించేవి మరియు సూచించేవి ఏమిటి?
జ. పరలోకమందును, భూమి మీదను సర్వాధికారం యేసు కలిగియున్నాడని సూచించుట. శిష్యులను చేయుట ఆజ్ఞయైయున్నది.

3. దేవునికి అంగీకారంలో ఉండుటకు మతాలు ఇచ్చే అర్థాలేమిటి?
జ. ప్రతివ్యక్తి నీతి పనులు లేక మతపరమైన ఆచారాల ద్వారా దేవుని ప్రసన్నతలోనికి చేరుటను సాధించుట.

4. మనుష్యుల యొక్క మతాల కన్న క్రైస్తవ్యం ఎలా వ్యత్యాసమైనది?
జ. కృప, దేవుడు కోరుకొనే నీతి, గౌరవం, భక్తిని, అన్నియు ఆయనే యేసుక్రీస్తు ప్రభువులో దయచేసెను.

5. సువార్తీకరణ ఎవరు చేయాలి?
జ. కాపరులు, పెద్దలు, విశ్వాసులు

6. ప్రజలు సువార్తకు అవకాశం ఇచ్చే ఐదు సమయాలు ఏమిటి?
జ. కుటుంబ మరణం, వివాహం, పిల్లలు కలిగినప్పుడు, ఉద్యోగం మారినప్పుడు, మరియు ఇల్లు మారే సమయం.

7. సువార్తను పంచుకొనుటకు తగిన పరిస్థితి ఎప్పుడు?
జ. ప్రజలు శ్రద్ధ కలగి, విసుగు చెందనప్పుడు.

8. సువార్త ఎవరు చేయాలి?
జ. సువార్తను విననివారికి, సువార్తకి స్పందించనివారికి, తప్పుడు సువార్తకు ప్రభావితం చెందినవారికి

9. సువార్త ఎలా జరిగించాలి?
జ. వినయము, నిశ్చయత, పరిశుద్ధాత్మ మీద ఆధారపడుటలో, వినయము మరియు విధేయతతో చేయాలి.

10. సువార్తీకరణలో మన భాద్యత మరియు పరిశుద్ధాత్మ యొక్క భాద్యత ఏమిటి?
జ. పరిశుద్ధాత్మ మాత్రమే ఒక వ్యక్తి హృదయమును మార్చగలవాడు, నా బాధ్యత నమ్మకంగా సువార్త ప్రకటించుట.

**3వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. ఆదివారపు ఆరాధన కార్యక్రమములో అనేకమంది మారుమనస్సు పొందుతారు ఎందుకు?
జ. ఎందుకంటే ఆరాధన యొక్క ప్రతి అంశము క్రీస్తును సూచిస్తుంది.

2. సువార్త పంచుకొనుటకు స్నేహపూర్వక సౌవార్తీకరణ ఫలభరితమైనది ఎందుకు?
జ. ఎందుకంటే విశ్వాసులైన వారిని, అవిశ్వాసులు నమ్ముతారు కాబట్టి ఎక్కువగా స్పందిస్తారు.

3. సువార్తను పంచుకొనుటకు ప్రార్థన పూర్వక సువార్తీకరణ ప్రభావంతమైన మార్గం ఎందుకు?
జ. చాలా వరకు ఏ ఒక్కరు తిరస్కరించరు, ప్రార్థనను ప్రభావవంతమైనది అనగా ప్రజల కొరకు ప్రార్థించగా సువార్త సత్యాలను,వాస్తవాలను పంచుకోవచ్చు. ప్రజల ప్రార్థనలకు జవాబు వచ్చినప్పుడు, సువార్తకు ప్రజలు అవకాశం ఇస్తారు.

4. ఫలభరితమైన సౌవర్తీకరణకు ప్రధానమైన ఆటంకమేమిటి?
జ. ప్రార్థన కొరవడినప్పుడు స్వీయత మీద ఆధారపడతాము, జాలి తగ్గుతుంది, మరియు కార్యం తక్కువగా జరుగుతుంది.

5. సువార్తను పంచుకొనుటకు ప్రజలు భయపడే కారణాలేమిటి?
జ. హింస అనే భయం, హేళన (లేక) తిరస్కరిస్తారనే భయం, విఫలత అనే భయం.

6. సువార్తకు తీర్పరి రూపము ఎలా అడ్డంకుగా ఉంటుంది?
జ. తీర్పు తీర్చే ప్రజలు కృపాసువార్తను అపార్థముచేసుకుని, తప్పిపోయిన వారిని ప్రేమించలేక పోతున్నారు.

7. అవిశ్వాసులకు అనవసరమైన వాదనను మనము ఎలా తొలగించవచ్చును?
జ. విగ్రహాలను శపించవద్దు, మర్యాదగా ఉండుట, సున్నితముగా మాట్లాడుట, వివేచన కలిగియుండుట.

8. సువార్తను పంచుకొనుటలో సిద్ధపడివుండుటకు కీలకమైనవి ఏమిటి?
జ. సువార్తను సూచించు బైబిల్ లేఖనాలను తెలుసుకొనుట, సువార్త ప్రదర్శనను కంఠస్తంచేయుట, మీరు సువార్త పంచుకునే వ్యక్తి యొక్క పరిస్థితిని తెలుసుకొనుట.

9. సువార్తను పంచుకొనుటలో వ్యక్తిగతమైన సాక్ష్యం ఒక శక్తివంతమైన మార్గం ఎందుకు?
జ. ఎందుకంటే అది వ్యక్తిగతమైనది, దేవుడు మీకు ఏమిచేశాడో, ఇతరులకు కూడా చేస్తాడని బయలుపరచుట.

10. దేవుడే ప్రజలను రక్షిస్తాడని తెలుసుకొనుట అనేది మనకు ఎలా ప్రోత్సాహమిస్తుంది?
జ. ఒత్తిడి, భయం లేకుండా సువార్తను పంచుకొనుట గొప్ప నిశ్చయత కలిగిస్తుంది.

**4వ పాఠపు పునఃపరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. అపరాధపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
జ. మనము అపరాధమును భావిస్తాము ఎందుకంటే మనము దేవుని ధర్మశాస్త్రము ఉల్లంఘించాము మరియు క్షమాపణ అవసరతలో ఉన్నాము.

2. అవమానపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
జ. మనము అవమానమును భావిస్తాము ఎందుకంటే మనము మన అపరాధము చేత హత్తుకొని, మోసపుచ్చుటలో దేవున్ని అగౌరపరిచామని తెలుపుతుంది.

3. భయపు అనుభవమును మనమెందుకు భావిస్తున్నాము?
జ. మనము భయమును అనుభవిస్తున్నాము, ఎందుకంటే మనము నిబంధనను మీరినవారము, కనుక తీర్పు మరణము రాబోతుందని తెలుసు.

4. యేసు ఎలా మన అపరాధమును భరించెను?
జ. యేసు పాపరహితమైన జీవితం జీవించి సిలువ మీద మన పాపములకై ప్రాయాశ్చిత్తముగా మన అపరాధమును తీసుకొనెను.

5. యేసు ఎలా మన అవమానమును భరించెను?
జ. యేసు పాపరహితమైన జీవితం జీవించి మన స్థానంలో ఈడ్వబడి, నిషేదించబడి, వెక్కిరించబడి తండ్రికి మహిమ తెచ్చెను.

6. యేసు ఎలా మన భయమును భరించెను?
జ. యేసు అరణ్యములో కుమారత్వపు పరిక్షను ఉత్తీర్ణుడై, మన భయమును అధిగమించుటకు మరణం, సృష్టి,తన శత్రువులైన, సాతాను మీద అధికారమును అభ్యసించెను. తన పునరుత్థానము, అధికారము మనకు నిత్యజీవమును నిచ్చి మన ఏలుబడిని పునరుద్ధీకరించెను.

7. అపరాధ-నిర్ధోషత్వం సంస్కృతి చెప్పునదేమిటి?
జ. పాపము, నీతి ధర్మములు, నియమాల చుట్టూ నిర్మాణమైయున్నవి. మంచివారు ధర్మశాస్త్రము అనుసరించువారు, చెడ్డవారు ధర్మశాస్త్రము అనుసరించనివారు.

8. అవమాన-గౌరవపు సంస్కృతి చెప్పునదేమిటి?
జ. నీతి అనేది సామాజిక సమూహపు లక్ష్యాలను నెరవేర్చుట మీద ఆధారపడి వుంటుంది. పాపము యొక్క చెడు, సమాజము మరియు కుటుంబమునకు అవమానం తెచ్చెను.

9. భయం-శక్తి సంస్కృతి చెప్పునదేమిటి?

జ. భౌతిక ప్రపంచమును, జీవితమును అధీనపరచుటకు కనిపించని ఆత్మలోకము యొక్క దూతలు, దురాత్మలను జయించాలనేనమ్మకం. నీతి అనేది మతము మరియు ఆత్మీయ ఆచారముల మీద ఆధారపడి వుంటుంది.

10. సంస్కృతి ప్రకారం సువార్త యొక్క ప్రదర్శనను మన మెందుకు మార్చాలి?

జ. సువార్త మనలను అపరాధము, అవమానం, భయం నుండి విడిపిస్తుంది కాని ప్రజలు, వారి వ్యక్తిగత అనుభవం, సమాజంకు అనుగుణంగా సువార్త సందేశం వింటే స్పందిస్తారు.

**5వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. సువార్తీకరణ ప్రార్థన యొక్క త్రికోణపు ప్రార్థన అనగానేమి?

జ. ఒక ఆత్మీయ స్నేహం యేసు, విశ్వాసులు, అనేషకుల మధ్య ఉంటుంది.

2. సువార్తీకరణలో ప్రధానంగా మనము ప్రార్థించే మూడు అంశాలేమిటి?

జ. ప్రభువు అవిశ్వాసులను, తన దగ్గరకు తెచ్చుకొనుటకు, సత్యము అర్థము చేసుకొనునట్లు వినికిడిని ఇచ్చుటకు మరియు సువార్త యొక్క వెలుగును చూచునట్లు కళ్ళు తెరచుట.

3. ప్రసంగించుట మరియు ప్రార్థించుట యొక్క బుద్ధిహీనత అనగానేమి?

జ. ప్రార్థన ఒక బుద్ధిహీనత ఎందుకనగా మనము అడుగక ముందే మన అవసరతలు దేవునికి తెలుసు, ప్రసంగము ఒక బుదిహీనత ఎందుకనగా మన సందేశము ప్రపంచశక్తి కాదుగాని సిలువన గురించిన వార్త కాబట్టి.

4. లూకా 11:5-8లో ఉపమానము యొక్క ముగ్గురు స్నేహితులు ఎవరు?

జ. ఒకరు ఆకలి అవసరత గల స్నేహితుడు, రొట్టెతో మంచము మీద ఉన్న స్నేహితుడు, వీరిద్దరికి తెలిసిన స్నేహితుడు.

5. ఈ ఉపమానంలో "క్రీస్తుచిత్రం" ఎవరు?

జ. ఇద్దరు స్నేహితలు తెలిసిన, సిగ్గుమాలి ప్రార్థించు స్నేహితుడు.

6. కోతకు పనివారి కొరకు ప్రార్థించమని యేసు ఎందుకు అడిగెను?

జ. ఎందుకనగా మనము ఆ పనివారమైయుండి, మన సొంత ప్రార్థనలకు మనమే జవాబైయున్నాము.

7. యేసు ఏమి చూచి పనివారి కొరకు ప్రార్థించమని అడుగుటకు అతనిని బలవంతపెట్టినది?

జ. నిస్సహాయస్థితిలోను, అవసరతలోను ఉన్న ప్రజలకు సువార్త అవసరమని కోతలాగా ఆయన చూస్తున్నాడు.

8. దైవిక నిర్ణయాలు అనగానేమి?

జ. సువార్తను పంచుకొనుటకు ఒక క్రమమైన అవకాశాల కొరకు ప్రార్థనా స్పందన ద్వారం తీయబడినప్పుడు.

9. ప్రార్థన సువార్తీకరణ యొక్క నాలుగు మెట్లు ఏమిటి?

జ. ఒకరికొరకు ఒకరు ప్రార్థించుట, అవకాశం కొరకు ప్రార్థించుట, ఒకరితో కలిసి ప్రార్థించుట, ప్రభువు ప్రార్థన ద్వారా, వారికి ప్రార్థన బోధించుట.

10. తట్టినట్లు ప్రార్థించుట అనగానేమి?

జ. ప్రజల ఆంతర్యం కొరకు ప్రార్థిస్తూ తలుపుతట్టడమే, ప్రభువు యొక్క ప్రార్థన ద్వారా వారికి ప్రార్థన బోధిస్తూ, అవసరతల కొరకు ప్రార్థించుట.

**6వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. జీవిత కథపూర్వక ప్రశ్నల సంభాషణలేమిటి?

జ. ఎ. మీకు అతిముఖ్యమైన దేమిటి?

బి. ఎందుకది అంత ప్రాముఖ్యం?

సి. ఈ ప్రసంగము ఎంత చెడిపోయిందో నీవు గమనించావా?

డి. దేవుడు వాస్తవికముగా మనలను ఉద్దేశించింది ఇలా ఉండుటకు కాదని నీకు తెలుసా?

ఇ. దేవుని గురించి నీవు ఏమి ఆలోచిస్తున్నావు?

ఎఫ్. ఈ విషయాల గురించి బైబిల్ చెప్పు విషయాలను నీతో పంచుకోవచ్చా?

2. సువార్తను పంచుకొనుటకు కొన్ని అవకాశాలేమిటి?

జ. సంత జరిగేరోజు, మాల్స్‌లో, బస్సు లేక రైలుబండిలో, తోటి పనివారితో, తోటి విద్యార్థులతో, పొరుగువారు, స్నేహితులు బంధువులు మొదలగువారు.

3. యోహాను సువార్త 4వ అధ్యాయములోని అవకాశాల నుండి గమనించిన మూడు విషయాలేమిటి?

జ. ఇష్టపూర్వకముగా సంస్కృతుల సరిహద్దు దాటుట, ప్రజల పాపముబట్టి వారిని ఖండించక, యేసులాగా ప్రధాన అంశమునకు కట్టుబడి వుండుట.

4. దేవుని సంభాషణను మనమెందుకు కలిగియుండాలి?

జ. స్నేహం లోతుగా బలపడి, క్రీస్తులో దేవున్ని తెలుసుకోనునట్లు ప్రజలకు సహాయపడునట్లు.

5. మన సొంత సాక్ష్యమును మనమెందుకు చెప్పాలి?

జ. ఎందుకంటే మీ సాక్ష్యం ఎవరిని గాయపరచదు, అవకాశాలకు దారితీస్తుంది.

6. అనుసరించుటకు మంచి పద్ధతి ఏమిటి?

జ. వాక్యం, ఆరాధన, సహవాసంలో క్రీస్తు అనుభవంనకు ప్రార్థన కూడికలకు ప్రజలను ఆహ్వానించుట, మంచిగా పరిచయంలో ఉండునట్లు చూచుట.

7. సువార్తీకరణ బైబిల్ అధ్యయనాల యొక్క ప్రాథమిక దృకృథమేమిటి?

జ. ప్రజలను క్రీస్తు యొక్క జీవితం, ప్రార్థనలోనికి నడిపించుట.

**7వ పాఠపు పున:పరిశీలన ప్రశ్నలకు జవాబులు**

1. అభ్యంతరములకు జవాబునిచ్చుట గురించి ముఖ్యముగా గుర్తుంచుకోవలసినవి ఏమిటి?

జ. వాదించవద్దు, క్రీస్తుమీద దృష్టి నిలుపుట, విని, సువార్తను పంచుకొనుట.

2. అభ్యంతరాలకు సమాధానమిచ్చుటకు ఎందుకు సిద్ధపడాలి?

జ. క్రీస్తులోని విశ్వాసమునకు వచ్చే ప్రతి అవిశ్వాసికి ఏవోకొన్ని అభ్యంతరాలుంటాయి.

3. అభ్యంతరములను ఎలా నిర్వహించాలి?

జ. సిద్ధపడివుండండి, అనకువగా ఉండండి ఆసక్తిగా ఉండండి, వివేకము మరియు సాత్వికము కలిగి వుండండి.

4. పునరుత్థానమునకు సంబంధించి ప్రాథమిక నిరూపణ లేమిటి?

జ. పాతనిబంధన లేఖనాలు, అనేకసార్లు కనిపించండి, యూదా నాయకుల బుద్ధిహీనమైన అబద్ధాలు, ఒక ఆ శాస్త్రీయమైన కుట్ర.

5. దేవుని దగ్గరకు క్రీస్తే ఏకైక మార్గమని మనమెందుకు చెప్తాము?

జ. ఎందుకంటే యేసు, తానే దేవుని దగ్గరకు మార్గమని చెప్పెను. ఆయన అబద్ధమైనట్లయితే ఆయన దేవుని దగ్గరకు ఎంతమాత్రము కూడా మార్గంకాదు, ఆయన ఒక అబద్దీకుడు.

6. యేసు ఇతర మతాల గురువులు, భోదకుల నుండి ఎలా ప్రత్యేకమైనవాడు?
జ. ఆయన మాత్రమే శరీరాకారములో ఉన్న మానవుడు అతని కథ నిజమైన చరిత్ర, ఆయన తనకుతానే రక్షకునిగా సూచించుకున్నాడు, యేసు మరణం నుండి లేచెను.

7. క్రైస్తవ్యం ఒక పాశ్చత్య మతమనే విమర్శకు నీవు ఎలా స్పందిస్తావు?
జ. క్రైస్తవ్యం మధ్య తూర్పు ప్రాంతం నుండి వచ్చిన ఈశాన్య మతము, ఈ మతం క్రీ.శ మొదటి శతాబ్ధములో అపొస్తులుడైన తోమా ద్వారా మన భారతదేశమునకు వచ్చింది.

8. కర్మ సిద్ధాంతం నుండి సువార్త ఎలా భిన్నంగా వుంది?
జ. నీవు కోరినది పొందవచ్చునని కర్మ సిద్దాంతం చెప్తుతుంది. యేసు మన కర్మను తన మీద వేసుకున్నట్లుగా సువార్త కృపను తెలియజేస్తుంది.

9. పాపులకు శిక్షగా నరమునకు సంబంధించిన అభ్యంతరములను ఎలా సమాధానమివ్వాలి?
జ. ఎ. రెండు సమాధానాలు – మొదటి న్యాయంతో వివరించబడుతుంది. ధర్మశాస్త్రమును మీరినవారు శిక్షించబడతారు.
ఉదా – భారతదేశంలో అప్రమత్త హిందువులు, గోవులను చంపిన ముస్లింల గూర్చి చెప్పబడినది.
బి. రెండవది నరకం యొక్క తీవ్రమైన శిక్షతో వివరించబడింది. దేవుని యొక్క కృప నుండి వేరై నిత్యశాపమునకు లేక తన సన్నిధిలో నిత్య ఆనందమును ఎంపిక చేసుకొనునట్లు, వారికి దేవుడు నిత్యత్వమును ఇస్తున్నాడు.

10. దేవుని యొక్క క్షమాపణ పొందుకోలేని పాపపూరితమైనవారు ఎవ్వరైనా ఉన్నారా?
జ. లేరు. అపొస్తులుడైన పౌలు మారుమనస్సుకు ముందు క్రైస్తవులను హత్యచేసెను, అయితే అతడు క్షమించబడ్డాడు. యేసునందు విశ్వాసముంచు వారందరికి క్రీస్తు యొక్క మరణ పునరుత్థానాం వలన మూల్యం చెల్లించాడు. కనుక మన క్షమాపణకు ఆధారమైయుంది.